ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 43 సంచిక : 8 అభివృద్ధి మాసపత్రిక జూన్ 2015 ₹ 10

## ప్రత్యామ్నాయ వైద్య విధానము : సంపూర్ణ ఆరోగ్యానికి సహజ మార్గం







ఆరోగ్యసంరక్షణకు యోగ
ఈశ్వర్ వి. బసవరెడ్డి

అభివృద్ధిపథంలో ఆయుర్వేదం
డి.సి. కాతోచ్

సున్నితమైన చికిత్స - హోమియోపతి
ఆర్.కె. మన్‌చందా

International Day of Yoga 21 June
Yoga for Harmony & Peace

అభివృద్ధి - పెట్టుబడుల సంస్కరణలకు ప్రాధాన్యత
ప్రవాకర్ సాహు, అభిరూప్ బునియా

అభివృద్ధిపథంలో విద్యుత్ రంగం
కె. ఆర్. సుధామన్

వాణిజ్య సడలింపులతో ఉపాధికి ఊపు
దీపక్ రజ్దాన్

భారతీయ పథం

# అభివృద్ధి మార్గ సూచి

## జాతీయ ఆయూష్ (AYUSH) మిషన్




కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ వైద్య విధానాలైన ఆయుర్వేద, యోగ, యూనాని, సిద్ధ, హోమియోపతి వంటి దేశీ వైద్య విధానాలను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని, జాతీయ AYUSH మిషన్ పేరిట ప్రారంభించింది. వైద్య సేవలను, వైద్య విద్యా ప్రమాణాలనూ, మందుల అందుబాటునూ, వైద్య పరిశోధనలనూ మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఈ మిషన్‌ను ప్రారంభించారు. అంతే కాకుండా, సిద్ధ, యూనాని, హోమియోపతి విధానాలకు ముడిసరుకు అందుబాటు కూడా ఒక ప్రత్యేక విషయమయ్యింది.

మరో విషయమేమంటే, ఈ అన్నీ దేశీయ వైద్య విధానాల సేవల అందుబాటులో నున్న లోపాలను సవరించడం కూడా ఈ మిషన్ ముఖ్య విధి. దీనికోసం రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు అన్నివిధాలయిన సహాయ సహకారాలనూ అందిస్తుంది ఈ మిషన్. ముఖ్యంగా మారుమూల అభివృద్ధి ఛాయలు లేని ప్రాంతాలలో తన సేవలను విస్తరించి ప్రజలకు చౌకలో ఆరోగ్యాన్ని అందచేయడం ఈ మిషన్ ఉద్దేశ్యం. అవసరమైన చోట వార్షిక ప్రణాళికలలో ఎక్కువ కేటాయింపులు చేయడం, దీనికోసం మొత్తం బడ్జెట్ లో 20 శాతాన్ని ఇలాంటి అనుకోని కేటాయింపుల కోసం రాష్ట్రాలకు/కేంద్ర పాలిత ప్రాంతాలకు నిర్దేశించి ప్రత్యేకించింది. మరిన్ని విద్యాలయాలను ప్రారంభించడం ద్వారా, ఈ దేశీయ వైద్యవిధానాలలో విద్యా వ్యాప్తికి ఈ మిషన్ కృషి చేస్తుంది. మరిన్ని అయూష్ వైద్య శాలలను ప్రారంభించి ప్రజలకు మరిన్ని సేవలను అందుబాటులోకి తేవడానికీ, తగినంతమంది సిబ్బందిని నియమించి, మందులను, ఇతర పరికరాలనూ అందుబాటులో ఉంచడానికీ ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నది. ఉత్తమ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించి, తద్వారా నాణ్యత కలిగిన మందుల ముడిసరుకు సేకరించడానికి ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నది. జాతీయ స్థాయిలో ఈ మిషన్‌కు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి నేతృత్వం వహిస్తారు. రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత స్థాయిలో ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీ పర్యవేక్షిస్తోంది.

**వనబంధు కల్యాణ్ యోజన (వికేవై) :** గిరిపుత్రుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం, వన బంధు కల్యాణ్ యోజన పేరుతో ఒక పథకాన్ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ, ఒడిషా, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ రాజస్తాన్, మహారాష్ట్ర మరియు గుజరాత్ లలో ఒక్కొక్క బ్లాకులో ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ప్రతి బ్లాకుకు కేంద్రం గిరిజనులకు అనేక సౌకర్యాలను ఏర్పరచడానికి పది కోట్ల రూపాయల చొప్పున కేటాయించింది. ఆయా రాష్ట్రాలు తక్కువ అక్షరాస్యతా రేటు ప్రాతిపదికన ఈ బ్లాకులను ఎంపిక చేశాయి. ప్రధానంగా వ్యవస్థాపన సౌకర్యాల లోపాలను, మానవ వనరుల అభివృద్ధి లోని లోపాలను సవరించి గిరిజనులను జాతీయ ప్రధాన జనజీవన స్రవంతిలోకి తేవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం. అంతేకాదు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలని సమ్మిళితం చేసి వాటి ప్రయోజనాలు సక్రమంగా గిరిజనులకు చేరేటట్లు చూడడం కూడా ఈ పథకం ఉద్దేశ్యం. ఈ పథకం మొదటి దశలో ఒక్కొక్క బ్లాక్‌లో మొత్తం జనాభాలో గిరిజనులు కనీసం 33 శాతానికి తగ్గకుండా ఉన్న బ్లాకులను ఎంపికచేసి ఈ పథకాన్ని అమలుచేస్తారు.

VANBANDHU KALYAN YOJANA

ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 8

జూన్ 2015

# యోజన

చీఫ్ ఎడిటర్ : దీపికా కచ్చల్
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : అనీల్ తివారీ
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. అభివృద్ధి మార్గసూచి 2
2. విషయసూచిక 3
3. సంపాదకీయం 4
4. ఆరోగ్య సంరక్షణకు 'యోగ' 5
ఈశ్వర్ వి. బసవరెడ్డి,
5, అభివృద్ధిపథంలో ఆయుర్వేదం 9
డాక్టర్ డి.సి. కాతోచ్,
6. సున్నితమైన చికిత్స – హోమియోపతి 12
డాక్టర్ ఆర్.కె.మన్‌చందా, డాక్టర్ హర్లీన్ కౌర్
7. అభివృద్ధి – పెట్టుబడుల సంస్కరణలకు ప్రాధాన్యత 15
ప్రవాకర్ సాహూ, అభిరూప్ బునియా
8. అభివృద్ధి పథంలో విద్యుత్ రంగం 20
కె.ఆర్.సుధామన్,
9. దర్పణం 24
యోజన సంపాదకవర్గం
10. విజ్ఞాన విపంచి
ప్రాతూరి పోతయ్యశర్మ 26
11. వాణిజ్య సడలింపులతో ఉపాధికి ఊపు 28
దీపక్ రజ్దాన్
12. సిద్ధ వైద్య విధానము 32
కృష్ణ కుమార్,
13. యునాని – స్వస్థత శాస్త్రము – వైద్యవిధానము 34
ఆచార్య రెయిస్ ఉర్ రెహమాన్
14. యోగ : చిత్త వృత్తి నిరోధ 38
కె. రాజేష్ కుమార్,
15. ప్రిలిమ్స్ శంఖారావం 40
డా.ఆర్. అనంతపద్మనాభరావు,
16. డిజిటల్ యుగంలో సంప్రదాయ వార్తాపత్రిక భవిత 42
విజయ్‌కుమార్ రెడ్డి తుమ్మా,
17. నానో సైన్స్‌ఉపయోగాలు 44
డా. సమ్మెట గోవర్ధన్,
18. భారతదేశంలో వైద్యవ్యవస్థ పరిణామం:
సామాజిక దృక్పథం 46
డా. బి . శ్రీనివాస్,
18. హోమియోపతి– ఒక కళాత్మక నివారణ విధానం 49
డా.చిత్రవాసు,
19. ఈ–బుక్ రూపంలో ఇండియా/భారత్ 2015 51

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డర్డు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10–2–1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

**యోజన**

చీఫ్ ఎడిటర్ డెస్క్

# వైద్యో నారాయణో హరిః

చాలా కాలం క్రితం చార్లెస్ డార్విన్ తన జీవ పరిణామ సిద్ధాంతంలో ప్రకృతికి అనుగుణంగా తమను తాము మలచుకునే జీవులు ఎక్కువ కాలం మనగలుగుతాయి అని చెప్పారు. ఇలా తమను తాము మార్చుకుంటూ పోయే ప్రక్రియ మానవులను ఎప్పటికప్పుడు జీవితాన్ని సుఖమయం చేసుకునే వినూత్న ఆవిష్కరణలకు పురికొల్పింది.

నేడు ఈ ఆధునికీకరణ ప్రక్రియ మన దైనందిన జీవితాన్ని ఎంత సులభ సాధ్యం చేసిందో మనకందరకూ తెలుసు. ముఖ్యంగా అత్యంత వేగంగా మార్పు చెందుతున్న మన రవాణా సాధనాలూ, కమ్యూనికేషన్ సాధనాలు, అతి వేగంగా పరిణీతి చెందుతున్న వైద్య విధానాలూ సజీవ సాక్ష్యంగా నిలిచాయి. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రోగ నిర్ధారణ విధానాలు, వైద్య వృత్తి ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసి, ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడుతున్నాయి. అదే సమయంలో నాణెనికి మరో వైపు మనిషి ప్రకృతిని అతిగా ధ్వంసం చేసి అనారోగ్యకరమైన జీవన విధానానికి తెరలేపి, ఎన్నో నూతన అనారోగ్యాలు మానవాళి మీద దాడి చేయడానికి కారణభూతమయ్యాడు. ఆధునిక సాంకేతికత రోగాలకు నూతన చికిత్స నివారణ విధానాలను సూచిస్తుంటే, మొత్తం మీద మళ్ళీ పరిస్థితిని మొదటికి తేలేక పోతున్నది. ఈ నేపథ్యంలోనే వ్యాధుల నియంత్రణకు, నివారణకు తిరిగి ప్రకృతి పైననే ఆధారపడటం మొదలెట్టారు. సరిగ్గా ఇక్కడే మనకు ప్రత్యామ్నాయ వైద్య విధానాలు ప్రస్తావనలోకి వచ్చాయి. ప్రకృతి సమతౌల్యం ద్వారా మనిషి ఆరోగ్యాన్ని కాపాడాలనే తపన మొదలయ్యింది. అంటే ప్రకృతిపరంగా మనిషి జీవనం సాగిస్తే అనారోగ్యాలు వుండవనే భావన మొదలయ్యింది.

భారతీయ సంప్రదాయ వైద్య విధానాలు ఈ సూత్రం పైనే ఆధారపడి ఒక వ్యాధిని నివారించడం కంటే, సమగ్ర ఆరోగ్య విధానంపై దృష్టి సారించడం మేలనే భావన మొదలయ్యింది. ఆయుర్వేద, హోమియోపతి, ప్రకృతి వైద్యం, యోగా, యునానీ, సిద్ధ, వంటి వైద్య విధానాలన్నీ ఇలాంటి ఆరోగ్యవంతమైన శరీరము, ఆరోగ్యవంతమైన మనస్సు ద్వారా సమగ్ర జీవన విధానాన్నే ప్రస్తావిస్తున్నాయి. వీటిలో ఆయుర్వేదం, యోగాలు దాదాపు ఐదు వేల సంవత్సరాల క్రితమే మొదలయితే, సిద్ధ వైద్య విధానం దక్షిణ భారతంలో ఆచరణలో ఉన్న పురాతన వైద్య విధానము. యునానీ పురాతన గ్రీసు దేశంలో పుట్టిన వైద్య విధానము. హోమియోపతి విధానానికి 1800ల సంవత్సరం ప్రాంతంలో జర్మనీలో శామ్యూల్ హనీమాన్ ఆద్యుడు. ఇన్ని సంవత్సరాలుగా ఈ వైద్య విధానాలన్నీ ప్రజా ప్రాపకాన్ని అనుభవిస్తూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో ఈ ప్రత్యామ్నాయ వైద్య విధానాలన్నీ ప్రపంచ వ్యాప్తంగా ప్రాజాభిమానాన్నీ, ఆమోదాన్నీ చూరగొన్నాయి. ఎందువల్లనంటే బహుశః చౌక విధానము, దుష్ఫలితాలు లేక పోవడము కారణం కావచ్చు. ఆధునిక వైద్యానికి లొంగని మొండి వ్యాధుల విషయంలో ఈ ప్రత్యామ్నాయ వైద్య విధానాలు ప్రతిభావంతంగా పనిచేశాయి. ఈ విధానాలలో మరిన్ని పరిశోధనలకు ప్రపంచ వ్యాప్తంగా చొరవ మొదలయింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు కూడా ఈ విధానాల ప్రోత్సాహానికి అనేక విధానపరమైన నిర్ణయాలను ముఖ్యంగా పేదలకు




ప్రయోజనం కలిగించేవిధంగా తీసుకుంటున్నాయి. మన దేశంలోనైతే, ఆయుర్వేద, యోగా, ప్రకృతివైద్యం, యునానీ, హోమియోపతి వైద్య విధానాల ప్రోత్సాహానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ విధానాల పేర్ల మొదటి అక్షరాలను తీసుకుని– AYUSH అనే పేరుతో విద్యా/వైద్య పరిశోధనలకూ, మందుల అందుబాటుకూ, ప్రజలలో అవగాహన పెంచడానికీ ఎంతో కృషి చేస్తున్నది. అందునా, నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టిని పెట్టింది. ఐక్యరాజ్యసమితి కూడా యోగా సాధన ద్వారా, శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యాన్ని సాధించవచ్చుని గుర్తిస్తూ, జూన్ 21, 2014 న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీని ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఫలితంగా ఈ సంవత్సరం జూన్ 21న మనం జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవం మొదటిది అవుతుంది. ఈ సందర్భంగా "యోజన" మాసపత్రిక ఈ విభిన్న వైద్య విధానాలపై తన పాఠకులకు ఒక చిన్న అవగాహనను కల్పించే ఉద్యేశ్యంతోనూ, ఒక సంవత్సరం ప్రజా పాలనను విజయవంతంగా పూర్తిచేసుకున్న కేంద్రప్రభుత్వ విధానాల గురించి కూడా తెలియచేస్తూ, ఈ సంచికలో ఒక చిన్న ప్రయత్నం చేసింది. మన ఆర్థిక వ్యవస్థలోని పేదలు, ధనికుల మధ్య అంతరాన్ని తగ్గించే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలియచేయడానికి ప్రయత్నించింది. మొత్తం మీద చెప్పొచ్చేదేమంటే, ప్రత్యామ్నాయ వైద్య విధానం అంటే దేనికీ ప్రత్యామ్నాయము కాదనీ, మన ఆరోగ్య రక్షణకు నిత్య జీవితంలో భాగం కావాలనీ మన మందరమూ గ్రహించాలి. దీనికి ప్రభుత్వ మద్దతు కూడా తోడయితే, ఎటువంటి ఆటంకాలూ లేని ఆరోగ్యవంతమైన జీవితం ప్రతి మనిషికీ అందగలదు. ■

# ఆరోగ్య సంరక్షణకు 'యోగ'

**పరిచయం :**

యోగ అనేది ఒక ఆధ్యాత్మిక మార్గం భౌతిక గతి తర్కానికి అతీతమైనది. మానసిక ఆరోగ్యం ద్వారానే శరీరంలో రుగ్మతలను తగ్గించుకునేందుకు యోగా అద్భుతమైన మార్గం. యోగా ద్వారా జీవితంలోని అన్ని దశలలోనూ మానసిక ప్రశాంతి లభిస్తుంది. వ్యాధి నిరోధకత పెంపుదలతో పాటు ఆరోగ్య జీవన విధానం యోగాభ్యాసం ద్వారా సాధించవచ్చు. యోగా అనే నామం సంస్కృతంలోని యజ్ అనే పదం నుంచి స్వీకరించారు. యజ్ అనగా ఐక్య పరుచుట, లేదా సమిష్టిగా ఉంచటం అనే అర్థాలున్నాయి. యోగాధ్యాయనానికి సంబంధించిన శాస్త్రాల్లో దీని ప్రాముఖ్యతను వివరించారు. వ్యక్తిని విశ్వ జనీన చైతన్యంతో కలుపుతుంది. ఇది శరీరాన్ని మనస్సుతో సంధానిస్తుంది. మానసిక ఆరోగ్యమే శరీరం ప్రభావం చూపుతుంది. అందుకే మనస్సును శాంత పరిచి రుగ్మతలను పారద్రోలడమే యోగా లక్ష్యం. యోగా ద్వారా ఆత్మజ్ఞానం కలుగుతుంది. మోక్షం, కైవల్యం అనే రెండు స్థితులను యోగా ద్వారా పొందవచ్చు . శరీరాన్ని మనస్సుని ప్రకృతిలోని శక్తులతో అనుసంధానం చేసేదే యోగ. సింధు-సరస్వతీ నాగరికత అభివృద్ధి దశలోనే యోగాకు సంబంధించిన దాఖలాలు ఉన్నాయి. క్రీ.పూ. 2700 నాటికే యోగాధ్యానం మనిషిని ఆధ్యాత్మికత వైపు నడిపించే మార్గంగా గుర్తింపు పొంది విశ్వజనీనమైంది.

**యోగా సాధన మూలాలు, పరిణామక్రమం**

యోగాశాస్త్రం మూలాలు వేల సంవత్సరాల క్రితమే బయట పడ్డాయి. మానవ చరిత్రలో మతానికి సంబంధించిన తొలి దశలోనే యోగా శాస్త్రానికి సంబంధించిన ఆనవాళ్లు బయటపడ్డాయి. యోగా అధ్యాయనం చేసిన వ్యక్తిని యోగి అంటారు. అలా ఈ పరిణామంలో ఆది యోగి అంటే మొదటి యోగి పరమ శివుడు. వేలాది సంవత్సరాల క్రితం హిమాలయాల్లోని కాంతి సరోవరం ఒడ్డున పరమ శివుడు యోగ ముద్రలో తపమాచరించాడు. పరమశివుడు తన యోగాజ్ఞానాన్ని సప్తర్షులకు అందించగా వారు ప్రపంచమంతా వ్యాపింపచేసారు. సప్తర్షులు ఈ యోగాజ్ఞానాన్ని ఆసియా, మధ్య ప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా, దక్షిణ అమెరికా ప్రాంతాల వంటి ఖండాంతరాలకు వ్యాపింపచేసారని ప్రతీతి. ఆశ్చర్యకరంగా పలువురు శాస్త్రవేత్తల అధ్యయనాల్లో యోగాజ్ఞానానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు బయట పడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాచీన నాగరికతల్లో యోగాజ్ఞానానికి సంబంధించిన ఆనవాళ్లు బయటపడ్డాయి. భారత ఉపఖండ వ్యాప్తంగా యోగాభ్యాసం విస్తృతంగా వ్యాప్తిచెందింది. యోగాభ్యాసానికి సంబంధించిన ఎన్నో ఆనవాళ్లు సింధు సరస్వతీ పరివాహిక నాగరికతలో బయటపడ్డాయి. ముఖ్యంగా మాతృస్వామ్య వ్యవస్థకు ఆనవాళ్లుగా నిలిచిన మాతృమూర్తుల విగ్రహాల్లో తంత్ర యోగానికి సంబంధించిన ముద్రలను గమనించవచ్చు, ఇక జానపదుల్లోనూ యోగకు సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తాయి. ఇక వేదకాలంలోనూ ఉపనిషద్ నాగరికతలోనూ, బౌద్ధ, జైన సాంప్రదాయాల్లోనూ యోగా ముద్రకు సంబంధించిన ప్రస్తావన కనిపిస్తుంది. ఇక పురాణాతిహాసాలైన రామాయణ, మహాభారతాల్లోనూ ఎందరో యోగులు, రుషుల ప్రస్తావన ద్వారా యోగాశాస్త్రానికి ఆనవాళ్లు కనిపిస్తాయి. ఇక మధ్య యుగంలో తలెత్తిన శైవ, వైష్ణవ, తాంత్రిక మత విశ్వాసాల్లోనూ యోగాధ్యాయన ప్రస్తావన ఉంది. దీన్ని బట్టి యోగాభ్యాసం వైదిక యుగానికి ముందు

---

**ఈశ్వర్ వి. బసవరెడ్డి,** సంచాలకుడు, మురార్జీదేశాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా,
ఆయూష్ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ

నుంచే మనుగడలో ఉందనే విషయం రూఢీ అవుతుంది. ముఖ్యంగా యోగాభ్యాసానికి సంబంధించి పతంజలి అనబడే రుషి శాస్త్రీయంగా అభివృద్ధి చేసాడు. పతంజలి అనంతరం తర్వాతి మహర్షులు కూడా యోగాకు సంబంధించి అధ్యయనాలు చేసారు. యోగాభ్యాసాన్ని ప్రక్రియలను గ్రంథస్థం చేశారు. కాగా ప్రస్తుత దశలో యోగాభ్యాసాన్ని శారీరక రుగ్మతలను తగ్గించేందుకు కూడా వాడుతున్నారు. ప్రస్తుతం యోగాభ్యాసం ఎందరో యోగా నిపుణుల ద్వారా ప్రపంచ వ్యాప్తమైంది.

వివిధ తత్త్వవేత్తలు, సాంప్రదాయాలు, గురు – శిష్య పరంపరాల ద్వారా సాంప్రదాయ యోగభ్యాసం వివిధ రకాలుగా వర్గీకరించబడింది. శాస్త్రీయంగా మరింత మలచబడి ఒక ప్రత్యామ్నాయ చికిత్సా విధానంగా మారింది. ముఖ్యంగా మన దేశంలో యోగాకు సంబంధించిన సాంప్రాదాయల్లో ప్రధానమైనవి ఇలా ఉన్నాయి. జ్ఞాన యోగ, భక్తి యోగ, కర్మ యోగ, ధ్యాన యోగ, పతంజలి యోగ, కుండలినీ యోగ, హఠ యోగ, మంత్ర యోగ, లయ యోగ, రాజ యోగ, జైన యోగ, బౌద్ధ యోగ ఇలా ఒక్కో సాంప్రదాయంలో ప్రత్యేకమైన నిబంధనలు, ఏర్పాటు చేసుకున్నారు.

భారతదేశం యోగభూమిగానూ, అలాగే ప్రకృతితో మమేకమయ్యే ప్రక్రియగానూ పేరొందింది. ఒక అర్థవంతమైన జీవన విధానానికి యోగా సాధన చిహ్నంగానూ నిలిచింది. యోగా సాధన ద్వారా ఆరోగ్యం మాత్రమే కాదు సామాజికంగానూ సుఖ శాంతులు పరిఢవిల్లే అవకాశం ఉందని శాస్త్రీయ అధ్యయనాల్లో తేలింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైద్య శాస్త్రానికి లొంగని ఎన్నో రుగ్మతలను యోగాసాధన ద్వారా తగ్గించడం వలన కోట్లాది మంది సుఖ సంతోషాలతో జీవితం సాగిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవలే ప్రధాని నరేంద్రమోడీ చొరవతో ఐక్యరాజ్యసమితి జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది.

**ఆయురారోగ్యాల కోసం యోగా సాధన**

యోగాభ్యాసానికి సంబంధించి విస్తృతంగా వ్యాప్తిలో ఉన్న సాధనలు ఇలా ఉన్నాయి. అవి : యమ, నియమ, అష్టాంగ మార్గము, ఆసన, ప్రాణాయామ, ప్రత్యహార, ధారణ, ధ్యాన, సమాధి, బంధ, ముద్రలు, షట్కర్మలు, యుక్తాహార, యుక్తకర్మ, మంత్రజపం ఇతరత్రా వ్యాప్తిలోఉన్నాయి. యమ అంటే నిగ్రహం, నియమ అంటే గ్రహణ శక్తి. యమ నియమాలు యోగసాధనలో ప్రాథమిక సాధనలో భాగంగా ఉంటాయి. ఇక యోగ ముద్రల్లో ప్రధానమైనవి ఆసనాలు వీటి ద్వారా శరీరం, మనస్సుకు స్థిరత్వం లభిస్తుంది. వివిధ రకాలైన ఆసనాల ద్వారా ఆయా శరీర భాగాలను సరైన స్థితిలో ఉండేందుకు దోహదం చేస్తుంది. ముఖ్యంగా శరీర నిర్మాణాన్ని స్థిరంగా ఉంచేందుకు ఆసనాలు దోహదం చేస్తాయి. ఇక ప్రాణాయమం అంటే శ్వాసప్రక్రియ ద్వారా చేసే సాధన. గాలి పీల్చడం వదలడాన్ని కొన్ని ప్రత్యేక ముద్రల ద్వారా సాధన చేయడం వల్ల ప్రాణాయమం చేయవచ్చు. ప్రాణాయామం ద్వారా మనస్సును ఆధీనంలో ఉంచుకోవచ్చు. ప్రారంభదశలో ముక్కు ద్వారా శ్వాస ప్రశ్వాసల మీదనే ధ్యాస ఉంచాలి. తర్వాతి దశలో శ్వాసను పూరక, కుంభక, రేచక ప్రక్రియల ద్వారా నియంత్రించాలి.

ప్రత్యాహార ప్రక్రియల ద్వారా శరీరాన్ని ఒక అలౌకికమైన దశకు తీసుకొని వెళతారు. మనస్సు శరీర భాగాలతో సంబంధం కోల్పోయిన భావన కల్గుతుంది. ధారణ ద్వారా శరీరం మనస్సుని ఏకీకృతం చేస్తారు. ఇక ధ్యానం ద్వారా శరీరం మనస్సును ఏకం చేసే ప్రక్రియ. ఇక సమాధి స్థితిలో మనస్సు ఏకాగ్రతలో అత్యున్నత స్థితికి చేరుతుంది. ఇక బంధ, ముద్రలు ప్రాణాయామానికి సంబంధించినవి. వీటి ద్వారా అత్యున్నత స్థితిలో శ్వాస ప్రక్రియను నియంత్రించవచ్చు. ఇక షట్కర్మల ద్వారా శరీరంలోని కల్మషాలను తొలగించుకోవచ్చు. యుక్తాహార ప్రక్రియ అనగా సాత్వికాహారం ఆరోగ్య జీవనానికి తోడ్పడే ఆహారం స్వీకరించడం అని అర్థం. ఇక ధ్యానం ద్వారా ఆత్మజ్ఞానం కలగడంతో పాటు యోగాభ్యాసం పరిపూర్ణతను సంతరించుకుంటుంది. ప్రతీరోజు ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం లాంటివి సాధన చేస్తే శరీరంలో రోగనిరోధకత పెరగుతుంది.

ప్రపంచ వ్యాప్తంగా యోగాసాధన పై పలువురు పరిశోధనలు జరిపారు. వీరిలో మానసిక నిపుణులతో పాటు శరీర శాస్త్రం, జీవ రసాయన, ఇతర వైద్య శాఖల నిపుణులు ఉన్నారు. యోగా యావత్ మానవ జాతికే ఒక వరం లాంటిది. ప్రపంచ వ్యాప్తంగా యోగా ఆశ్రమాలు వెలుస్తున్నాయి. యోగ విశ్వజనీనమైందిగా గుర్తింపు పొందింది.

**యోగా మరియు జీవన విధానం**

జీవనవిధానమే మనిషి ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది. జీవనవిధానాన్ని బట్టే మనిషికి ఆరోగ్యాన్ని కానీ వారికి సంక్రమించే వ్యాధులను కానీ అంచనా వేయవచ్చు. సాధారణంగా పేద వర్గాల ప్రజల్లో పోషకాహార లేమి కనిపిస్తే, ధనిక వర్గాల్లో స్థూలకాయం కనిపిస్తుంది. సంస్కృతి వల్ల కూడా జీవన విధానాల్లో మార్పు ఉంటుంది. ఇక కొందరు తమ జీవన విధానంలో పొగాకు సంబంధిత పదార్థాలకు చోటిస్తే, మరికొందరు మత్తు పానీయాలకు బానిసలవుతుంటారు. ఇలా ఒక్కో జీవన విధానాన్ని బట్టి వారి ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చు.

ఇక ఓ వ్యక్తి తన జీవనవిధానంలో యోగాకు స్థానం కల్పిస్తే మానసిక ప్రశాంతతో పాటు వ్యాధినిరోధకత కూడా పెరుగుతుంది. అలాగే యోగా ద్వారా ఒత్తిళ్ల నుంచి విముక్తి కావచ్చని ఇటీవల పలు సందర్భాల్లో నిరూపితం అయ్యింది. యోగా సాధనతో ప్రపంచ వ్యాప్తంగా

పలు వ్యాధులకు సహాయక చికిత్సలు అందిస్తున్న సందర్భాన్ని కూడా గమనించవచ్చు. యోగాను జీవన విధానంలో భాగస్వామ్యం కల్పించి జీవితాన్ని ప్రశాంతత వైపు నడిపించుకోవచ్చు.

**యోగా చికిత్స :** ముఖ్యంగా యోగా ద్వారా మానసిక సమస్యలకు చికిత్స చేయవచ్చు. యోగా సాధన మనస్సును ప్రశాంతతను చేకూర్చేందుకు సులువైన మార్గం. ఇదే విషయం ఉపనిషత్తులు, భగవద్గీత, యోగ సూత్రాల, హఠయోగ పఠనాల్లో మనం గమనించ వచ్చు. పతంజలి యోగ సూత్రం ప్రకారం యోగసాధన ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చు అని ఉంది. వ్యాధి అనగా అడ్డంకులు వీటిని క్రియల ద్వారా తొలగించవచ్చని హఠయోగ సూత్రాల్లో ఉంది. హఠయోగ ప్రదీపిక, ఘెరాందసంహిత, యోగా యాజ్ఞవల్క్యసంహిత, యోగా రహస్య లాంటి గ్రంథాల్లో యోగా సాధన ద్వారా చికిత్స విధానాల ప్రస్తావన ఉంది.

**యోగా సూత్రాల్లో ప్రస్తావించిన చికిత్స విధానాలు**

1. పతంజలి యోగా సూత్రాల్లో చికిత్సకు సంబంధించి 'చిత్త వృత్తి నిరోధ, క్రియా యోగ, మరియు అష్టాంగ' లాంటి విధానాలు ఉన్నాయి.
2. ఉపనిషత్తుల్లో పంచకోశ అనే సూత్రం ప్రస్తావనలో ఉంది.
3. హఠయోగ, పతంజలి సూత్రాల్లో పలు సందర్భాల్లో 'శుద్ధి'కి సంబంధించి ప్రస్తావన ఉంది.
4. ఇక నాడీశుద్ధి, కుండలినీ యోగ, ప్రాణాయామం, ముద్రలు, దృష్టి లాంటి వాటిని హఠయోగ సూత్రాల్లో ప్రస్తావించారు.
5. మనస్సుతో పనిచేయడం అనే ప్రస్తావన పతంజలి, మంత్ర, హఠయోగాల్లో ఉంది.
6. భగవద్గీతలో 'కర్మ జ్ఞాన భక్తి'ల ద్వారా యోగా ప్రస్తావన ఉంది.
7. తంత్ర యోగ కూడా పలు యోగాభ్యాసాల్లో భాగస్వామ్యం అయ్యింది.

యోగా ద్వారా రక్త పోటుతో పాటు గుండె సంబంధిత వ్యాధులను నిరోధించవచ్చని పరిశోధనలు తేల్చుతున్నాయి. పలు మానసిక జబ్బులకు కూడా యోగాభ్యాసమే చికిత్సగా ఉంది. యోగా ద్వారా టైప్ 2 మధుమేహంతో పాటు శరీరంలో కొవ్వును నియంత్రించవచ్చని పరిశోధనల్లో తేలింది. ముఖ్యంగా హృదయ సంబంధిత జబ్బులను నిరోధించేందుకు యోగానే మార్గమని ఇటీవలి పరిశోధనలు తేల్చాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా యోగా ప్రభావవంతంగా పనిచేస్తోంది.

**యోగా పనితీరు :** శరీరం – మనస్సు పై యోగా ఎలా ప్రభావితం చేస్తుందో క్రింద పేర్కొన్న విషయాల ద్వారా తెలుసుకోవచ్చు.

1. శుద్ధి క్రియల ద్వారా శరీరంలోని టాక్సిన్ లు తొలగించుకోవచ్చు. యోగ సూక్ష్మవ్యాయమం వల్ల శరీరంలోని అన్ని భాగాలకు రక్త ప్రసరణ సమానంగా జరుగుతుంది. అంతేకాదు శరీరంలోని నిక్షిప్తమైన మలినాలను వ్యర్థాలను శుద్ధపరుచు కోవచ్చు.
2. ఇక యోగా సాధనతో పాటు సమతుల ఆహారాన్ని స్వీకరిస్తే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ లను తొలగించుకోవచ్చు. దీంతో పాటు శరీరంలో క్రియలన్నింటినీ సమస్థాయిలో జరిగే శక్తిని పొందవచ్చు.
3. శరీరాన్ని వివిధ ఆసనాల ద్వారా స్థిరంగా ఉంచుకునే అవకాశం లభిస్తుంది. మానసికంగానూ, శారీరకంగానూ శరీర ప్రక్రియలను ఆరోగ్యంగా ఉంచుకొనే అవకాశం ఉంటుంది.
4. ప్రాణాయామం ద్వారా శ్వాస క్రియలను మరింత మెరుగుపరుచుకోవచ్చు. మానసిక ప్రశాంతతను సాధించవచ్చు. మెదడులో ఆందోళనను శ్వాస ప్రక్రియల ద్వారా తొలగించుకోవచ్చు. జీవక్రియలను నియంత్రణలో పెట్టుకొని ఆరోగ్యమైన జీవితాన్ని గడపవచ్చు.
5. శరీర కదలికలను శ్వాస క్రియల ద్వారా నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా మానసిక శాంతిని పొందవచ్చు. యోగా ద్వారా అన్నమయ కోశ అంటే శరీరంలో అంతర్భాగాలను, అలాగే మనోమయ కోశ అంటే మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రాణాయామం ద్వారా శరీరాన్ని, మనస్సును స్థిరంగా ఉంచుకునే వీలు కలుగుతుంది.
6. మెదడును యోగా ద్వారా ప్రశాంతంగా ఉంచడం వలన శరీరంలోని ప్రసరణ వ్యవస్థలన్నీ సరిగ్గా పనిచేస్తాయి. తద్వారా వ్యాధులు రాకుండా నిరోధకత పెరుగుతుంది.
7. యోగా సాధనతో శరీరం, మనస్సు సమానంగా స్థిరత్వాన్ని పొందుతాయి. యోగా అంటే సమత్వం అని అర్థం. శరీర అంతర్భాగాల పటిష్ఠతతోపాటు మానసిక ఆరోగ్యం కూడా పెంపొందించుకోవచ్చు.
8. శరీరంలోని రుగ్మతలను తగ్గించుకోవడంతో పాటు శరీరం మనస్సును స్వస్థత పరుచుకోవచ్చు. శరీరంలో అంతర్గతంగానూ, బహిర్గతంగానూ యోగా ద్వారా ఒత్తిళ్లను తొలగించుకోవచ్చు. ఇతర వైద్య ప్రక్రియలు పరిష్కరించలేని పరిస్థితుల్లో సైతం యోగా పలుసార్లు విజయవంతమయ్యింది.
9. యమ నియమ ప్రక్రియల ద్వారా జీవన విధానంలో మార్పులు గమనించవచ్చు. ఆత్మస్థైర్యం పెరగడంతోపాటు ఒక క్రమమైన ప్రశాంత జీవన విధానాన్ని గడపవచ్చు. యోగా ప్రక్రియతో పునరుజ్జీవన, పునరుత్తేజం లాంటి స్థితులను పొందవచ్చు.

10. యోగా ప్రక్రియతో శరీరంలోని కీలక వ్యవస్థలను సాధారణ స్థితిలోకి తేవచ్చు. అంతేకాదు మానసిక- నాడీ- నిరోధక- గ్రంథీ వ్యవస్థలను నియంత్రణలో ఉంచు కోవచ్చు. యోగా ద్వారా ప్రజల ఆరోగ్య రుగ్మతలను తగ్గించుకోవడంతో పాటు వ్యాధి నిరోధకతను పెంచుకోవచ్చు.

ఆధునిక వ్యాయామాలు జిమ్‌లు, బాహ్యశరీరాన్ని పటిష్ఠపరిస్తే, యోగాసనాలు శరీర అంతర్భాగాలను పటిష్ఠపరుస్తాయి.

**యోగా మరియు ఆయుర్వేదం :** యోగాతో ఆయుర్వేదం అనుసంధానించడం ద్వారా ప్రకృతితో మనిషి మమేకమై సహజ సిద్ధంగా స్వస్థతను పొందవచ్చు. యోగా మరియు ఆయుర్వేదం త్రిగుణాలైన సత్వ, రజ, తామస గుణాలతో పాటు పంచ భూతలు (భూమి, గాలి, నీరు, నిప్పు, అంతరిక్షం) ఆధారంగా రూపొందించారు. శరీర క్రియలైన దోష, ధాతు , మల ప్రక్రియలను నియంత్రణ కోసం ఆయుర్వేదం , యోగా తోడ్పడతాయి. ఈ రెండు ప్రక్రియలు సహజ సిద్ధమైనవి. రెండింటిలోనూ శరీర ధర్మాన్ని అనుసరించి వివిధ పద్ధతులను రూపొందించారు. రెండు విధానాల్లోనూ పలు సందర్భాల్లో ఒకే రకమైన చికిత్సలు కనిపిస్తాయి. 72000 నాడులు, ఏడు చక్రాలు, పంచకోశాలు, కుండలినీ శక్తి ఆధారంగానే రెండు ప్రక్రియల్లోనూ చికిత్స చేస్తారు. ఆయుర్వేదం, యోగా ద్వారా రోగిని పూర్తి స్వస్థత దశకు తీసుకుపోవచ్చు. క్రమం తప్పకుండా ఆసనాలు, ప్రాణయామం తో పాటు ఆయుర్వేద మూలికలను తీసుకోవడం వల్ల అటు శరీరంలోని అంతర్గత భాగాలతో పాటు శరీరాన్ని శుద్ధి చేసుకోవచ్చు. మానసికంగానూ, శారీరకంగానూ ఆరోగ్యంగా ఉండే వీలు కలుగుతుంది. ఈ రెండింటి కలయికతో శరీరంలోని స్పర్శ, శ్వాస, ఆత్మ, శరీరం లాంటి కీలక వ్యవస్థలకు స్వస్థత చేకూరుతుంది.

**ముగింపు :** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక వైద్య పద్ధతులు విస్తారంగా అందుబాటులో ఉన్నాయి. అయితే ఇవి సామాన్య ప్రజలకు ఖర్చుతో కూడినవిగా మారాయి. దీంతో పాటు ప్రజలకు చవకైన, క్షేమకరమైన, అందుబాటులో ఉన్న వైద్య పద్ధతుల అవసరం చాలా ఉంది. అందులో భాగంగా వేలాది సంవత్సరాలుగా ప్రభావం చూపుతున్న యోగాభ్యాసాన్ని విస్తృతంగా వ్యాప్తిలోకి తేవాల్సిన అవసరం ఉంది. ఆధునిక వైద్య పద్ధతులు హేతు బద్ధంగా శాస్త్రీయ వివరణలతో ఉండడంతో ఈ పద్ధతులకే ఎక్కువగా ఆదరణ లభిస్తోంది. దీంతో యోగా లాంటి ప్రక్రియలను చికిత్సా విధానాలలో భాగం చేయట్లేదు. మరో వైపు అల్లోపతి వైద్య విధానం, శస్త్ర చికిత్సలు సాధారణ ప్రజలకు అందుబాటులో లేనంత స్థాయికి చేరుకున్నాయి. ఆధునిక వైద్య పద్ధతులకు ప్రత్యామ్నాయంగా యోగాను కూడా వ్యాప్తిలోకి తేవాల్సిన అవసరం ఉంది. ఇక ఆధునిక పద్ధతులతో అంటువ్యాధులు లాంటి వాటిని వెంటనే అదుపులోకి తేవచ్చు. కానీ యోగా లాంటి ప్రక్రియలతో ప్రజల జీవన విధానంలో మార్పుతో పాటు సమాజంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయి. ■

# మీకు తెలుసా ?

## జాతీయ వాయు నాణ్యతా సూచీ

"ఒక అంకె-ఒక రంగు-ఒక వివరణ"తో ఉండే ఈ సూచిని సాధారణంగా మన చుట్టూ ఉన్న వాయు కాలుష్యాన్ని గుర్తించడానికి వాడుతారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం క్రింద మనచుట్టూ ఉన్న పారిశుధ్య స్థాయిని అంచనా వేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుంది. స్వచ్ఛమైన గాలి కూడా పరిసరాల పారిశుద్ధ్యంలో భాగమే కదా! మొత్తం పర్యావరణ పరిరక్షణలో ఇదీ ఒక అడుగే! ఈ సూచిలో మొత్తం ఎనిమిది గ్రేడ్లు (స్థాయిలు) ఉంటాయి. "స్వచ్ఛమైన, సంతృప్తికరమైన, ఫరవాలేదు, బాగాలేదు, అసలేమీ బాగాలేదు, తీవ్రంగా కలుషితమైనది"- వంటివి అన్నమాట! కనీసం ఒక 24 గంటల సమయంలో మనం పీల్చే గాలిని కలుషితం చేసే ఎనిమిది కారకాలను ఈ సూచీ గుర్తించి, సగటు మనగలిగిన స్థాయిని నిర్ణయిస్తుంది. ఆయా గదులననుసరించి మన ఆరోగ్యానికి కలిగే హానిని కలిగించే ఒక ఉప సూచిని నిర్ణయిస్తుంది. వాయు కాలుష్యమనేది నేడు ఒక ప్రధాన పర్యావరణ-ఆరోగ్య హాని కారకం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో అయితే మరి చెప్పనే అక్కరలేదు. కేంద్ర/రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండళ్ళు ఈ వాయు కాలుష్య సూచిని మన దేశంలో అయితే మొత్తం 240 నగరాలలో నిర్వహిస్తుంటాయి. సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో ఈ కాలుష్య స్థాయిని గూర్చి ప్రజలకు అవగాహన కలిగించి, పర్యావరణ పరిశుభ్రత అవగాహనను పెంపొందించడం ఈ సూచీ ఉద్దేశ్యం. అందుకే దీనిని గురించి పాఠశాలలలో పాఠ్య ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు బోధిస్తుంటారు.

## పహల్ పథకము

హిందీ లో"పహల్" అంటే ప్రత్యక్ష హస్తాంతరిత లాభ్ అని అర్థం. మనం రోజువారీ ఇళ్ళలో ఉపయోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలెండర్ పై ప్రభుత్వం అందచేసే రాయితీని ఇప్పుడు బ్యాంకుల ద్వారా అందచేస్తున్నారు కదా, అదే ఇది. జనవరి ఒకటవ తేదీ, 2015 నుండి ఈ పేరుతో అమలుచేస్తున్న ఈ పథకం లో వినియోగదారులకు సిలెండర్ ను మార్కెట్ రేటుకే అందచేసి, ప్రభుత్వం ఇవ్వవలసిన రాయితీని మాత్రం ఆయా వినియోగదారుల బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తున్నారు. దీనికోసం ముందుగా వినియోగదారుడు ఆధార్ నెంబర్‌ను తీసుకుని తన గ్యాస్ ఖాతాకు అనుసంధానించాలి. అలాగే బ్యాంక్ లో తన గ్యాస్ ఖాతా నెంబర్ ను తెలియచేయాలి. ఈ పథకంలో మనం తీసుకున్న సిలెండర్లకే కాక, ఒక సిలెండర్‌కు అదనంగా ఒక అడ్వాన్స్ మొత్తాన్ని కూడా జమచేస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ పథకం 54 జిల్లాలలో అమలులో ఉన్నది. ■

# అభివృద్ధిపథంలో ఆయుర్వేదం

భారతదేశంలోని అత్యంత ప్రాచీనమైన వేద సాహిత్యంలో ఆరోగ్య, వైద్య పరిజ్ఞానం కూడా నిక్షిప్తమై ఉంది. ఆయుర్వేదం అనేది ఒక సమగ్ర, సంపూర్ణ శాస్త్రంగా ఆవిర్భవించడానికి తొలిమూలాలు ఇవే. దాదాపు 5వేలనాటిదిగా పరిగణింపబడుతున్న అధర్వవేదం ఆయుర్వేద శాస్త్రానికి మాతృకగా చెప్పవచ్చు. ఈ శాస్త్రంపట్ల గౌరవమర్యాదలు ఎంత ఎక్కువగా ఉండే వంటే–దీనిని ఐదవ వేదంగా, జీవ శాస్త్రంగా అభివర్ణించారు. వేదాల్లాగానే తొలిదశలో ఈ శాస్త్ర పరిజ్ఞానమంతా మౌఖికంగానే ఒక తరంనుంచి మరొక తరానికి అందుతూ వచ్చింది. ఆ తరువాత అంటే దాదాపు క్రీ.పూ.1000లో ఈ సూత్రాలను సైద్ధాంతికంగా, ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయడానికి, వాడుకలోకి తేవడానికివీలుగా రెండు బృహత్ గ్రంథాలరూపంలో సంగ్రహించారు. అవే చరక సంహిత, సుశ్రుత సంహిత. తరువాతకాలంలో వీటిని ఆధారం చేసుకొని అష్టాంగ సంగ్రహ, అష్టాంగ హృదయం వెలువడ్డాయి. క్రీ.పూ.తొలి సహస్రాబ్ది ముగిసేనాటికి రెండు ప్రధాన సిద్ధాంతాల రూపంలో ప్రాచుర్యంలోకి వచ్చాయి.అవి ఆత్రేయ, ధన్వంతరి సంప్రదాయాలు. మొదటిది ఔషధ చికిత్సచేసే వైద్యులది కాగా రెండవది, సాధారణ చికిత్సతోపాటూ శస్త్రచికిత్సకుకూడా సంబంధించిన వైద్యులది. ఆ కాలంలో ఆచరణీయ చికిత్సను దాని విశిష్ఠతకు ప్రాధాన్యమిస్తూ 8 ప్రత్యేక తరగతులుగా వర్గీకరించారు. అవి–కాయ(ఔషధచికిత్స), శల్య(శస్త్ర చికిత్స), శాలక్య(నేత్ర, నాసిక, కర్ణ, కంఠ చికిత్స), కౌమారభృత్య (పిల్లలచికిత్స), అగదతంత్ర (విషతుల్య పదార్థాల ఆధారంగాజరిగే చికిత్స), భూతవిద్య(మానసికరుగ్మతలకు చికిత్స), రసాయన (వయోవృద్ధ వ్యాధుల చికిత్స), వాజీకరణ (సంతాన సంబంధమైన వ్యాధుల చికిత్స). వీటినే అష్టాంగ వైద్య విధానమన్నారు. ఔషధ చికిత్సకు సంబంధించిన మౌలిక అంశాలను ప్రధానంగా రెండు సంకలనాలు సవివరంగా చర్చించాయి. అవి బృహత్ త్రయి, లఘు త్రయి. మొదటి దానిలో చరక సంహిత, సుశ్రుత సంహిత, అష్టాంగ సంగ్రహ ఉన్నాయి. రెండవదానిలో మాధవనిదాన్, సారంగధర సంహిత, భావప్రకాశన ఉన్నాయి. అయితే అదృష్టవశాత్తూ ఆయుర్వేద శాస్త్రానికి సంబంధించిన ప్రధాన అధీకృత గ్రంథాలన్నీకూడా ఈ రోజున లభ్యమవుతున్నాయి. ఆయుర్వేద మందులంటే ఏమిటో చట్టపరంగా నిర్వచించడానికి వీటినన్నింటినీ ఔషధాలు, అలంకరణ సామాగ్రి చట్టం, 1940 లోని మొదటి షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది.

కాలానుగుణంగా నిర్దిష్టలక్ష్యాలతో చాలా ఆయుర్వేద సిద్ధాంతాలు ఈ శాస్త్రంలోని విభిన్న కోణాలను ఆవిష్కరించాయి. చరక సంహితనే తీసుకుంటే – ఆరోగ్యం, రకరకాల వ్యాధులకు చికిత్సవంటి వాటితో పాటూ జీవితంలోని వేదాంత దృక్పధాన్ని కూడా వివరిస్తుంది. అదే సుశ్రుత సంహిత నిర్దిష్ట వ్యాధులకు శస్త్ర చికిత్సల విధానాలను, రోగ నిర్ధారణకు అనుసరించాల్సిన పద్ధతులను, కన్ను–చెవి–ముక్కు–గొంతు–దంత సంబంధమైన వ్యాధులకు సంబంధించిన శస్త్ర చికిత్సా విధానాలను విపులీకరిస్తుంది. పిల్లల ఆరోగ్య సంరక్షణనుగురించి కశ్యప సంహిత తెలుపగా, వ్యాధులు రావడానికిగల కారణాలను నిర్ధారణ చేయడానికి అవసరమయిన పరీక్షలను గురించి 'మాధవ నిదాన' వ్యాఖ్యానించింది. రోగ చికిత్సా సూత్రాలను, ఆహార ధర్మాలు, నియమాలను 'భావప్రకాశ' తెలియచేయగా, ఔషధాలు, వాటిని సేవించదగిన మోతాదుల గురించి

**డాక్టర్ డి.సి. కాతోచ్,** సలహాదారు (ఆయుర్వేద), ఆయూష్ మంత్రిత్వశాఖ, భారతప్రభుత్వం

సారంగధర సంహిత సవివరంగా చెప్పింది. ఆయుర్వేద వైద్య విధానాలను అనుసరిస్తూనే సమయానుకూలంగా పరిశోధనల ద్వారా చేసుకోవలసిన మార్పులను కూడా ఈ శాస్త్రం తెలియచేస్తుంది. తర్వాత కాలాల్లో దీనిపై పుంఖానుపుంఖంగా వెలువడిన వ్యాఖ్యానాలు ఎక్కడికక్కడ అస్పష్టతలను, చిక్కుముడులను తొలగించుకుంటూ పోయాయి. ఈ రోజున ఆయుర్వేద శాస్త్రంలోని మౌలిక సూత్రాలు చాలా స్పష్టంగా, నిర్వచింపబడడమే గాక, దాని వైద్య విధానాల్లోకానీ, ఆచరణలో కానీ చాలా అభివృద్ధిని సాధించింది.

ఆయుర్వేద శాస్త్ర ప్రకారం-మానవ శరీరం సూక్ష్మ భూగోళం. రెండూ కూడా పంచ భూతాత్మకమైనవే. పృథ్వీ(భూమి), జలం(నీరు), వాయు(గాలి), ఆకాశం(ఖాళీ స్థలం), చేతన(ఆత్మతత్త్వం). చివరిది జీవచైతన్యానికి సూచిక. ఇక్కడే ఈ రెండింటికీ ప్రకృతి ధర్మానికీ సంబంధించిన సామ్యం కనబడుతుంది. ఒకటి బ్రహ్మాండం, మరొకటి అండం. పంచ భూతాలతో జరిగే మానవ సంపర్కం నిర్దిష్ట దామాషాలో జరుగుతుంటుంది. ఆ సమతూకం దెబ్బతినడాన్నే - ఆయుర్వేదం "త్రిదోష" అంటుంది. అవి వామ, పిత్త, కఫాలు. ఇవి సమ తూకంలో ఉన్నప్పుడు ఆరోగ్యం. తూకం తప్పితే అనారోగ్యం. మానవ శరీర నిర్మాణం సప్త ధాతువులతో కూడి ఉంటుంది. అవి రస(జీవద్రవ్యం), రక్త(నెత్తురుకణాలు), మాంసం (కండరాలు), మేద(కొవ్వు), అస్తి(ఎముకలు), మజ్జ (ఎముకలమధ్య ఉండే మూలుగ), శుక్ర (పునరుత్పాదనకు తోడ్పడే స్రవాలు). ఇక శరీరంలోని అన్ని జీవప్రక్రియలు, జీవ పరిణామాలు 'అగ్ని' మీద, 'వాహికల(స్రోత)' లమీద ఆధారపడి ఉంటాయి. వీటి కారణంగా మల, మూత్ర, స్వేదాలు ఉద్భవిస్తాయి. దోష, ధాతు, మల, మనసు, ఉల్లాసభరితమయిన జ్ఞానేంద్రియాలు... ఇవన్నీ సమతూకంలో ఉన్నప్పుడు సంపూర్ణ ఆరోగ్యం కింద లెక్క. ఈ లెక్క తప్పితే ఆరోగ్యంకూడా గాడితప్పినట్లని సుశ్రుత సంహిత నిర్వచిస్తున్నది. సంతోషకరమైన జీవన విధానం దీని సమతూకం నిర్వహణ మీదనే ఆధారపడి ఉంటుంది. మానవుడి శరీర స్థితిగతులనేవి-గర్భధారణ సమయంలోనే నిర్ధారితమయిపోతాయని ఒక సిద్ధాంతం వాడుకలో ఉంది. జీవించినంతకాలం ఇది మారదట. అయితే పుట్టిన స్థలం, కుటుంబసంబంధమైన సుస్థిరత, కాలం, వయసు, రుతువులు, వ్యక్తిగత అలవాట్ల కారణంగా జరిగే భౌతిక, మానసిక వ్యక్తీకరణలతో అది ప్రభావితం అవుతుందట.

వ్యాధి నిర్ధారణలో గానీ, నిర్మూలనలోగానీ ఆయుర్వేదం విశిష్ట పద్ధతులను అనుసరిస్తుంది. 'అందరికీ ఒకటే మంత్రం-ఒకే రకమైన వ్యాధికి ఒకటే మందు' అనే పద్ధతికి ఇది పూర్తి విరుద్ధం. వ్యాధి సోకడానికి కారణాలు, వ్యాధి ప్రకోపించిన తీరు, వ్యక్తి ప్రవర్తన తీరువంటి వన్నీ వ్యక్తిగతంగా పరిశీలిస్తుంది. రోగానికి ముందున్న ఆరోగ్యపరిస్థితిని పునరుద్ధరించడానికి దోష, ధాతు, మల ప్రక్రియల సమతూకాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. దీనికి రెండంచెలుగా రోగ నిర్ధారణ చేస్తుంది. రోగానికున్న బలాన్ని, రోగికున్న బలాన్ని ముందుగా నిర్ధారిస్తుంది. దాన్నిబట్టి ముందుగా ఉపశమనచర్యలను, తర్వాత చికిత్సా విధానాలను అనుసరిస్తుంది. పంచకర్మపద్ధతులను, అవసరమయితే రోగి జీవనశైలిని మార్చే విధానాలను పాటిస్తుంది. దీనివల్ల రోగ నిర్మూలనే కాక, రోగి శరీర నిర్మాణ వ్యవస్థ పూర్తిగా ఆరోగ్యంతో పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటుంది.

సరైన పద్ధతిలో, సక్రమంగా వాడితే అన్ని పదార్థాల్లో ఔషధగుణం ఉంటుందనేది ఆయుర్వేద శాస్త్ర విశ్వాసం. ప్రధానంగా వృక్షాలు, జంతువులు, ఖనిజాలు దీని ఔషధాలకు ముడి పదార్థాలు. ఖనిజాల ఆధారంగా తయారుచేసే వాటిని 'రస ఔషధాలు' అంటారు. మందుల వినియోగం సురక్షితంగా, సమర్థంగా ఉండడానికి శోధన, మారన, అమృతీకరణవంటి ప్రక్రియలను ఉపయోగిస్తారు. ఔషధ మొక్కలనుండి తయారుచేసిన మందులయితే లెక్కలేనన్ని ఉన్నాయి. ప్రజాదరణకూడా ఇప్పటికే బాగా చూరగొన్నాయి. చికిత్సలో 'అనుపానం' 'భేషజకాల' అనేవి చాలా ముఖ్యమైన దశలు. రోగి పరిస్థితినిబట్టి, వ్యాధి తీవ్రతను బట్టి, మందు ఎంత మోతాదులో ఇవ్వాలనే కాకుండా, ఎప్పుడెప్పుడు ఇవ్వాలనే దానికి కూడా చాలా ప్రాముఖ్యం ఇస్తారు. చాలా రోగాలను ఆయుర్వేదం పరిష్కరిస్తుంది. మొండి వ్యాధులు, వృద్ధాప్య సంబంధమైన వ్యాధులకు చికిత్స అందించడంలో దీనికి మంచిపేరుంది.

చరిత్రకాలంనుండి చాలా గడ్డుపరిస్థితులనుకూడా ఆయుర్వేద వైద్యం తట్టుకుని నిలబడి ప్రజాదరణ పొందుతూనే ఉంది. స్వాతంత్ర్యానంతరం దీనికి అధికారిక గుర్తింపు లభించడంతో దేశంలోని ఆరోగ్య సంరక్షణ విధానాలలో ఒక భాగమయిపోయింది. జాతీయ ఆరోగ్య విధానం-1983, జాతీయ జనాభా విధానం-2000, జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం-2007 లో ప్రతిపాదించిన నిర్దిష్ట వ్యూహాలతో ఆయుర్వేద, ఆయుష్ పద్ధతులు క్రమేణా అభివృద్ధి దిశగా సాగుతున్నాయి. 1995లో ఆయుష్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, భారతీయ వైద్య విధానాలు, హోమియోపతి-2002చట్టం ద్వారా ఒక జాతీయ విధానాన్ని ప్రకటించడంతో ఆయుర్వేద సమ్మిళిత అభివృద్ధిపై పూర్తిగా దృష్టి కేంద్రీకృత మయింది. సానుకూల ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న బడ్జెట్ కేటాయింపులు, పంచవర్ష ప్రణాళికల ద్వారా అమలవుతున్న పథకాలతో ఆయుర్వేద రంగంలో మౌలిక సదుపాయాలు, ఆచరణలో సామర్థ్యం, అధునాతన సాంకేతికత వినియోగంవంటివి పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ ఆరోగ్య విధానాల పరిధిలోకి రావడంతో ఆయుర్వేదానికి సంబంధించిన పరిశోధన, అభివృద్ధికి ప్రభుత్వం నుండి మద్దతు బాగా లభిస్తున్నది. ఆయుర్వేదరంగాన్ని క్రమబద్ధీకరించడానికి, అక్రమాలను నివారించ

డానికి, ప్రమాణాలు పెంచడానికికూడా ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకుంటున్నది. మొదటగా ఆయుర్వేద విద్య. దీనిని చట్టబద్ధమైన భారతీయ వైద్య కేంద్రం మండలి పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఆయుర్వేద విద్యా ప్రమాణాలు, బోధనాంశాలు, కళాశాలల్లో ఉండాల్సిన కనీస మౌలిక సదుపాయాలవంటి వాటిని నియంత్రిస్తుంది. ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ కూడా కలుపుకుని ఐదున్నర సంవత్సరాల వైద్య డిగ్రీ ప్రామాణికంగా చలామణీ అవుతున్నది. అలాగే గుర్తింపుపొందిన కళాశాలల్లో 22 విశిష్టాంశాల్లో పిజి చేయడానికి కూడా ఏర్పాట్లుచేశారు. పిహెచ్‌డివంటివే కాక, స్వల్పకాలిక కోర్సులు కూడా అనుమతించారు. చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఆయుర్వేద విద్యను ఏ కళాశాలలో కూడా బోధించ కూడదనే నిబంధన తెచ్చారు. ఆయుర్వేద విద్యార్హతలను గుర్తించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి దఖలు పరిచారు. అల్లోపతి, విదేశీ డాక్టర్లకు శిక్షణ ఇవ్వడానికి బ్రిడ్జి తరగతులు ప్రారంభించే దిశగా చర్యలు ముమ్మరం చేశారు. ఆయుర్వేద మందుల ఉత్పత్తి, పంపిణీని కూడా చట్టం పరిధిలోకి తెచ్చారు.

రకరకాల సంప్రదాయ వైద్యవిధానాలను తరతరాలుగా పాటించే భారతీయ సమాజంలో, వైవిధ్యభరితమైన సామాజిక, ఆర్థిక జీవనంలో, జనాభా పెరుగుతూ వనరులు తరిగి పోతున్న పరిస్థితుల్లో దేశంలో ఆరోగ్య సంరక్షణకుచేస్తున్న కృషిలో ఆయుర్వేదం కీలకమవుతున్నది. ఈరంగానికి అందుతున్న చేయూత కారణంగా ఇప్పుడు దేశంలో 3,99,400 మంది వైద్యులు, 15153 ఆస్పత్రులు, 2838 ప్రభుత్వ ఆస్పత్రులు, ఏటా 13152మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించే 260 డిగ్రీ కళాశాలలు, ఏటా 2500మంది స్కాలర్లకు ప్రవేశం కల్పించే 100పిజి సెంటర్లు, లైసెన్స్ పొందిన 7835 తయారీదారులు ఉన్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆయుర్వేద శాస్త్రాన్ని మరింత వైజ్ఞానిక ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి ఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠ్‌వంటి వాటితో సహా చాలా ప్రభుత్వ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఆయుర్వేద మందులకు ప్రామాణికత నిర్ధారించడానికి పెద్దఎత్తున కృషి జరుగుతున్నది. వీటివల్ల శాస్త్రీయమైన సాక్ష్యాధారాలుండడమే గాక, భద్రత, సామర్థ్యం, ప్రమాణాలను ప్రోత్సహించి నట్లవుతున్నది. సంప్రదాయ విజ్ఞానం విషయంలో పేటెంట్ పొందడం కష్టమే అయినా భారతీయ చట్టాల పరిధిలో అంతర్జాతీయ మేధో హక్కులకు రక్షణ కల్పిస్తున్నారు. ఆయుర్వేద పరిశోధనా మండలికి ఇప్పటివరకు 17 పేటేంట్లు దక్కాయి, 14 పరిశీలనలో ఉన్నాయి. 10 ఉత్పత్తుల విషయంలో సాంకేతిక మార్పిడి జరిగింది. కేంద్ర ఆయుర్వేద పరిశోధనా మండలి ఒక్కటే ఇప్పటివరకు 3500 పరిశోధనా పత్రాలను సమర్పించింది. ఆయుష్ వెబ్ పోర్టల్‌లో 23,065 పరిశోధనా వ్యాసాలు ఉంచారు. ఒక స్వచ్ఛంద సేవా సంస్థ నడిపే మరోవెబ్ పోర్టల్ (DHARA)లో 54వేల వ్యాసాలను ఉంచారు.

2002లో ఆమోదించిన భారతీయ వైద్య పద్ధతులకు సంబంధించిన జాతీయ విధానానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖకు అప్పగించడం జరిగింది. ఆ ప్రణాళికలో ఆయుర్వేదకు సంబంధించిన 7 ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. ఆరోగ్య సేవలు, మానవ వనరుల అభివృద్ధి, పరిశోధన, ఔషధ నిర్వహణ, సమాచారం- విద్య-ప్రసరణ, అంతర్జాతీయ సహకారం, ఔషధ మొక్కలు.

సంప్రదాయిక, ప్రత్యామ్నాయ వైద్యవిధానాలను ద్వైపాక్షికంగా, బహుళ పాక్షికంగా ఏర్పాటుచేయాలని ప్రపంచంలోని పలుప్రాంతాల నుండి డిమాండ్ వస్తుండడంతో అంత ర్జాతీయ స్థాయిలో సహకారాన్ని, ప్రోత్సాహాన్ని పొందడానికి ఆయుర్వేద రంగానికి ఎక్కువ అవకాశాలు లభిస్తున్నాయి. ఆయుష్ మంత్రిత్వశాఖకూడా ఈ మేరకు నడుంబిగించడంతో నిపుణులు, అధికారుల మార్పిడికి, భారతదేశంలోని ఆయుర్వేద కళాశాలల్లో చదివే విదేశీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందివ్వడం, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనల్లో ఆయుర్వేద ఔషధ తయారీ పరిశ్రమకు పాల్గొనే అవకాశం కల్పించడం, అలాగే విదేశాల్లో ఆయుర్వేద ఔషధాల మార్కెటింగ్‌కోసం అక్కడి నియంత్రణ సంస్థలవద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవడంవంటి పలుచర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అలాగే మలేషియా, థాయ్‌ల్యాండ్, ట్రినిడాడ్-టొబాగో, మెక్సికో, ఇండోనేషియా, మారిషస్, క్యూబా, రష్యా, హంగరీ వంటి దేశాల్లోని భారత రాయబార కార్యాలయాల్లో ఆయుష్ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వెస్టిండీస్, ట్రినిడాడ్-టొబాగో, హంగరీ లోని కొన్ని విశ్వ విద్యాలయాల్లో ఆయుర్వేద పీఠంకూడా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఆయుర్వేదానికి సంబంధించి ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి పలు దేశాలతో అవగాహన ఒప్పందాలు కూడా కుదిరాయి. ఇటువంటి కృషి ఫలితంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ(WHO) 2010లో రెండు ఆయుర్వేద ప్రచురణలను కూడా వెలువరించింది. ఇటువంటి చర్యలతో ఆయుర్వేదాన్ని అంతర్జాతీయ వేదికలమీద చేర్చే లక్ష్యం జయప్రదంగా సాగుతున్నది. అయితే ఆయుర్వేద వైద్య విధానాల ఆచరణ, ప్రమాణాలు, భద్రతల విషయంలో ప్రపంచంలోని చాలా దేశాల దృక్పథంలో ఉన్న విముఖత కారణంగా నియంత్రణ మండళ్ళ ఎదుట చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. అంతర్జాతీయ సహకారంతో దీన్ని అధిగమించాల్సి ఉంది. ■

# సున్నితమైన చికిత్స - హోమియోపతి

**పూర్వ రంగం**

కొత్త కొత్త ఆలోచనలు ఆధునిక శాస్త్రానికి, సాంప్రదాయ శాస్త్రానికి మధ్య హద్దులను తగ్గించడంతో వైద్య శాస్త్రంలో చాలా వేగంగా మార్పులు వస్తున్నాయి. ఆలోచనలు అంటే - ఒక వ్యాధికి చికిత్స సంపూర్ణంగా, సమగ్రంగా ఉంచడం, అలాగే చికిత్సతో రోగి శారీరక, మానసిక పరిస్థితిని విశ్లేషించడంవంటివి. అల్లోపతి వైద్య శాస్త్రం క్రమేణా దీనికి అంగీకరించడమే కాదు, అనుసరించడానికి కూడా సిద్ధపడడం- మానవ ఆరోగ్య సంరక్షణకు సంబంధించి, వ్యాధుల చికిత్సకు సంబంధించి దాని దృక్పథం విషయంలో పునరాలోచనలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది.

హోమియో చికిత్సా విధానం గురించి చెప్పాలంటే - అది సౌమ్యంగా, సమగ్రంగా, శాశ్వతంగా చికిత్సను అందిస్తుంది. 200 ఏళ్లకు పైగా ఇది వాడుకలో ఉంది. ప్రపంచంలో ఈ రోజున వాడుకలో ఉన్న చికిత్సా విధానాలలో ఇది రెండో స్థానాన్ని ఆక్రమించింది. 18వ శతాబ్దంలో అప్పటికి అమల్లో ఉన్న సంప్రదాయ, వైద్య విధానాలు చాలామొరటుగా, క్రూరంగా కూడా ఉండేవి. కొన్ని జబ్బులకు జలగలను ఉపయోగించడం, నెత్తురు తోడెయ్యడం వంటి చికిత్సలు రోగి బాధలను తగ్గించకపోగా పెంచేవిగా ఉండడం ప్రముఖ జర్మన్ వైద్యుడు డాక్టర్ హాఫ్‌మన్ దృష్టిని ఆకర్షించింది. ఆయనమంచి నిష్ణాతుడైన వైద్యుడు కావడంతో ఇటువంటి విధానలకు స్వస్తిచెప్పాడు. తన జీవిక కోసం పుస్తకాల అనువాదాలమీద ఆధారపడినా, ఔషధ చికిత్సతో తన ప్రతిభ చూపే వాడు.. అయినా రోగులు మొరటు చికిత్సల్లో పడుతున్న బాధలను ఒక వైద్యుడిగా చూడలేకపోయాడు.

ఆ సమయంలో ఆయన కల్లెన్ గ్రంథం "మెటీరియల్ మెడికా"ను అనువాదం చేస్తున్నాడు. దానిలో మలేరియా చికిత్సకు సింకోనా చెట్టు బెరడుకున్న ఔషధ గుణాలను తెలిపే అధ్యాయం ఉంది. దీని నుంచి ఆయన పొందిన స్ఫూర్తితో వైద్య శాస్త్ర చరిత్రలో మరో నూతన అధ్యాయాన్ని సృష్టించింది. పూర్తిగా వైజ్ఞానిక ప్రయోగాలద్వారా రూపొందించిన పద్ధతు ఆధారంగా ఒక కొత్త వైద్య విధానం ఆవిష్కృతమయింది - అదే హోమియోపతి. ఒకే తరహా వ్యాధిక మార్చిమార్చి చికిత్స చేయడం హోమియోపతిలో 19వ శతాబ్దంలో మొదలయింది. ఇప్పటికీ ఈ తరహా పద్ధతిని సమాకాలీన, ప్రత్నామ్నాయ వైద్య విధానాల్లో ఉపయోగిస్తున్నారు.

**సూత్రాలు :** హోమియోపతి ప్రధానంగా రెండు సూత్రాలపై ఆధారపడి పనిచేస్తుంది. మొదటి సూత్రం ప్రకారం- వ్యాధి లక్షణాలతో ఉండే మందు, శరీరంలోని నిరోధక శక్తిని ప్రేరేపిస్తుంది. ఆ మందు నిరోధక శక్తికి సమర్థంగా పనిచేసే సమాచారం అందిస్తుంటుంది. రెండోది-శరీరం లోనే అంతర్గతంగా దాగి ఉన్న స్వయం చికిత్సా సామర్థ్యం. శరీరానికి తెలుసు అదేం చేస్తున్నదో. జీవుల్లో ఉన్న ఈ శక్తిని మేల్కొలిపి వ్యాధిని లోబరుచుకునేటట్లు చేస్తుంది.

మూడో సూత్రం కూడా ఉంది అది..మందును "కనీస మోతాదు''లోనే ఇవ్వాలనేది. జీవ ప్రక్రియను చురుగ్గా పనిచేయించడానికి ఎంత మేర అవసరమో అంతే మందివ్వడం. ఇతర చికిత్సా విధానాల్లోలాగా దీనివల్ల "సైడ్ ఎఫెక్ట్స్" హోమియోపతిలో ఉండకపోవడానికి ప్రధాన కారణం ఇదే.

ఇవిగాక మరికొన్ని సూత్రాలుకూడా ఉన్నాయి. ఒకే తరహా మందు, సాధారణ మందు ఇవ్వడం, మొండివ్యాధులకు చికిత్సా విధానం, ఔషధ లక్షణాలున్న వస్తువులను, పదార్థాలను, హోమియోపతి మందులుగా మార్చే విధానం, ఆరోగ్యవంతులమీద హోమియోమందుల ప్రభావాన్ని పరీక్షించి చూడడం.


---

**డాక్టర్ ఆర్.కె.మన్‌చందా,** డైరెక్టర్ జనరల్, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి, ఆయూష్ మంత్రిత్వశాఖ
**హర్లీన్ కౌర్,** సీనియర్ రీసెర్చ్ ఫెలో, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి, ఆయూష్ మంత్రిత్వశాఖ

**హోమియోపతి పరిస్థితి :** ప్రపంచవ్యాప్తంగా చాలామంది వైద్యులుహోమియో చికిత్సలో నిమగ్నమై ఉన్నారు. ఈ విధానానికి స్వతహాగా ఉన్న చాలా సానుకూల అంశాలవల్ల, పరిశోధనల్లో పురోగతి వల్ల దీని ప్రజాదరణ కూడా పెరుగుతూ పోతున్నది. రోగిపట్ల వ్యక్తిగత శ్రద్ధ, రోగాన్ని పూర్తిగా తగ్గించే పద్ధతివంటి అంశాలవల్ల ప్రజలు ఇతర వైద్యవిధానాలనుండి దీనికి ఆకర్షితులవుతున్నారు. అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, నార్వే, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ దేశాలలో హోమియో వైద్యుల సంఖ్య, ఈ చికిత్సకు వచ్చేవారి సంఖ్య విపరీతంగా పెరుగుతున్నదని ఇటీవల విడుదలయిన ఒక నివేదిక వెల్లడించింది. 2.5 లక్షలకు పైగా వైద్యులతో , అత్యధిక హోమియో వినిమయదారులతో భారత్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది.

హోమియోపతికున్న అత్యధిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం కూడా దీనిని విజయవంతంగా వ్యవస్థీకృతం చేసే చర్యలు చేపట్టింది. దీని ఫలితంగా దేశంలో ఇప్పుడు 187 గ్రాడ్యుయేట్ కళాశాలలు, 42 పిజీ కళాశాలలు, ఏర్పడ్డాయి. హోమియోపతిలో ఐదున్నరేళ్ళ కఠిన శిక్షణ ఇచ్చి డిగ్రీ ప్రదానం చేస్తున్నారు. పిజి స్థాయిలో ఎండి, డాక్టరేట్ స్థాయిలో పిహెచ్‌డి ఇస్తున్నారు.


రాష్ట్ర ప్రభుత్వాలు, పురపాలక సంస్థల ఆధ్వర్యంలోని 215 ఆస్పత్రుల్లో, 6812 డిస్పెన్సరీల్లో, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం కింద 35 డిస్పెన్సరీల్లో, కార్మిక శాఖ పర్యవేక్షణలోని 39, రైల్వే శాఖ ఆధ్వర్యంలోని 129 డిస్పెన్సరీల్లో హోమియోపతి సేవలు అందుబాటులో ఉన్నాయి. థర్మల్ విద్యుదాత్పాదక సంస్థలు, జాతీయ అల్యూమినియం సంస్థ, కేంద్ర రిజర్వ్ పోలీస్‌దళం, సరిహద్దు భద్రతా దళం వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా హోమియో చికిత్సా సౌకర్యాలు కల్పించారు. అయితే దేశంలో ఎక్కువ మంది హోమియో వైద్యులు విడిగా, సొంతంగా క్లినిక్‌లను నడుపుకుంటున్నారు. సౌకర్యాల విషయంలోగానీ, చికిత్స ఖర్చు విషయంలోగానీ, వీటి మధ్య చాలా తేడా ఉంటున్నది. ప్రైవేట్ అల్లోపతి ఆస్పత్రుల్లో, ప్రభుత్వ రంగంలో కూడా కో-లొకేషన్ పద్ధతిన హోమియో చికిత్స అందుబాటులోకొచ్చింది. ఇవి గాక హోమియో కాలేజిలకు అనుబంధంగా ఉండే హోమియో ఆస్పత్రుల్లో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్ సేవలు, రేడియాలజీ, పాథాలజీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో హోమియోపతి సౌకర్యాల ఏర్పాటు ఎలా ఉందో చిత్రం-2లో చూడవచ్చు.




**అవకాశాలు, ప్రయోజనాలు :**

సైడ్ ఎఫెక్టులు లేకపోవడం, వ్యక్తిగత చికిత్స, మందులు చౌకగా, చల్లగా, తియ్యగా, సౌమ్యంగా ఉండడంతో అత్యంత నిరుపేదలుకూడా దీనికి ఆకర్షితులవుతున్నారు. అలోపతిలో అయ్యే ఖర్చుతో పోలిస్తే, ఐదోవంతులో దీని చికిత్స పూర్తవుతుంది. నోటికిరుచికి ఉండడంతో శిశువులనుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వాళ్ళు వీటిని ఇష్టపడుతున్నారు. ఇవి మనుషులమీద విజయవంతంగా ప్రయోగించిన తర్వాతే వాడకంలోకి తేవడంతో ఇవి సురక్షితం కూడా. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని హోమియో ఆస్పత్రిలో

మొత్తం రోగుల నమోదు





2001-2011 దశాబ్దంలో జరిపిన అధ్యయనంలో(చిత్రం-3) దీని ప్రజాదరణ క్రమేణా 58శాతం పెరిగినట్లు తేలింది. ముఖ్యంగా చర్మ, శ్వాసకోశ, జీర్ణకోశ సంబంధమైన, అంటువ్యాధులు, స్త్రీలకుచెందిన సంక్లిష్ట వ్యాధుల చికిత్సకు ఎక్కువమంది వస్తున్నట్లు స్త్రీలు. పిల్లలు ఎక్కువగా ఆకర్షితులవుతున్నట్లు తెలిసింది. 25-44 మధ్య వయస్కులు, సగలు ఆదాయం కంటే ఎక్కువ ఉన్న వర్గాలవారు, ఉన్నత విద్యావంతులు ఈ చికిత్స తీసుకుంటున్నట్లు మరో అధ్యయనం వెల్లడించింది. అయితే మిగిలిన వైద్యవిధానాల్లో లాగానే, హోమియోకు కూడా దాని పరిమితులు దానికున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో దాని పాత్ర పరిమితం. రోగం ముదిరినప్పుడు, మందులు పడనప్పుడు తలెత్తే పరిస్థితులు ఎదురయినప్పుడు, ముఖ్యమైన, కీలకమయిన అవయవాలు లేనప్పుడు లేదా అవి పనిచేయనప్పుడు కూడా హోమియో పాత్ర పరిమితమే.

అంతేకాదు, ఒక వైద్య విధానం అవలం బించే వైద్యుడు, మరో వైద్య విధానంలోని మందులు ఇస్తున్నప్పుడు, దానివల్ల మంచీ చెడూ రెండూ ఉంటాయి. అల్లోపతి వైద్యుడు హోమియో మందిస్తే హోమియో వైద్యం విలువ పెరుగుతుంది. అయితే హోమియో నిపుణుడితో చికిత్స తీసుకునే అవకాశం రోగి కోల్పోయినట్లవుతుంది. అలాగే హోమియో వైద్యుడు అల్లోపతి మందులిచ్చినా ఇదే పరిస్థితి. ఈ పద్ధతులు వీలయినంత తగ్గించుకోవడం మంచిది.

Transmission electron microscope (TEM)
image of homeopathic medicine *Pulsatilla*
15cH showing nanoparticles

**హోమియోపతిలో పరిశోధన :**


వైద్య శాస్త్రంలో పరిశోధనకూడా ఒక భాగమే. వైజ్ఞానిక పురోగతిని ఉపయోగించుకోవడానికి ఇది తోడ్పడుతుంది. నానో టెక్నాలజీవంటివి వచ్చింతర్వాత వాటిని హోమియో విధానంలో వివిధ స్థాయిల్లో ఉపయోగించుకోవడానికి పరిశోధన పనికొస్తుంది. 1975-2002 మధ్యకాలంలో నిర్వహించిన 93 అధ్యయనాల్లో తేలిందేమిటంటే - హోమియోపతిలోని సానుకూల గుణాలు 50 అధ్యయనాల్లో కనిపించాయి. చర్మవ్యాధులు, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులనుంచి మొదలుపెట్టి పిల్లలు, స్త్రీల సమస్యలవరకు చాలా వాటిలో




హోమియోపతి దాని సామర్థ్యాన్ని రుజువు చేసుకుంది. అయితే అల్లోపతికి ఉపయోగించే విధానాల ద్వారా హోమియోపతి సామర్థ్యాన్ని పరీక్షిస్తే పూర్తి వాస్తవాలు బయటకు రావడం కష్టం. ఎందుకంటే అనేది -రోగి స్వీయ నియంత్రణ ద్వారా రోగాన్ని అదుపులో కి తెచ్చే ప్రక్రియ, సమగ్రంగా చికిత్స చేసే విధానం. అందువల్ల నిజానికి దీని సామర్థ్యాన్ని అధ్యయన నివేదికలు పూర్తిగా పట్టిచూపలేవు. అదీగాక అల్లోపతి తరహా నిర్ధారణ పరీక్షలు రోగ విశ్లేషణ మీద ఆధారపడతాయి. కానీ రోగి లక్షణాలు వ్యక్తికీ, వ్యక్తికీ మారుతుంటాయి. కాబట్టి రోగి విశ్లేషణకు కూడా హోమియో ప్రాధాన్యతనిస్తుంది.

హోమియో నిపుణులు సమీక్షించే హోమియోపతి అనే పత్రిక 2009, 2010లలో రెండు ప్రత్యేక సంచికలు వెలువరించింది. ప్రపంచ వ్యాప్తంగా హోమియోకు సంబంధించి మౌలిక పరిశోధనలు నమోదు చేసే "హోంబ్రెక్స్" జాబితాలో భారత్ మూడో అగ్ర స్థానంలో ఉంది. గత 10 ఏళ్ళలో 80 పరిశోధనా పత్రాలతో సహా 237 పత్రాలను ఇప్పటివరకు సమర్పించింది.

ఆయుష్ మంత్రిత్వ శాఖలో కేంద్ర హోమియో పరిశోధనా మండలి(సిసిఆర్ హెచ్)స్వయం ప్రతిపత్తి హోదాలో 1978లో ఏర్పాటు చేశారు. వైజ్ఞానిక పరిశోధనలు, హోమియోపతి ఆభివృద్ధి దీని విశ్వసనీయత, కృషి ప్రశంసనీయంగా ఉన్నాయి. దీని ప్రధాన




**ఎలక్ట్రానిక్ సూక్ష్మదర్శినిలో కనిపిస్తున్న హోమియోపతి ఔషధం *Pulsatilla* 15cH నానో రూపం**

కార్యాలయం న్యూఢిల్లీలో ఉండగా, దేశవ్యాప్తంగా 29 యూనిట్లు ఉన్నాయి. దీని పరిశోధనా విశేషాలు ఆన్‌లైన్‌లో దీని అధికారిక వెబ్‌సైట్‌లోకూడా కనిపిస్తాయి(www.ccrh.org). ఇది నడిపే పత్రికను కూడా www.ijrh.org లో చూడవచ్చు. కాన్సర్‌కు సంబంధించి బోస్ ఇన్‌స్టిట్యూట్‌తోనూ ఇతర సంస్థలతోనూ కలిపి సిసి ఆర్ హెచ్ పరిశోధనలను నిర్వహిస్తున్నది.

అర్హులైన వైద్యులకోసం వెతుకుతూ ప్రపంచవ్యాప్తంగా హోమియో చికిత్సకు ప్రజలు ఎక్కువగా ఆకర్షితువుతున్నారు. మాత్రచిన్నదయితేనేం, అది శరీరం లోపలికి తీసుకెళ్ళే మందు జీవ ప్రక్రియమీద అమోఘంగా పనిచేస్తుంది, ఎలా .....చల్లగా, తియ్యగా, సమగ్రంగా, శాశ్వతంగా...అన్నిటికీ మించి చవుకగా.

ఇంకా ఆ హోమియో తియ్యదనం మీ నాలుకకు తగలకపోతే వెంటనే వెళ్ళండి. మంచి తెలివయిన నిర్ణయం తీసుకోదానికి మీ వయస్సెంతయితే ఏమిటి ? లోగడ మీ వ్యాధి చరిత్ర ఎలా ఉన్నా, మీకు రుగ్మత ఉంటే దానికి తగ్గ మందు హోమియోలో ఉన్నట్లే. దగ్గర్లోని హోమియో డాక్టర్‌ను కలవండి. హోమియో సంరక్షణలో సురక్షితంగా ఉన్న కుటుంబంలో చేరండి. ■

# అభివృద్ధి - పెట్టుబడుల సంస్కరణలకు ప్రాధాన్యత

ఎన్నికల ముందు అనేక సంవత్సరాలుగా అత్యధిక ద్రవ్యోల్బణం, తిరోగమనం పట్టిన పురోగతి, మదుపర్ల అల్ప విశ్వాసం కారణంగా ప్రజల్లో కొత్త ప్రభుత్వంపై ఎన్నో ఆశలున్నాయి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంపై భారత పారిశ్రామిక రంగం, మదుపర్లు, అధిక సంఖ్యాక ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ కష్టాలు ఈడేరతాయని, మళ్లీ ఆర్థిక వ్యవస్థ పట్టాలపైకి ఎక్కుతుందని నూతన ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. దీంతో దేశీయ పెట్టుబడులకు జవసత్వాలకు కల్పించడానికి, వ్యాపార, వ్యవహారాలు సజావుగా జరగడానికి, విదేశీ పెట్టుబడులను ఆకర్షించి తద్వారా మేక్ ఇండియా నినాదాన్ని విజయవంతం చేయడంతో అపారమైన ఉద్యోగ అవకాశాలు కల్పించే తయారీ రంగానికి కొత్త ఊపిరులూదడానికి, వృద్ధి సాధించడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. నిస్సందేహంగా, గడిచిన ఏడాది సుపరిపాలన ప్రతిఫలించగా, అభివృద్ధి, పురోగతి గణనీయంగా సాధించగా... అయినప్పటికీ కోట్లాది మంది ప్రజల కలలను పరిపూర్తి చేయాల్సి ఉంది. గడిచిన ఏడాదిలో నూతన ప్రభుత్వం సాధించిన విజయాలు, విధానపరమైన పురోగతిని ఇప్పుడు చర్చించబోతున్నాము.

**వ్యాపారం సాఫీగా జరిగేలా చూడడం**

భారత్‌లో వ్యాపారం సజావుగా జరగడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. అత్యధిక మెజారిటీతో గెలిచిన బీజేపీ దేశానికి నాయకత్వం వహించే సమయానికి రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు స్థంభించి పోయాయి. అదివరకటి సంవత్సరాల్లో పేరుకుపోయిన విధానపరమైన పక్షవాతం, తిరోగమన పన్నుల విధానంతో మదుపర్లు విసిగి పోయారు. మార్కెట్‌కి దూరంగా ఉన్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రస్తుత ప్రభుత్వం అనేక చట్టాలను చేసింది, పా చట్టాలకు కొత్త మెరుగులు దిద్దింది. కొత్తగా నోటిఫికేషన్లు విడుదల చేసింది. దీనికి అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది. ఇకపోతే ప్రభుత్వ అంచనాల మేరకే 2014%తత%15 ఆర్థిక సంవత్సరంలో 4.1 శాతం పెట్టుబడులు పెరిగినప్పటికీ మదుపర్ల మార్కెట్‌ని మంత్రదండంతో మార్చేయడం జరిగిందని చెప్పడం లేదు. వ్యాపారాన్ని సజావుగా జరగడానికి వీలుగానే వొడాఫోన్‌తో పన్ను వివాదాన్ని సాగతీయలేదు సరికదా, 2014 మధ్యంతర బడ్జెట్‌లో గతించిన పన్నులను విధించే విధానాలకు చరమ గీతం పాడడం జరిగింది.

అంతర్జాతీయ పోటీ సూచిక, 2014లో పేర్కొన్న విధంగా 160 దేశాల్లో 142వ ర్యాంకు సంపాదించిన భారత్‌లో వ్యాపారం చేయడం అంత తేలికైన విషయం కాదు. దీంతో భారత్‌లో వ్యాపారం సజావుగా జరగడానికి వీలుగా 2015%తత%16 బడ్జెట్‌లో అనేక చర్యలను తీసుకోవడంతో, పలు సవరణలను ప్రతిపాదించడం జరిగింది. వాటిలో కొన్ని ఏంటంటే... అనేకానేక అనుమతుల వ్యవస్థ రద్దు చేయడానికి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, సరుకులు, సేవా పన్ను (జీఎస్‌టీ)కి కట్టుబడి ఉండడం, సంపద పన్నును రద్దు చేయడం, రానున్న నాలుగేళ్లలో ప్రస్తుతం ఉన్న 30 శాతం కార్పొరేట్ పన్నును 25 శాతానికి తీసుకొని రావడం, 14 అనుమతి క్రమబద్ధీకరణ వ్యవస్థలను ఒక్క తాటిపైకి తీసుకొని రావడానికి ఈ%తత%బిజినెస్ పోర్టల్ ఏర్పాటు చేయడం, మదుపర్లు మార్కెట్ నుంచి తేలిగ్గా నిష్క్రమించడానికి వీలుగా దివాళ చట్టాన్ని తీసుకొని రావడానికి ప్రతిపాదన, సత్వర వివాదాల పరిష్కారానికి వీలుగా ప్రజా కాంట్రాక్టు బిల్లు ప్రతిపాదన, ఎగవేత నిరోధ నియమాన్ని మరో రెండేళ్లకు పొడిగించడం, న్యాయస్థానాల్లో వాణిజ్యపరమైన వివాదాల సత్వర పరిష్కారానికి ప్రత్యేక బెంచీల ఏర్పాటు ద్వారా ఆరోగ్యకరమైన వ్యాపార

**ప్రవాకర్ సాహూ,** అసోసియేట్ ప్రొఫెసర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్, ఢిల్లీ
**అభిరూప్ బునియా,** ప్రణాళిక సలహాదారుడు, కోన్ అడ్వయిజరీ, ఢిల్లీ

వాతావారణాన్ని సృష్టించడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఒకటవ తేదీ, ఏప్రిల్, 2016 నుంచి జీఎస్‌టీని అమలు చేయడానికి కంకణబద్ధం కావడం, కార్పొరేట్లకు పన్ను మినహాయిపు, తగ్గింపు దశను దాటిపోవడం ద్వారా అనేకానేక పన్ను సంబంధిత వివాదాల నుంచి బయటపడి పారదర్శకమైన, సహేతుబద్ధమైన పన్ను వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృతి నిశ్చయంతో ఉంది. దీనికి తోడు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంటు మధ్య అంతరాన్ని చెరిపేయడంతో మార్కెట్‌ని నియంత్రించడానికి "సెక్యూరిటీ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా"తో ఫార్వార్డు మార్కెట్స్ కమిషన్‌ను కలిపేయడంతో పరిపాలనా యంత్రాంగంలోని అనేక సంక్లిష్టతలు, నిబంధనల నుంచి బయట పడి వ్యాపార నిర్వహణలో పారదర్శకతను సాధించడానికి (సాహూ, 2015ఎ) ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ చర్యలన్నింటి ఫలితంగా అనుమతుల ఆలస్యం, అధికారుల అలసత్వాన్ని తగ్గించి కాంట్రాక్టులను తేలిగ్గా కుదుర్చుకోవడానికి, వ్యాపార వివాదాలను సత్వరమే పరిష్కరించుకోవడానికి సాధ్యమవుతుందని కేంద్ర ప్రభుత్వం విశ్వసిస్తోంది.

వాణిజ్య వర్గాలకు అత్యంత స్నేహపాత్రమైన సరుకులు, సేవా పన్ను (జీఎస్‌టీ) చట్టాన్ని తీసుకొని రావడానికి సంసిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి పునరుద్ఘాటించారు. జీఎస్‌టీని చట్టం చేయాలంటే ఉభయ సభల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. దీంతో పాటు దేశంలోని మెజారిటీ రాష్ట్రాల అసెంబ్లీలు అనుకూలంగా ఓటేయాల్సి ఉంటుంది. జీఎస్‌టీని చట్టం చేయడానికి అడ్డంకిగా ఉన్న వ్యతిరక శక్తులకు అందులోని లాభాలను అర్థమయ్యేలా చేయడంతో పాటు క్రమానుగతంగా అన్ని రాష్ట్రాలు, ప్రతిపక్ష పార్టీల్లో ఏకాభిప్రాయాన్ని సాధించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇక 2015, మార్చి ఆరో తేదీన కొన్ని సవరణలతో లోక్‌సభ జీఎస్‌టీ బిల్లును ఆమోదించింది. సరుకుల, సేవల వినియోగ దశలో, విక్రయ సమయంలో తయారీ వేదికలపై ఏకరూప్య, సమగ్ర పన్ను విధానాన్ని అమలు చేయడానికి జీఎస్‌టీని ఉద్దేశించారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అనేకానేక దశలు, స్థాయిల్లో ఉన్న ప్రత్యక్ష, పరోక్ష పన్నుల గందరగోళాన్ని జీఎస్‌టీ తొలగిస్తుంది. ఇందులో ఎక్సైజ్ పన్ను, సేవా పన్ను, విక్రయ పన్ను, వ్యాట్, ఎంట్రీ టాక్స్, వినోద, విలాసవంతమైన పన్నులు, సెస్సులు, సరుకులు, సేవలకు సంబంధించిన సర్‌ఛార్జీలను ఏక తాటిపైకి తీసుకొస్తుంది. జీఎస్‌టీ మెరుగైన పన్ను వ్యవస్థ ఏర్పాటుకి, మరింత విస్తృతమైన పన్నుల చెల్లింపు దారుల వేదికకు కారణం కానుంది. అనేకానేక పన్నుల కారణంగా తలెత్తే అనుకోని వివాదాలను అడ్డం పెట్టుకొని పన్ను ఎగవేతకి జీఎస్‌టీ చక్కటి పరిష్కారం కానుంది. జీఎస్‌టీని అమలు చేయడం ద్వారా జీడీపీలో ఒకటి నుంచి రెండు శాతం వృద్ధి రేటు సాధ్యం అవుతుందని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తోంది. ఇప్పటికప్పుడు జీఎస్‌టీ అమలు ద్వారా నష్టపోయే రాష్ట్రాలకి రానున్న అయిదేళ్ల పాటు నష్టపరిహారం చెల్లింపులతో పాటు అంతరాష్ట్ర సరుకు రవాణాపై ఒక శాతం పన్ను విధించడంతో పాటు, దీని నుంచి ఆల్కహాల్‌ని మినహాయించడం, పెట్రోలియం ఉత్పత్తులకు తొలగించడంపై సవరణలు వచ్చాయి.

భారతదేశంలో వాణిజ్యానికి అధికాధికంగా విధానపరమైన, పరిపాలనా యంత్రాంగంలోని అడ్డంకులను తొలగించాల్సి ఉంటుంది. లేదా పరిష్కంచడానికి ప్రయత్నించాల్సి ఉంటుంది (సాహూ, 2014బి). వీటిలో ఎక్కువగా సంక్లిష్టమైన, అనేకానేక దరఖాస్తుల వ్యవస్థ ఉండడంతో, అది భారత్‌లో రెడ్ రేపిజానికి కారణమవుంతోంది. వాణిజ్య ప్రయోజనాల కోసం ప్రారంభించిన ఈబిజ్ పోర్టల్‌తో సాంకేతికంగా ఈ గవర్నెన్స్ ఏర్పాటుకు మార్గం సుగమమం అవుతుంది. ఈ బిజ్ పోర్టల్ అన్నది సింగిల్ విండో వ్యవస్థగా ఉంటూ ఇంటర్నెట్‌లో భారతీయ వాణిజ్య సంస్థలు అనేకానేక ధృవీకరణ పత్రాలు, దరఖాస్తుల నిర్వహణకు వెసులు బాటు కల్పిస్తుంది. ఇప్పటికప్పుడు, వారంలో ఇరవై నాలుగు గంటల పాటు పదకొండు సేవలను జీ2బి ఈబిజ్ పోర్టల్‌లో అందిస్తున్నారు. ఇదే వేదికపై తొమ్మిది శాఖలకి సంబంధించిన 26 కేంద్ర ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేయాలన్నది ప్రభుత్వ ధ్యేయంగా ఉంది.

భారత నుంచి ఎగుమతి, దిగుమతులు వాణిజ్యం చేయడానికి కావాల్సిన అనుమతుల కోసం అవసరమైన ధృవీకరణ పత్రాలను తగ్గించే ప్రయత్నంలో ఇప్పటికే వాటిని పది నుంచి తొమ్మిదింటికి తగ్గించడంతో గణనీయంగా లావాదేవీల వ్యయం తగ్గిపోయింది. నిజానికి భారత్‌లో ఇలాంటి వ్యయం వాణిజ్యానికి పెద్ద అవరోధంగా ఉంటుంది. విదేశీ పెట్టుబడి ప్రోత్సాహ సంస్థ పెట్టుబడుల ప్రతిపాదనలను గతంలో ఉన్న తొంభై రోజుల వ్యవధి బదులుగా కేవలం ముప్పై రోజుల కాలంలోనే పరిష్కరిస్తోంది. దీంతో రాష్ట్రాలు కూడా లబ్ధి పొందుతున్నాయి. ఉదాహరణకు, మహారాష్ట్రలో కొత్తగా విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన 67 రోజుల కాలాన్ని 27 రోజులకే తగ్గించడం జరిగింది. ఇక దీనికి కోసం పెట్టుకొనే ఏడు దరఖాస్తులను మూడింటికి కుదించడం జరిగింది.

విస్తృత పరిపాలనా నిర్మాణం కోసం క్రబద్దీకరించే వ్యవస్థను కుదించడానికి కార్యనిర్వాహక అధికారాలను క్లుప్తంగా చేయడం జరుగుతోంది. ఉదాహరణకి సెబీతో ఫార్వార్డు మార్కెట్స్ కమిషన్‌ను కలిపేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. బహుళ సంఖ్యలో ఉన్న, ఒకదానితో మరొకటి విభేదించే నియమాలను సరళీకరించే (ఉదాహరణకు ఇప్పుడు అమల్లో ఉన్న 44 కార్మిక సంబంధ నియమాల స్థానంలో కేవలం అయిదింటితో లేబర్ కోడ్ ఏర్పాటు ప్రతిపాదన) ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతో వ్యహారాలు సరళం కావడంతో పాటు, దేశంలో వాణిజ్యం సజావుగా జరగడానికి దోహదపడుతుంది.

దేశంలో విస్తృత స్థాయిలో దేశంలో తయారీ రంగ పరిశ్రమ వృద్ధికి ఎన్నో కాలంగా ఎదురు చూస్తున్న కార్మిక సంస్కరణలకు గత ఏడాదే పునాది పడిరది. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ఉన్న దాదాపు 250 కార్మిక చట్టంలోని నిబంధనలను సరళం చేసే ఏ ప్రయత్నాన్ని అయినా పారిశ్రామిక రంగం తప్పకుండా ఆహ్వానిస్తుంది. ఇందులో రెండు ముఖ్యమైన రంగాల్లో చేపట్టే సంస్కరణలను కేంద్రప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అందులో ఏకీకృత కార్మిక, పారిశ్రామిక పోర్టల్, కార్మిక తనిఖీ పథకం ఉన్నాయి. కార్మిక తనిఖీ పథకం పారిశ్రామిక రంగానికి, ప్రత్యేకించి చిన్నతరహా పరిశ్రమలకు ఎంతో వెసులుబాటుగా ఉంటుంది. లేబర్ ఇన్స్‌పెక్టర్లు అమలు చసే కార్మిక చట్టాల చట్రం నుంచి వారికి విముక్తి లభిస్తుంది. ఇక కార్మిక గుర్తింపు సంఖ్య (ఎల్ఐఎన్)ను ప్రవేశపెట్టడం ద్వారా, ఏకీకృత పోర్టల్ పైకి తనిఖీలను తీసుకొని రావడం ద్వారా కార్మిక చట్టాలను అమలు చేయడంలో ఈ వెబ్‌సైట్ ఎన్నో వ్యయ ప్రయాసలను తగిస్తూ ఇందులో పారదర్శకతను తీసుకొస్తుంది. ఇక కనీస వేతన పరిమితిని రూ.6500 నుంచి రూ.15,000కి తీసుకొని రావాలని ప్రధాని చేస్తున్న ప్రయత్నాలతో పాటు అవసరమైన వారికి ఈపీఎఫ్‌ని, పెన్షన్‌ను కల్పించడానికి తీసుకుంటున్న చర్యలకి అన్ని వర్గాల నుంచి మద్ధతు లభిస్తోంది.

భారతీయ కార్మిక మార్కెట్‌కి ఉన్న రోగాన్ని తగ్గించడానికి ఇటీవల తీసుకొచ్చిన మూడు చట్టాలలో తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ మూడు చట్టాలు భారతీయ కార్మిక మార్కెట్‌ని అత్యధికంగా ప్రభావితం చేసేవి కావడం గమనార్హం. అందులో ఒకటి, ఫ్యాక్టరీ చట్టం (1948), లేబర్ లాస్ చట్టం (1988), అప్రెంటీస్‌షిప్ (1961). ఇక ఈ చట్టాల్లోని అతి నియంత్రిత విభాగాలకు చేసిన సవరణలకు ఇటీవలే కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేయగా, త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. ఫ్యాక్టరీ అధికారులకు, ఉద్యోగులకు వెసులుబాటు కల్పించడానికి ఫ్యాక్టరీ చట్టానికి చేసిన సవరణల్లో మూడు నెలల కాలంలో యాభై గంటల ఓవర్ టైమును వంద గంటలకి పెంచడంతో పాటు ప్రజా ప్రయోజనం ఇమిడి ఉన్న కేసుల్లో దాన్ని 75 గంటల నుంచి 125 గంటలకి పెంచాలనే ప్రతిపాదన కూడా ఉంది. అయితే కార్మికుల సంక్షేమం, భద్రతకు ఎలాంటి పూచికత్తు లేకుండా అధిక పనిగంటలను పెంచడంతో ఈ సవరణ కార్మిక వ్యతిరేకమైందిగా కనిపిస్తుంది. అయితే యజమానుల దోపిడీని నివారించడానికి ఈ చట్టాన్ని అతిక్రమిస్తే జరిమానా కూడా విధించడం జరుగుతుంది. ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అవసరమైతే ఎక్కువ గంటలు పనిచేయడంతో భారత్‌లో తక్కువగా ఉన్న కార్మికుల ఉత్పాదనకి పనిగంటల పెంపుకి సంబంధముంది. అయితే, నాణ్యమైన విదేశీ పెట్టుబడులను దేశంలోకి తీసుకొని రావడానికి ఉత్పాదక సమస్యలను కూడా పరిష్కరించడంతో పాటు కార్మిక దోపిడీని అరికట్టడానికి అధిక పనిగంటల పరిరక్షణను కూడా కఠినంగా అమలు చేయాల్సి ఉంటుంది. ఇక మరింత సరళీకృతం చేయడంలో భాగంగా కొన్ని పారిశ్రామిక రంగాల్లో మహిళా కార్మికుల భాగస్వామానికి వెసులుబాటు కల్పించడం జరిగింది (భారతీయ నేపథ్యంలో ఇది ఎంతో సహాయకారిగా ఉంటుంది). మరీ ముఖ్యంగా, ఇక జీతంతో కూడిన సెలవును తీసుకోవడానికి ఒక ఉద్యోగి పనిచేయాల్సిన కనీస వేతన దినాలను 240 నుంచి 90 రోజులకి తగ్గించడం కార్మిక అనుకూల చర్యగా భావించాలి (సాహూ, 2014బి, 2014డి).

1988 కార్మిక చట్టానికి చేసిన సవరణలను అర్థవంతంగా ఉంటూ కంపెనీలు ఎక్కువ మంది కార్మికులను పనిలోకి తీసుకోవడానికి గతంలో ఉన్న భారీ కార్మిక చట్ట నిబంధనలను పరిపూర్తి చేయాల్సిన భారం నుంచి తప్పుకుంటాయి. 10 నుంచి 40 మంది కార్మికులు ఉన్న కంపెనీలో వివిధ విషయాలపై బోలెడు పత్రాలను సమర్పించే భారం నుంచి వెసులుబాటు పొందుతాయి. ఇది ఎంతో కీలక చర్యగా ఉంటూ, దేశంలో వ్యాపారం చేయడానికి అతి ప్రధానమైన అడ్డంకిగా ఉన్న అనవసరమైన అనుమతుల జాప్యాన్ని నివారిస్తుంది.

**మౌలిక సదుపాయాలు, తయారీరంగం, పెట్టుబడులు**

తయారీరంగ పరిశ్రమకి ఉద్దీపన ఇవ్వడం ఇప్పుడు భారతీయ ఆర్థిక రంగానికి ఎంతో అవసరం. 2013లో నిరుద్యోగ శాతం 3.7 శాతం ఉండగా, ప్రతి నెలా పదిలక్షల మంది లేబర్ మార్కెట్‌లోకి ప్రవేశించేవారు. అయితే అదే సమయంలో విద్యార్హతలు, నైపుణ్యం స్థాయి అతి తక్కువగా ఉండేది. దాని ఫలితంగా, తక్కువ నైపుణ్యం ఉన్న తయారీ ఉపాధి అవకాశాలకు విపరీతమైన డిమాండ్ పెరిగి... సరైన ఉద్యోగం లేకపోవడం లేదా నిరుద్యోగం పెరిగి పోతోంది. అయితే, ఏటా జీడీపీ వృద్ధిలో 15 శాతం కేవలం తయారీ రంగం నుంచి వస్తుండడాన్ని గుర్తించాల్సి ఉంటుంది. దీంతో అసలు సమస్య ఎక్కడుందో ఎన్డీయే ప్రభుత్వం సరిగ్గా గుర్తించి తయారీ రంగంపై యుద్ధ ప్రాతిపదికన దృష్టిని కేంద్రీకరించింది. మేక్ ఇండియా నినాదాన్ని ఇవ్వడంతో భారత్‌లో ఇదివరకన్నా ఇప్పుడు చక్కగా పెట్టుబడులు పెట్టవచ్చని ప్రపంచానికి ఒక సందేశం ఇవ్వడమే లక్ష్యంగా కనిపిస్తోంది. దీని కోసం నియమాలను సరళీకరించి, అనుమతులను తేలిక పరిచి అదే సమయంలో భౌతిక మౌలిక సౌకర్యాలపై పెట్టుబడులను పెంచడం జరిగింది. భారత్‌ను అంతర్జాతీయ తయారీదార్లకు ఉత్పత్తికి ఎన్నో అవకాశాలున్న దేశంగా తయారు చేయడానికి ఈ పథకాన్ని దేశం లోపలా, వెలుపలా విస్తారంగా ప్రచారం చేస్తున్నారు. ఇందులో మైనింగ్, టెలికామ్, టెక్స్‌టైల్, ఆటోమొబైల్, బయో టెక్నాలజీ, కెమికల్స్, నిర్మాణం, రక్షణ, ఆహార పరిశ్రమ, లెదర్, ఫార్మాస్యూటికల్స్, రైల్వేలు ఉన్నాయి. ఇక ఈ ఫిబ్రవరి వరకు ఈ పథకం కింద రూ.21,000 కోట్ల పెట్టుబడి

ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం వచ్చాయి. వీటిలో రూ.6000 విలువైన ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.

దీనికి తోడు, దేశంలో వ్యాపారాన్ని సజావుగా చేయడానికి భౌతికపరమైన మౌలిక సౌకర్యాల కల్పనలో ఉద్దీపన సాధించడానికి ప్రభుత్వం మరింత దృష్టి సారించింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనుసంధానతపై దృష్టి పెడుతూ మౌలిక సౌకర్యాల కల్పకు ప్రభుత్వం అమిత ప్రాధాన్యత ఇస్తోంది. దాని ఫలితంగా, ప్రాజెక్టులకు సకాలంలో పర్యావరణ అనుమతులు ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.

ఇక భావనాత్మక మార్పుల్లో భాగంగా ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో చేపట్టే ప్రాజెక్టుల్లో మరింత బాధ్యత తీసుకోవడం జరిగింది. ఎందుకంటే కొన్ని పీపీపీ ప్రాజెక్టులు మధ్యలో ఆగిపోవడమో లేదంటే త్వరగా నిరుపయోగంగా మారిపోవడమో జరుగుతోంది. మారిన విధానపరమైన నేపథ్యంలో సంక్లిష్టమైన ఆచరణను ప్రయివేటు రంగం నెత్తికి ఎత్తుకోలేకపోవడంతో ప్రభుత్వమే రంగంలోకి దిగుతోంది. 2014 డిసెంబర్ చివరి నాటికి ఆగిపోయిన ప్రాజెక్టుల విలువ రూ.8.8 ట్రిలియన్లుగా, అంటే జీడీపీలో దీని వాటా ఏడు శాతంగా ఉన్నట్లు ఆర్థిక సర్వేలో వెల్లడైంది.

ఇక మధ్యంతర బడ్జెట్‌లో మౌలిక రంగానికి ప్రభుత్వం చేసిన కేటాయింపులను 8.6 శాతానికి పెంచడంతో 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,66,756 కోట్లు కేటాయింపు రూ.1,18,134 కోట్లకి పెరిగింది. ఈ ప్రాజెక్టుల్లో విద్యుత్, బొగ్గు, రోడ్లు, పౌర విమానయాన రంగం, ఓడరేవులు, రైల్వే సెక్టార్లు ఉన్నాయి. దీంతో 2014-15 బడ్జెట్‌లో మౌలిక రంగం (రోడ్లు, జాతీయ రహదారులను ఎన్‌హెచ్‌ఏఐ ద్వారా, ఓడల నిర్మాణం, పునరుద్ధరణ, చిన్న నగరాలు, విమానాశ్రయాలు)పై దృష్టి సారించి మౌలికసౌకర్యాల పెట్టుబడుల ట్రస్టుల (ఇన్విట్)ను పెట్టుబడుల ఉపకరణంగా తీర్చి దిద్దుతూ దీనికి పన్ను మినహాయింపులను కల్పిస్తూ, ఆ విధంగా మౌలక రంగానికి పెట్టుబడుల కొరతను పరిష్కరించే ప్రయత్నం చేసింది. 2014-15 మధ్యంతర బడ్జెట్‌లో జాతీయ రహదారుల అభివృద్ధికి ఏకంగా రూ 38,000 కోట్లను కేటాయించగా, ప్రధాన మంత్రి సడక్ కింద రహదారుల అభివృద్ధికి మరో రూ.14,389 కోట్లను కేటాయించింది. నగరాల మధ్య అనుసంధానత సాధిస్తూ, భారత దేశంలో అతి కీలకమైన 8,500 కిలోమీటర్ల అనుసంధాన జాతీయ రహదారుల నిర్మాణంలో నాణ్యత సాధించడానికి కృషి జరుగుతోంది. దీనికి తోడు రూ.7,060 కోట్లను పీపీపీ పద్ధతిలో చిన్న నగరాల అభివృద్ధికి, నూతన విమానాశ్రయాల నిర్మాణానికి కేటాయించడం జరిగింది. పదహారు నూతన ఓడరేవుల నిర్మాణానికి రూ.11,000 కోట్లు కేటాయించారు. అలహాబాద్ నుంచి హాల్దియని కలిపే గంగానదిపై జల్ మార్గ్ వికాస్ ఏర్పాటుకు రూ. 4,200 కోట్లు కేటాయించారు. ఇక పీపీపీ పద్ధతిలో 15000 కి.మీ. పొడువునా గ్యాస్‌పైప్ లైన్ నిర్మాణం, సోలార్ ప్రాజెక్టులకు రూ.500 కోట్లు, ఢిల్లీ మెట్రో వంటి పీపీపీ లాంటి మెట్రో రైళ్లను ఇతర నగారాల్లో అభివృద్ధి చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకి నాబార్డుకి రూ.5,000 కోట్ల కేటాయింపు వంటివి బడ్జెట్‌లో కీలకాంశాలు. దీనికి తోడు, దీర్ఘకాలిక బాండ్లను జారీ చేయడానికి వెసులుబాటు కల్పించడంతో పాటు వాటిని నగదు రూపంలోకి మార్చుకోవడంపై గతంలో ఉన్న నిబంధనలను సరళీకరించడంతో ఆర్థిక సంస్థలు మౌలిక రంగానికి రుణ సదుపాయం కల్పించగలుగుతాయి. ఈ నడుస్తున్న సంవత్సరంలో 2015%తత%16 బడ్జెట్‌లో, మౌలిక సౌకర్యాల కల్పన కోసం వ్యయం చేయడానికి రూ.70,000 కోట్లను పెంచింది. జాతీయ పెట్టుబడి, మౌలిక సౌకర్యాల కల్పన నిధిని, మౌలిక సౌకర్యాల బాండ్లను ఏర్పాటు చేయడంతో పాటు, మౌలిక రంగ ప్రాజెక్టులకు నిధుల లేమిని తొలగించడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఇక బడ్జెట్‌లో గుర్తించాల్సిన ముఖ్యమైన అంశం ఏంటంటే, కేటాయింపులు, విధానపరంగా మౌలిక సౌకర్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ఈ మొత్తం చర్యల ఫలితంగా పోటీ తత్వం పెరిగి పెట్టుబడులను ఆకర్షించడం సాధ్యమవుతుంది.

సూక్ష్మ, చిన్నతరహా, మధ్య తరహా పరిశ్రమలు భారత తయారీ రంగానికి వెన్నుముక లాంటివి. ఈ చిన్న తరహా పరిశ్రమలు మొత్తం దేశ తయారీ రంగ ఉత్పాదకతలో 40 శాతం, ఎగుమతుల్లో 40 శాతం ఆక్రమిస్తున్నాయి. ఇకపోతే తయారీ రంగ ఉపాధిలో కూడా వీటి వాటా అధికంగానే ఉంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో కేవలం పది వంతకి మాత్రమే సంస్థాగత రుణ సదుపాయం అందుతోంది. దీంతో ఈ రంగానికి రుణాలను అందించే బాధ్యతను మార్కెట్‌లోని వివిధ ఆర్థిక సంస్థలు చేపట్టాల్సి ఉంటుంది. ఎందుకంటే ఈ కర్తవ్యాన్ని ఆర్బీఐ నిబంధనల కారణంగా బ్యాంకింగ్ రంగం పూర్తి చేయలేదు. దీని కోసం "మైక్రో ఫైనాన్స్ యూనిట్ డెవలప్‌మెంట్ రీఫైనాన్స్ (ఎమ్‌యూడిఆర్ఏ) బ్యాంకును ఏర్పాటు చేసిన సూక్ష్మ రుణాలను తిరిగి జారీ చేయడం ద్వారా దేశంలోని మైక్రో ఫైనాన్స్ పరిశ్రమకి కూడా కొత్త జవసత్వాలు వస్తాయి. ఆర్థికంగా బలంగా ఉంటుంది. దీని కోసం తొలిగి రూ.20,000 కోట్ల నిధితో క్రెడిట్ గ్యారెంటీ కార్పస్ కింద రూ.3000 కోట్లతో ముద్రా బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

దీనికి తోడుగా, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి, ప్రత్యేకించి రక్షణ శాఖ వంటి రంగాల్లో మేక్ ఇండియా నినాదాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ఎస్‌ఈజెడ్‌లు)ను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. 2015-16 బడ్జెట్‌లో ఆర్థిక మండళ్ల పునరుద్ధరణకి తీసుకున్న చర్యల్లో భాగంగా పాతిక కోట్లు పెట్టుబడి పెట్టిన తయారీ రంగ పరిశ్రమలకు ప్లాంటు, మిషనరీపై మూడేళ్ల పాటు పదిహేను శాతం అలవెన్స్ ఇవ్వడం, వంద

జిల్లాల్లో మహిళ పారిశ్రామిక వేత్తల కోసం ప్రత్యేకమైన ఎస్ఈజెడ్‌లను ప్రకటించడం తదితరాలున్నాయి.

భారతీయ యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పనను మెరుగు పరచడానికి, నైపుణ్య భారతాన్ని సృష్టించడానికి ప్రభుత్వం రూపొందించిన ఎజెండా సుస్పష్టంగా ఉంది. ఇందు కోసం ఉన్నత విద్యా సంస్థలను ఏర్పాటు చేయడంలో భాగంగా దేశవ్యాప్తంగా అయిదు ఐఐటీలు, అయిదు ఐఐఎమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. రెండు, మూడు పారిశ్రామిక స్థాయీ నగరాలను అభివృద్ధి చేయడం ద్వారా ఉద్యోగ కల్పన, తయారీ రంగ అభివృద్ధిని సంకల్పించింది. దీనికి తోడు, నూతన వ్యాపారాలు మొదలు పెట్టడానికి ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహాలు, మద్దతు కోసం రూ. 10,000 కోట్ల నిధిని, గ్రామ ప్రాంత ప్రజల కోసం గ్రామీణ పరిశ్రమల వృద్ధికి రూ.100 కోట్లు, షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తల కోసం రూ.200 కోట్లు, రూ. 100 కోట్ల రూపాయలను యువ నాయకత్వ కార్యక్రమానికి కేటాయించింది.

బీమా రంగం, రక్షణ శాఖల్లో ఎఫ్‌డీఐ పరిమితిని 49 శాతానికి పెంచుతూ, దాదాపుగా గత పన్నులను రద్దు చేస్తూ చర్యలను తీసుకుంది. ఈ కామర్స్, బీమా రంగం, రక్షణ, ఆరోగ్య బీమా రంగాల్లో కూడా ఎఫ్‌డీఐ పరిమితిని పెంచడంతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే సంస్కరణలను వేగవంతం చేయడం ద్వారా ఉద్యోగ కల్పనకు పునాది అయిన తయారీ రంగానికి జవసత్వాలను కల్పించ పూనుకుంది. రక్షణ శాఖలో, వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే రక్షణ మంత్రిత్వశాఖతో సంప్రదింపులు జరుపుతోంది. ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి అభిప్రాయల సేకరణకు ఒక మంత్రివర్గ పత్రాన్ని పంపిణీ చేయడం కూడా జరిగింది. సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిని వేగవంతం చేయడానికి 49 శాతం, 74 శాతం, వందశాతం ఎఫ్‌డీఐలను రక్షణ విభాగంలో పెంచడానికి తీసుకున్న చర్యలను స్వాగతించదగ్గవే!. సాంకేతిక మార్పిడి లేని చోట 49 శాతం, సాంకేతిక మార్పిడికి అవకాశం ఉన్న చోట 79 శాతం ఎఫ్‌డీఐలకు అనుమతించాలనే ప్రతిపాదనలకు తోడు అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొచ్చే చోట విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎలాంటి పరిమితి ఉండరాదనే ప్రతిపాదనలు ఉన్నాయి. భారతీయ రక్షణశాఖకి సంబంధించిన దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి అవసరమైన అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ద్వారా సమకూర్చుకోవడం ద్వారా జాయింట్ వెంచర్లను ఏర్పాటు చేసి.. దేశంలో నూతన ఉద్యోగాలను సృష్టించడం సాధ్యం అవుతుంది.

**ద్రవ్య వికేంద్రీకరణ మరియు సహకార ఫెడరలిజమ్**

సహకారం, పోటీ తత్వం ఉన్న ఫెడరలిజాన్ని ప్రోత్సహించాలని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన తరుణంలో 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అందివచ్చాయి. 14వ ఆర్థిక సంఘం సిఫార్సులను ప్రస్తుతం ప్రభుత్వం ఆమోదించడం ద్వారా దేశంలో ద్రవ్య ఫెడరలిజం యుగానికి తెర తీసింది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఉన్న పన్నుల ద్వారా సమకూరిన ఆదాయం నిల్వల్లో రాష్ట్రాలకు నిర్నిబంధంగా అందే వాటాను 32 నుంచి 42 శాతానికి పెంచింది. స్థానిక సంస్థలకు అందించే గ్రాంట్లు, పదకొండు రాష్ట్రాల ఆదాయ లోటును భర్తీ చేయడానికి ఇచ్చే గ్రాండ్ ఇన్ ఎయిడ్, బొగ్గు వేలం ద్వారా సమకూరే ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వడంతో రాష్ట్రాలకు కేంద్రం నుంచి సమకూరే నిధులు భారీగా పెరిగాయి. ఇది కేంద్ర ప్రభుత్వ ద్రవ్య సామర్థ్యాన్ని తగ్గిస్తూ, రాష్ట్రాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడాన్ని పరిమితం చేస్తుంది. ఉమ్మడి ఆదాయంలో భారీగా పెరిగిన ద్రవ్య వాటాతో రాష్ట్రాలు తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కార్యక్రమాలు, పథకాలు రూపొందించుకోవడానికి వీలవుతుంది. అయితే, అయితే వివిధ రాష్ట్రాల మధ్య పరిపాలనా యంత్రాంగం నాణ్యత, సామర్థ్యం దృష్ట్యా ఈ నిధులను సక్రమంగా, నాణ్యంగా వినియోగించడంలో లోటుపాట్లు ఉంటాయనే భయం ఎప్పుడూ ఉండనే ఉంది. అందువలన రాష్ట్రాలకు అందచేసే పన్ను, ఇతరేతర ఆదాయ వ్యయానికి విధించే అభివృద్ధి కార్యకలాపాల షరతుల కారణంగా ఆ నిధుల దుర్వినియోగం తగ్గుతుంది.

2014-15 సంవత్సరంలో కూడా రాష్ట్రాలకు ద్రవ్య వినిమయ స్వేచ్చను అందించడానికి చట్టాల్లో అనేక మార్పులు, సవరణలు చేయడం జరిగింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో కూడా మొత్తం ప్రణాళికా వ్యయం రూ.4,75,532 కోట్ల నుంచి భారీగా అంటే రూ.1,19,039 కోట్లను కేటాయించడం జరిగింది. 2014-15 బడ్జెట్‌లో మొత్తం ప్రణాళికా వ్యయం రూ.5,75,000 కోట్ల నుంచి సగానికి పైగా అంటే రూ.3,38,408 కోట్లను కేటాయించారు. అంటే జీడీపీలో దాదాపు 1.6 శాతం ఆర్థిక వనరులను కేంద్రం నుంచి రాష్ట్రాలకు తరలించడం జరిగింది. సహకార, పోటీతత్వంతో కూడుకున్న ఫెడరలిజం ఏర్పాటుకు అంకితమైన కేంద్ర ప్రభుత్వం దానికి నిదర్శనంగా కార్మిక, భూమి వంటి అనేక రంగాల్లోని చట్టాలను సవరించి, అమలు చేసే అధికారాన్ని రాష్ట్రాలకే బదిలీ చేసింది. సరి అయిన సంస్థలు, దృక్కోణంతో సుపరిపాలన ఉన్న రాష్ట్రాలు ఈ పెరిగిన కేంద్ర నిధుల నుంచి చక్కటి ప్రయోజనాలను పొందే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే, మొదటి ఏడాదిలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానం సంస్కరణలను, మౌలిక సౌకర్యాల కల్పన, ఉపాధి కల్పన కోసం, జీవన ప్రమాణాల మెరుగు కోసం తయారీ రంగంలో పెట్టుబడులను పెంచడానికి వీలుగా వాణిజ్యాన్ని సజావుగా చేసుకోవడంపై దృష్టి సారించింది. అయితే ఈ విధానాల అమలు నుంచి వచ్చే ఫలితాలను అంచనా వేయడం ఇప్పుడే తొందరపాటు చర్యగా భావించినా భారతదేశ ఆర్థిక భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. ■

# అభివృద్ధి పథంలో విద్యుత్ రంగం

భారతదేశం విద్యుత్‌రంగంలో సుదీర్ఘ ప్రయాణం కొనసాగించింది. స్వతంత్రం వచ్చే నాటికి 1947లో కేవలం 1362 మెగావాట్లు మాత్రమే ఉన్న విద్యుత్ ఉత్పత్తి నుంచి నేడు 2,61,000వేల మెగావాట్ల సామర్థ్యానికి చేరుకుంది. ఇందులో 60శాతం ఉత్పత్తి బొగ్గు, ఇతర వాయులు మండించడంతో థర్మల్ ఆధారంగా కొనసాగుతోంది. సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి అవసరం ఎంతైనా ఉంది. జలవిద్యుత్‌లో 70 శాతం సామర్థ్యం అంటే 1,48,000 మెగావాట్లు ఇంకా నిరూపయోగంగా ఉంది. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో 50వేల మెగావాట్ల సామర్థ్యం ఉన్నప్పటికి వినియోగంలోనికి రాలేదు. అణువిద్యుత్‌కు మంచి అవకాశాలున్నటికీ పర్యావరణ సమస్యలు అడ్డంకిగా ఉన్నాయి. ఏలాగోలా భారతదేశం ఆరువేల మెగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి చేయగలుగుతోంది. ఇది 2032నాటికి 63వేల మెగావాట్లకు చేరుకోగలదని ఆశిస్తున్నారు. అమెరికాతో పౌర అణు ఒప్పందం జరగడంతో 2009 నుంచి వెయ్యి మెగావాట్లకు పైబడిన అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు జరుగుతోంది. సౌర, పవన విద్యుత్‌లలో జరుగుతున్న నవకల్పనలు ఎన్నో కొత్త అవకాశాలు తీసుకువస్తున్నాయి. దేశంలో గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు రాజస్థాన్‌లలో కలుపుకుని 25వేల మెగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. 1.5 లక్షల మెగావాట్లు పవన విద్యుత్ ఉత్పత్తి చేయగలిగే సామర్థ్యం మనకు ఉంది. 3 లక్షల మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యం ఉన్నప్పటికి కేవలం 3,800 మె.వా.మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాము. సౌర విద్యుత్ ఉత్పత్తి ఖర్చు తగ్గుముఖం పడుతుండడంతో మోదీ ప్రభుత్వం 2022 నాటికి లక్ష మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించింది. ఇదే గత యూపిఏ ప్రభుత్వం 20 వేల మెగావాట్ల లక్ష్యం నిర్ణయించింది. తమిళనాడు, హర్యానా, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్ మరియు రాజస్థాన్‌లలో ఇంటికప్పుపై ఏర్పాటు చేసే సౌరఫలకాల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను సాధారణ మీటర్లలో అనుసంధానించే ప్రక్రియ ఊపందుకుంది. దీని ద్వారా బ్యాటరీల అవసర లేకపోవడంతో 20శాతం ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది.

భారతదేశంలో విద్యుత్ ఉత్పత్తి 1990 నుంచి వేగవంతమైనప్పటికీ ఇంకా విద్యుత్ లేమితో సతమతమయ్యే రాజ్యాల్లోనే ఇది ఉంది. దీన్ని అధిగమించడానికి ఎన్‌డిఏ ప్రభుత్వం గత ఏడాదిలో అనేక చర్యలు చేపట్టింది. ప్రపంచంలో 1.4 బిలియన్ మంది ప్రజలు ఇంకా విద్యుత్‌కు చేరువవ్వలేదు. ఇందులో మనదేశంలో 300 మిలియన్ మందికి ఇంకా విద్యుత్ చేరలేదు. అంతర్జాతీయ విద్యుత్ ఏజెన్సీ ప్రకారం భారతదేశం 2050 నాటికి 600 నుంచి 1200 గిగావాట్ల విద్యుత్ సామర్థ్యం సాధించాల్సి ఉందని అంచనా వేసింది. 2005 మొత్తం ఐరోపా యూనియన్ సామర్థ్యం 740 గిగావాట్లు. అంటే దీని ప్రకారం భారతదేశం మరింత విద్యుత్ సామర్థ్యం సాధించాల్సి ఉంది. ఇంధనాలు వినియోగించడంలో పర్యావరణ సమస్యలుండడంతో భారతదేశం సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తోంది. దేశంలో 800 మిలియన్ల మంది సంప్రదాయ వంట చెరుకైనటువంటి కర్రలు, వ్యవసాయ వ్యర్థాలు, పిడకలు వంటివి వినియోగిస్తున్నారు. వీటిలో శక్తి చాలా తక్కువగా ఉండగా పెద్ద మొత్తంలో కాలుష్యకారకాలు వెదజల్లుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం భారతదేశంలో పొయ్యిల్లో పిడకలు మండించడం

**కె.ఆర్.సుధామన్,** సీనియర్ జర్నలిస్ట్

కారణంగా 3 నుంచి 4 లక్షల మంది ఇంటిలో వెలువడే కాలుష్యం, కార్బన్‌మోనాక్సయిడ్ ద్వారా మృతి చెందుతున్నారని వెల్లడించింది. పెరిగే విద్యుత్ ఉత్పత్తి సంప్రదాయంగా వస్తున్న ఈ దురవస్థను దూరం చేయగలదు. అలాగే వీటి కారణంగా వచ్చే కాలుష్యాన్ని నివారించగలము. అలాగే పర్యావరణ సమస్యలు, నీటి కాలుష్యంలను తీర్చడానికి విద్యుత్ సరఫరా మెరుగుపర్చడం తప్పనిసరి. వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థతో ఎగుమతులు పెరుగుతున్నాయి, అలాగే మౌలిక సదుపాయాలు, కుంటుంబ ఆదాయాలు పెరుగుతున్నాయి. వీటి ఆవసరాలు తీర్చడానికి విద్యుత్ మరింత విద్యుత్ అవశ్యకత ఎంతైనా ఉంది.

మోదీ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో నిరంతరం విద్యుత్ అందజేసేలా విద్యుత్‌రంగాన్ని ప్రోత్సహిస్తోంది. ఇది విద్యుత్ చౌర్యం అరికట్టడం, థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గును అందజేయడం, సరఫరాలో నష్టాలు, సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి పెట్టుబడుల సమకూర్పు తదితర చర్యలతో సాధ్యం చేయడానికి కృషి జరుగుతోంది. ఈ చర్యల వల్ల ఇప్పటికే 15.8 శాతం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి పెరిగి, దేశంలో 60శాతం విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. ప్రభుత్వం 50శాతం ఉత్పత్తిని పెంచే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ ఉత్పత్తికి 1.1 లక్షల కోట్ల రూపాయల గ్రాంటులను అందజేస్తోంది. అలాగే బొగ్గు ఉత్పత్తి కూడా రెండింతలు చేసి 2020 నాటికి 100 కోట్ల టన్నుల లక్ష్యం నిర్దేశించింది. ఇటీవలి బొగ్గు వేలం ఈ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయాన్ని సమూపార్జించింది. ఇందులో సింహభాగం మైనింగ్ చేపడుతున్న రాష్ట్రాలకు ఇవ్వడం ద్వారా వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధి కూడా జరుగుతోంది.

ప్రభుత్వం 2022 నాటికి లక్ష మెగావాట్ల సౌర విద్యుత్, 60 వేల మెగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పురోభివృద్ధి సాధిస్తోంది. ఈ రంగాల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న జల విద్యుత్ కేంద్రాలను తిరిగి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు, సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు 65.8శాతం పెంచింది. సంప్రదాయేతర విద్యుత్ అయిన సౌర, పవన విద్యుత్‌కు నూతన ఎనర్జీపాలసీ తీసుకువచ్చింది. విద్యుత్ భద్రతను కల్పించడంతో పాటు ఎన్డీయే ప్రభుత్వం ఐదు బిలియన్ డాలర్లతో హరిత విద్యుత్ ప్రోత్సాహానికి ఐదు ప్రణాళికలను తీసుకువచ్చింది. నూతన మరియు సంప్రదాయేతర ఇందన వనరుల మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఇ) రాష్ట్రాల యాజమాన్యంలో ఉన్న పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పిఎఫ్‌సి), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఇసి), భారతీయ సంప్రదాయేతర ఇందన వనరుల అభివృద్ధి సంస్థ(ఐరెడా), ఐఎఫ్‌సిఐ, ఎస్‌బిఐ క్యాపిటల్, మరియు ఐసిఐసిఐ బ్యాంకులకు 25 మిలియన్ల డాలర్లతో కార్పరస్ ఫండ్ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ హరిత విద్యుత్ చర్యలు అమెరికా, చైనాల అవగాహన ఒడంబడికల మీద అధారపడి దృష్టి కేంద్రీకరించాయి. ఇప్పటికే అమెరికా 26–28శాతం ఉద్గారాలను తగ్గించుకోగా, చైనా 2030 నాటికి ఉద్గారాలను తగ్గించుకోవడానికి కృతనిశ్చయంతో ఉంది.

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో స్థానిక ఉత్పత్తిదారులకు ప్రయోజనం చేకూరుతోంది. ఇప్పటికే ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్, పవర్ గ్రిడ్ లాంటి దేశీయ కంపెనీలు రూ. లక్ష కోట్ల ఆర్డర్లు విద్యుత్ రంగంలో కేటాయించాయి. దీని ద్వారా స్థానిక ఉత్పత్తిదారులకు ప్రయోజనం చేకూరి నరేంద్ర మోదీ "మేక్ ఇన్ ఇండియా" స్వప్నం సాకారమవుతోంది. ప్రభుత్వ సంస్థలు వెయ్యి మెగా వాట్ల ఉత్పత్తి చేసే సౌర విద్యుత్ ప్రాజెక్టులను స్థానికంగా లభ్యమయ్యే పరికరాలతో ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నాయి. రక్షణ రంగ సంస్థలు కూడా 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు కొనుగోలు చేయనున్నాయి. ప్రభుత్వం పదిశాతం విద్యుత్ ఆదా చేయడానికి చర్యలు చేపట్టింది. దీని ద్వారా 10 వేల కోట్ల యూనిట్ల విద్యుత్ ఆదా అయ్యి, 11 కోట్ల ప్రజలకు ప్రయోజనంతో పాటు రూ.40 వేల కోట్లు ఆదా అవ్వనున్నాయి. సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా ప్రభుత్వం దిగుమతి వ్యయాన్ని తగ్గించుకోవడానికి యత్నిస్తోంది. భారతదేశం ఇంధన దిగుమతి బిల్లు 150 బిలియన్ డాలర్లు ఉంది. ఇది 2030 నాటికి 300 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది. భారతదేశం తన అవసరాలకు 80శాతం ముడిచమురు, 18శాతం సహజవాయువు దిగుమతి చేసుకుంటోంది. ఏప్రిల్,2014 నాటికి 168.4 గిగా వాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేయగలిగాం. అలాగే 40.5 గి.వా.జల విద్యుత్, 31.7 గి.వా. సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి చేశారు. దేశం పవన విద్యుత్ రంగం రూ.20వేల కోట్ల (3.16 బిలియన్ డాలర్లు) పెట్టుబడులను ఆకర్షించగలదు. ఇక్కడ 3వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి వివిధ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. సుమారు 293 కంపెనీలు 266 గి.వా. సౌర, పవన, మిని జల విద్యుత్ కేంద్రాలను రానున్న ఐదేళ్లలో ఏర్పాటు చేయనున్నాయి. దీనికి 310–350 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ రంగం ఏప్రిల్2000 నుంచి ఫిబ్రవరి 2015 నాటికి 9548.82 మిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడులను ఆకర్షించింది. భారత విద్యుత్ రంగం రానున్న ఐదేళ్లలో రూ.15 ట్రిలియన్లు(237.35 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు తీసుకు

రానుందని, ఇది విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, పరికరాల్లో వ్యయం చేయనుందని కేంద్ర బొగ్గు, విద్యుత్ మరియు సంప్రదాయేతర విద్యుత్ శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. 2019నాటికి రెండు ట్రిలియన్ యూనిట్ల తక్షణ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది. అంటే పరిశ్రమలు, గృహాలు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడానికి ప్రస్తుత ఉత్పత్తిని రెట్టింపు చేయడం. సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు 2.4 హెక్టార్లు(6 ఎకరాల) స్థలం మాత్రమే సరిపోతుంది. 1.33 మిలియన్ మెగావాట్ల సామర్థ్యంతో దేశంలో సౌర విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయవచ్చు. అంటే దేశ భూభాగం ఒకశాతం(32000 చ.కి.)లో ఇది సాధ్యం. దేశంలో సౌర విద్యుత్ కేంద్రాలకు సరిపడినంత భూభాగం ఖాళీగా ఉంది. దేశంలో 8 శాతం భూభాగం ఎటువంటి వనాలు గాని లేకుండా నిరూపయోగంగా ఉంది. ఇక్కడ సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే 2000 బిలియన్ కిలోవాట్/హవర్ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఈ సౌర విద్యుత్ కేంద్రాలు ఎటువంటి ముడి సరుకును కోరకుండా విద్యుత్‌ను నిరంతరం ఉత్పత్తి చేస్తాయి. దీని ద్వారా జీవ ఇంధనాలు( చమురు, అణువిద్యుత్, బొగ్గు, సహాజవాయువు)ల వినియోగాన్ని తగ్గించవచ్చు. సౌర విద్యుత్ ఉత్పత్తితో అమెరికా, జపాన్ స్థాయిలో వ్యక్తిగత విద్యుత్ వినియోగం వృద్ధి సాధించవచ్చు. దేశంలో సౌర విద్యుత్ కేంద్రాలకు భూకేటాయింపు సవాలుగా ఉంది.కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఈ సమస్యను నవకల్పనలతో అధిగమిస్తున్నాయి. ఉదాహారణకు నీటిపారుదల కాలువాలపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేయడం ద్వారా నీరు అవిరి కాకుండా నష్టం లేకుండా చేయవచ్చు. గుజరాత్ ప్రభుత్వం 19 వేల కిలోమీటర్ల నర్మదానదీ నీటిపారుదల కాలువాలపై సౌర విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచింది. ఇది దేశంలోనే ప్రప్రథమ ప్రాజెక్టు. ఇది పర్యావరణపరంగా కూడా లాభదాయం. సౌర విద్యుత్ వినియోగం వల్ల 2050 నాటికి ఆరు బిలియన్ టన్నుల ఉద్గారాలను నిలువరించ గలము. ఇది ప్రస్తుతం అమెరికా వెలువరిస్తున్న కార్బన్‌డైయాక్సైడ్ కంటె రెట్టింపు పరిమాణం. అలాగే ప్రపంచంలోని వాహనాలు వెలువరిస్తున్న ఉద్గారాలతో సమానం. దేశంలో సూర్యరశ్మి అన్ని ప్రాంతాల్లో పుష్కలంగా లభిస్తోంది. 2050 నాటికి మనదేశం సిఓ2 ఉద్గారాలను తగ్గించుకోగలదు. ఇంటిపై కప్పులపై సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటు ద్వారా రానున్న ఐదేళ్ల నుంచి ఏడేళ్లలో 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. జర్మన్ డెవెలప్‌మెంట్ బ్యాంక్, కెఎఫ్‌డబ్ల్యూ ఇప్పటికే రాజస్థాన్, తమిళనాడుల్లో గ్రీన్ క్యారిడార్ ఏర్పాటు ఒక బిలియన్ యూరోల ఆర్థిక సహాయం అందజేశాయి. ఇవి ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు మరో బిలియన్ యూరోల మద్దతు ఇవ్వనున్నాయి. ఒక్క ఢిల్లీలోనే 2వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఇంటి కప్పులపై కేంద్రాల ఏర్పాటు ద్వారా సాధించవచ్చు. ఇది నగరం వినియోగిస్తున్న 60వేల మె.గా.వాట్లలో మూడోవంతు.అలాగే అన్ని నగరాల్లో గృహయాజమానులు ఇంటి పై కప్పుపై విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లును తగ్గించుకోవచ్చు. సౌర ఫలకాల ఏర్పాటు ద్వారా విద్యుత్ బిల్లు తగ్గడమేకాకుండా, ఇవి 20 ఏళ్ల పాటు నిరంతరాయంగా పని చేస్తాయి. దీంతో పెట్టుబడి 4 నుంచి 5 ఏళ్లలో తిరిగి వస్తుంది.

భారత సంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(ఐరెడా) ప్రభుత్వ సౌర విద్యుత్ కార్యక్రమాలను చేయూత నివ్వడానికి రూ.2వేల కోట్ల పన్ను రహిత బాండ్లు విడుదల చేయనుంది. దీని ద్వారా ఇంటిపై కప్పులో సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకారం అందించే యోచన చేస్తుంది. ప్రభుత్వం ఐదేళ్లలో 500 మె.గా.వాట్ల సామర్థ్యం గల 25 సోలార్ పార్కులు ఏర్పాటు చేస్తోంది. దీనికై ప్రభుత్వం రూ.4050 కోట్లు కేటాయించింది. ఈ పార్కులు పెట్టుబడిదారులను ఆకర్షిస్తాయి. ఈ పార్కులు చిన్న మదుపరుల సమస్యలను తీర్చగలవు. సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటు నైపుణ్యాభివృద్ధి కూడా ముఖ్య భూమిక పోషించనుంది. జల, థర్మల్ విద్యుత్ రంగాల్లో శిక్షితులు మనకు ఉన్నారు. అయితే సౌర విద్యుత్ రంగంలో పెద్ద సంఖ్యలో శిక్షితుల అవసరం ఉంది. చిన్న చిన్న ప్లాంట్‌ల ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి జరగడం, మారుమూల ప్రాంతాల్లోని గృహాలపై కూడా సౌర విద్యుత్ కేంద్రా ఏర్పాటు వల్ల పెద్ద సంఖ్యలో పనివారి అవశ్యకత ఏర్పడనుంది. దీనికై నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించనున్నారు. పీయూష్‌గోయల్ ప్రకారం సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యయం 25-30 శాతం తగ్గడంతోపాటు విద్యుత్ యూనిట్ ధర ప్రస్తుతంఉన్న రూ.6-7 నుంచి రూ.4.5లకి తగ్గగలదని ఆశా భావం. ప్రభుత్వం ప్రైస్ వాటర్ హౌస్ కూపర్ సంస్థను సౌర విద్యుత్‌పై ప్రణాళికను తయారు చేయడానికి నియమించింది. ప్రభుత్వ విద్యుత్ ప్రణాళిక దేశ ప్రజలకు విద్యుత్ భద్రతను అందజేయగలదు. భారతీయ వృద్ధి 8-9 శాతం రానున్న దశాబ్దాంలో సాధించగలదని ఆశిస్తున్న తరుణంలో పెద్ద మొత్తంలో విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడనుంది. ప్రభుత్వం పర్‌క్యాపిటా వినియోగంపై దృష్టిసారించి విద్యుత్‌రంగం అవసరాలను తీర్చవలసి ఉంది. ప్రభుత్వం థర్మల్, గ్యాస్, జల, అణు, పవన, సౌర, బయోగ్యాస్ విద్యుత్ ఉత్పత్తిపై సమదృష్టి కేంద్రీకరించి అభివృద్ధి పథంవైపు కొనసాగుతోంది. భారతదేశం పెద్ద మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి చేసి చైనాకు గట్టిపోటీ ఇవ్వాల్సి ఉంది. దేశంలో పెద్ద సంఖ్యలో వినియోగమవుతున్న డిజెల్ జనరేటర్ల వినియోగాన్ని తగ్గించి విదేశీ మారకాన్ని ఆదా చేయాల్సి ఉంది. దీనికై తేలికైన లిథియం బ్యాటరీలతో నడిచే సౌర విద్యుత్ కేంద్రాలు ప్రత్యామ్నాయాలు కాగలవు. ■

# దర్పణం

## బ్రిక్స్ బ్యాంక్ అధిపతి కామత్



ప్రముఖ బ్యాంకర్ కే. వి. కామత్ ను బ్రిక్స్ బ్యాంక్ అధిపతిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి నియమించారు. ఇంతకు ముందు ఆయన ఇన్ఫోసిస్ కంపెనీకి, ఐసిఐసిఐ బ్యాంక్ కు కార్యనిర్వాహణేతర డైరెక్టర్ గా పదవీ బాధ్యతలను నిర్వహించారు. ఆయన నేతృత్వంలోనే ఐసిఐసిఐ బ్యాంక్ దేశంలో రెండవ అతి పెద్ద బ్యాంక్ గా అవతరించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న మూడవతరం దేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా,చైనా, దక్షిణ ఆఫ్రికాల కూటమి బ్రిక్స్ గత సంవత్సరం అభివృద్ధిచెందుతున్న దేశాలలో ఖాయిలాపడుతున్న పరిశ్రమలకు చేయూతనివ్వడానికి ఒక ఆర్ధిక సంస్థను "బ్రిక్స్ అభివృద్ధి బ్యాంక్" పేరిట ప్రారంభించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ సమావేశంలో బ్యాంక్ మొదటి ఛైర్మన్ గా భారతీయుని నియమించాలని నిర్ణయించారు. ఐదు సంవత్సరాల కాలపరిమితితో ఉండే ఈ పదవిలో తరువాత వరుసగా, బ్రెజిల్, దక్షిణ ఆఫ్రికాలకు చెందిన వ్యక్తులు నియమితులవుతారు. ప్రధానమంత్రి మోడి ప్రతిపాదించిన వంద బిలియన్ డాలర్ల నగదు మూలధనంతో ఉండే ఈ బ్యాంక్ కు మనదేశ ప్రతినిధి మాత్రం ఆరు సంవత్సరాలు పదవిని నిర్వహిస్తారు. షాంఘై లోని ఈ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో కామత్, త్వరలో తన పదవీ బాధ్యతలను చేపడతారు.

## మధ్యప్రదేశ్ వితరణ



మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమ్ల దాడుల బాధితులకూ, మానభంగానికి గురయిన మహిళలకూ రాష్ట్రంలోని అన్నీ ఆసుపత్రుల లోనూ, (ప్రైవేట్ వాటితో సహా) ఉచిత, సంపూర్ణ వైద్య సహాయం అందించాలని ఉత్తర్వులు జారీచేసింది. ఇటీవలి సుప్రీం కోర్ట్ ఆదేశాలకు అనుగుణంగా అమలు అయ్యే ఈ ఆదేశాల సత్ఫలితాలకు, అన్నీ ఆసుపత్రులలోనూ తగిన సౌకర్యాలు, వైద్యుల అందుబాటు ఉండేలా రాష్ట్ర ప్రధాన వైద్యాధికారి తగిన చర్యలను తీసుకుంటారు.

## రాకెట్ వేగంతో అభివృద్ధి రేటు




మన స్థూల దేశీయోత్పత్తి 2017 నాటికి ఎనిమిది శాతానికి పైగా ఉండవచ్చుని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. చమురు ధరలలో అనుకూల వాతావరణమూ, వ్యవస్థాపనా సౌకర్యాలు వేగంగా వృద్ధిచెందడమూ దీనికి కారణాలని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రస్తుత సంవత్సరానికి మన జిడిపి 7.5 శాతం ఉండగలదని అంచనావేసింది. ఇదే కాలానికి చైనా అభివృద్ధి రతు 6.8 శాతంగానే ఉన్నది.

## అగ్ని క్షిపణి





ఒడిషా తీరంలో అగ్ని–3 క్షిపణిని కేంద్రం ఇటీవల విజయవంతంగా మరొక్కసారి పరీక్షించింది. 3000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని కూడా ఛేదించగల భూమి మీద నుండి ఆకాశంలోకి ప్రయోగించే ఈ క్షిపణి 1.5 టన్నుల అణు విస్ఫోటకాలను కూడా తీసుకువెళ్లగలదు. 17 మీటర్ల పొడవుతో 48 టన్నుల బరువు ఉండే ఈ క్షిపణి ఇప్పటికే భారత సైన్య అమ్ములపొదిలో ఉన్నది.

## ప్రభుత్వ ప్రకటనలపై సుప్రీం కోర్ట్ ఆంక్షలు



ఇకపై జారీ చేసే ప్రభుత్వ ప్రకటనలలో, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తుల ఫోటోలు మాత్రమే ఉండాలనీ, రాష్ట్రాల ముఖ్య మంత్రులతో సహా, మరే ఇతర నాయకుల ఫోటోలను పెట్టరాదనీ, సుప్రీం కోర్ట్ ఆంక్షలని విధించింది. అదే విధంగా రాజకీయ ప్రయోజనాలకోసం ఏ ప్రభుత్వమూ ప్రభుత్వ ఖజానా నుండి ప్రచార ప్రకటనల వంటి ఉనుత్పాదక వ్యయం చేయరాదని కూడా నిర్దేశించింది. ఈ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యుల ఒక సంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది.

## ఇరాన్‌తో ఒప్పందం



గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో నున్న ఇరాన్ రేవు పట్టణం 'చాబహార్' ను అభివృద్ధి చేయడానికి మనదేశం ఇరాన్తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నది. నిజానికి ఈ విషయంపై ఇరుదేశాలమధ్య 2003 లోనే ఒక ఒప్పందం కుదిరినప్పటికీ, ఇరాన్ అణు ఆయుధాల విషయంపై వివాదంలో నున్న అమెరికా ఈ విషయంలో తొందర పడవద్దని మనలను అడ్డుకుంటున్నది. అయితే ఇటీవల పాకిస్తాన్ భూభాగంలో ఉన్న గ్వాదర్ రేవు పట్టణాన్ని పాకిస్తాన్ చైనా కు దత్తత ఇవ్వడంతో దక్షిణ ఆసియా ప్రాంతంలో చైనా సైనిక ఆధిక్యతను అడ్డుకునేందుకు ప్రధాన మంత్రి పనుపున కేంద్ర ఉపరితల రవాణా

మంత్రి గడ్కారీ తెహ్రాన్ వెళ్ళి ఒక అవగాహనా పత్రం పై సంతకం చేశారు. దీని ప్రకారం మనదేశం రెండు బెర్తులను (టెర్మినళ్లను) ఇరాన్‌కు లీజుకు ఇస్తుంది. జూన్ 30 నాటికి ఇరాన్‌తో జరుగుతున్న అణు ఆయుధాల పై ఒప్పందం యూరోప్ దేశాలతో ఒక కొలిక్కి వస్తుందనే ఆశతో ఈ ఒప్పందం జరిగింది. రక్షణ విషయకంగా ఈ పోర్ట్ మన దేశానికి అత్యంత కీలకం. పాకిస్తాన్ భూభాగాన్ని తగలకుండానే, ఇరాన్, ఇతర మధ్య ఆసియా దేశాలకు వెళ్లడానికీ ఈ రేవు వీలు కల్పిస్తుంది. ఇక్కడ మన నౌకా దళాన్ని నియోగించి గ్వాదర్ రేవులో చైనా వారి మిలటరీ కదలికలనూ, పాకిస్తాన్ నౌకాదళ కదలిక లనూ క్షుణ్ణంగా పరిశీలించవచ్చు. అంతే కాదు, మనదేశం ఆఫ్ఘనిస్తాన్లో చేస్తున్న పునర్నిర్మాణ పనులకు పాకిస్తాన్ అడ్డుతగులు తున్నందున, ఇకపై పాకిస్తాన్ భూభాగాన్ని తగలకుండా, అఫ్ఘానిస్తాన్ లోని కాందహార్, హీరాత్, కాబుల్, మజారే షరీఫ్ వంటి ప్రాంతాలకు చేరవచ్చు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన



కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకాన్ని ప్రారంభించింది. 18–50 సంవత్సరాల మధ్య వయసు వారు ఎవరైనా ఒక పొదుపు ఖాతతో ఈ పథకంలో చేరవచ్చు. కావలసిందల్లా ఆ వ్యక్తికి ఏదైనా జాతీయం చేసిన బ్యాంక్ లో ఒక పొదుపు ఖాతా, ఆధార్ కార్డు అంతే! ఆయా బ్యాంకులు ఈ బీమా యోజనను నిర్వహించేందుకు దేశంలో గుర్తించిన బీమా సంస్థను దేనినైనా ఎంపికచేసుకోవచ్చు. ఏ ఏడాది కా ఏడాది రెన్యువల్ చేయించే విధానంలో ఈ బీమా పథకం ప్రీమియం సాలుకు రూ. 330/– లు (అందులో ఇన్సూరెన్స్ కంపెనీ కి ప్రీమియం రూ. 289/–, బ్యాంక్ కరస్పోండెంట్‌కు చెల్లించేది రూ. 30/–, బ్యాంక్ కు నిర్వహణా ఖర్చులకోసం మరో రూ. 11లు) ప్రతి సంవత్సరం ఆయా ఖాతాలనుండి బ్యాంకు చెల్లిస్తుంది. అయితే బ్యాంకు పొదుపు ఖాతాలో తగినంత నిల్వ లేకపోతే, బీమా పథకం రద్దు అవుతుంది. బీమా దారుడు ఏదైనా కారణం వల్ల అకాల మరణం చెందితే, వారసులకు రెండు లక్షల రూపాయలు చెల్లిస్తారు.

## ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన

ఈ పథకంలో పాలసీదారుడు ఏదైనా అనుకోని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాలు, చెయ్యి, కన్ను కోల్పోతే,రెండు లక్షల రూపాయల వరకూ పరిహారం అందచేస్తారు. ఒక కన్ను పోతే ఒక లక్ష రూపాయలు అందచేస్తారు. ఈ బీమా పాలసీకి ప్రీమియం కేవలం సంవత్సరానికి 12 రూపాయలు మాత్రమే! ఇది కూడా బ్యాంక్ పొదుపు ఖాతనుండి జమచేసుకుంటారు. ఈ పాలసీని కూడా ప్రతి సంవత్సరమూ నవీకరించవలసి ఉంటుంది. 18– 70 సంవత్సరాల మధ్య వయసు వారి దీనికి అర్హులు.

## అటల్ పెన్షన్ యోజన




అసంఘటిత రంగం లోని పేదలకు వృద్ధాప్యంలో ఒక ఆసరా కల్పించేందుకు కేంద్రం ''అటల్ పెన్షన్ యోజన'' పథకాన్ని ప్రారంభించింది. దేశంలోని కార్మికులలో దాదాపు 88 శాతం, అంటే 47.29 కోట్లమంది అసంఘటిత కార్మికులుగా జీవితాలు వెళ్ళబుచ్చుతున్నారు. వీరికి వృద్ధాప్యంలో తగిన ఆసరా కోసం జాతీయ పెన్షన్ నిధి నిర్వహణా సంస్థ ఆధ్వర్యంలో 18–40 సంవత్సరాల మధ్య వయసు వారు ప్రతి నెలా తాము పొదుపు చేసే మొత్తానికి ప్రభుత్వం సమాన మొత్తము జోడించి 60 సంవత్సరాల తరువాత ప్రతి నెలా రు. 1000/– రెండు వేలు, మూడు వేలు, నాలుగు వేలు లేదా ఐదు వేల చొప్పున పెన్షన్ పొందే విధంగా ఏర్పాటు చేశారు. ఎలాంటి సాంఘిక సంక్షేమ పథకాలు వర్తించని వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. లబ్ధిదారులు ఆదాయ పన్ను పరిధిలో ఉండరాదు. అయితే ఈ చెల్లింపులో ప్రభుత్వ వాటా కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. వ్యక్తులు ఆ పై కూడా ఈ పథకంలో కొనసాగవచ్చు.

## బాలిక విద్యకు ప్రోత్సాహం



రాజస్తాన్ లో బాలికల విద్యకు ప్రోత్సాహాన్ని ఇనుమడింప చేస్తూ, బాలుర చేత ''బాలికలను చదివించు'' అనే పథకాన్ని ప్రోత్సహింప చేస్తున్నారు. ఇదే పేరుతో 2007 లో ప్రారంభించబడిన ఒక స్వచ్ఛంధ సంస్థ బడి మానేసిన ఆడపిల్లలను మరలా బడిలో చేర్పించేందుకు 4,500 కు పైగా కార్యకర్తల తో విశేష కృషి చేస్తున్నది. అందుబాటులోనున్న అంచనాల ప్రకారం మనదేశం లో మూడు బిలియన్ల మంది ఆడపిల్లలు బడి బయట ఉన్నారు.

## పాన్ కార్డ్‌కు మరింత వెసులుబాటు




ఇకపై పాన్ కార్డ్ తీసుకోవాలంటే, వోటర్ కార్డ్‌ను కానీ, ఆధార్ కార్డ్‌ను కానీ పుట్టిన తేదీకి ఆధారంగా చూపవచ్చును. ఈ మేరకు కేంద్రీయ ప్రత్యక్ష పన్నుల బోర్డు ఆదేశాలను జారీ చేసింది. ఇంతవరకూ ఈ రెండు కార్డులనూ కేవలం గుర్తింపు కార్డులుగా మాత్రమే పరిగణిస్తున్నారు.

*యోజన సంపాదకవర్గం*




# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. 18,19 శతాబ్దాలలోని భారతదేశ చరిత్ర & ఆధునిక చరిత్ర గురించి క్రిస్టోఫర్ అలాన్ బెలీ రాసిన పుస్తకాలేవి?
(ఎ) ది లోకల్ రూట్స్ ఆఫ్ ఇండియన్ పాలిటిక్స్ : అలహాబాద్ (బి) ఇండియన్ సొసైటీ & దిమేకింగ్ ఆఫ్ బ్రిటీష్ (సి) రిబర్త్ ఆఫ్ మోడ్రన్ వరల్డ్ : గ్లోబల్ కనెక్షన్స్ & కంపారిజన్స్ (డి) పైవన్నీ

2. న్యూయార్క్ టైమ్స్‌కి 3 పులిట్జర్ బహుమతులు వచ్చాయి? వివరాలేవి?
(ఎ) పశ్చిమ ఆఫ్రికాలో భయంకర ఎబోలా వ్యాధిని రిపోర్ట్ చేసినందుకు (బి) ఎరిక్‌లిప్టన్ చేసిన ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్ కి (సి) డేనియల్ బెరెహులక్ తీసిన ఫోటోకి (డి) పైవన్నీ (ఈ బహుమతులు యుఎస్‌ఎలో ఇస్తారు)

3. తెలంగాణ ఆది కవి పాలకుర్తి సోమనాధుడు రచించిన గ్రంథం ఏది?
(ఎ) బసవపురాణం (బి) కుమార సంభవం
(సి) ప్రతాపరుద్రీయం
(డి) రంగనాధరామాయణం

4. బంగ్లాదేశ్‌కు సరిహద్దుగా గల రాష్ట్రాలేవి?
(ఎ) అస్సాం, పశ్చిమబెంగాల్
(బి) మేఘాలయ (సి) త్రిపుర (డి) పైవన్నీ

5. భారత రాజ్యాంగం ఆర్టికల్ 124ఎ/99వ సవరణ చట్టం 2014) ప్రకారం ఎంతమంది ఎమినెంట్ పర్సన్స్ (మేధావులు) నేషనల్ జుడీషియల్ అప్పాయింట్‌మెంట్స్ కమిషన్ (NJAC)లో సభ్యులుగా ఉంటారు?
(ఎ) 6 (బి) 2 (సి) 3 (డి) 4

6. భారత రాజ్యాంగంలోని ఎన్నవ ఆర్టికల్ ప్రకారం నూతన హైకోర్టు ఏర్పాటు చేయవచ్చును?
(ఎ) 214 (బి) 123 (సి) 112 (డి) 280

7. గిర్‌వైల్డ్ లైఫ్ శాంక్చ్యువరీ ఉన్న దేవాలియా అడవులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
(ఎ) గుజరాత్ (బి) మధ్యప్రదేశ్
(సి) చత్తీస్‌ఘర్ (డి) జార్ఖండ్

8. 2010 లెక్కల ప్రకారం, భారతదేశంలో ఎన్ని సింహాలున్నాయి?
(ఎ) 411 (బి) 359
(సి) 2226 (డి) 1000

9. 11 సంవత్సరాల బుధ గ్రహ యాత్ర చేసిన MESSENGER (మెర్క్యురి సర్ఫేస్, స్పేస్ ఎన్విరాన్‌మెంట్, జియోకెమిస్ట్రీ & రేంజింగ్ స్పేస్ క్రాఫ్ట్‌ని ఎప్పుడు ప్రయోగించారు?
(ఎ) 3-8-2004 (బి) 2012
(సి) 2013 (డి) 2014

10. అస్సాంలోని కార్బి ఆంగ్‌లాంగ్ జిల్లాలో యాంగ్లి ఉత్సవం టివా తెగల వారు 3 సంవత్సరాల కొకసారి జరుపుకుని, అనంతరం చేపట్టే కార్యక్రమం ఏది?
(ఎ) వ్యవసాయం కోసం వరి విత్తనాలు చల్లడం
(బి) చేపలు పట్టడం
(సి) పడవలు నడపడం (డి) ఇవేవికావు

11. స్మార్ట్ సిటీస్ మిషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ 100 స్మార్ట్ సిటీస్ & AMRUT (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ & అర్బన్ ట్రాన్స్ ఫర్మేషన్) కోసం ఎంత నిధులు సమకూర్చాలి (కోట్ల రూపాయల్లో)?
(ఎ) రూ. 48000 & రూ. 50,000(వరుసగా)
(బి) రూ. 10,000 (సి) రూ. 15,000
(డి) రూ. 16,000

12. జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ స్థానంలో ఏది రావచ్చును?
(ఎ) AMRUT (బి) PMJDY
(సి) PMSBY (డి) PMJJBY

13. 10 కింగ్స్ హెన్రీ రోడ్, లండన్‌లో గతంలో ఎవరు నివశించేవారు?
(ఎ) డా. బి.ఆర్. అంబేద్కర్
(బి) డా. హోమిజహంగీర్ బాబా
(సి) విక్రంసారా భాయ్ (డి) వీరెవరు కాదు

14. కార్బేనియస్ పార్టికల్స్‌కి ఉదాహరణ ఏవి?
(ఎ) బంగారం
(బి) జీవవ్యర్థ పదార్థాలు మండించగా వచ్చే బ్లాక్ & బ్రౌన్ కార్బన్ (సి) వెండి (డి) ఇనుము

15. దుర్గాపూర్ ఏ రాష్ట్రంలో ఉంది?
(ఎ) ఒడిషా (బి) పశ్చిమబెంగాల్
(సి) చత్తీస్‌ఘర్ (డి) జార్ఖండ్

16. ఇటీవల సౌదీ మహారాజు ఎవర్ని తన వారసుడిగా ప్రకటించాడు?
(ఎ) మొక్రెన్ బిన్ అబ్దుల్ అజీజ్ బిన్‌సార్
(బి) మొహమ్మద్ బిన్ నయెఫ్ (సి) కింగ్ అబ్దుల్లా
(డి) వీరెవరు కాదు

17. చక్కెరపై దిగుమతుల సుంకం 25% నుండి ఎంతకు పెంచారు?
(ఎ) 40శాతం (బి) 60శాతం
(సి) 70శాతం (డి) 80శాతం

18. క్వింటాల్ పత్తి కనీస మద్దతు ధర ఎంతకు పెంచారు? (లాంగ్‌స్టేపుల్ రకానికి ) 2014-15కి)
(ఎ) రూ. 3000/- (బి) రూ. 4,050/-
(సి) రూ. 2000/- (డి) రూ. 1500/-

19. ఆర్‌బిఐ ఇటీవల 'రెన్యువబుల్ ఎనర్జీ'ని ఏ సెక్టార్ కింద ప్రకటించింది?
(ఎ) ప్రయారిటీ సెక్టార్ లెండింగ్ (పిఎస్ఎల్)
(బి) వ్యవసాయం (సి) ఎం.ఎస్.ఎం.ఇ. సెక్టార్
(డి) ఇవేవీ కావు

20. 2015 ఏప్రిల్ 25 నాడు నేపాల్‌లో వచ్చిన భూకంప తీవ్రత ఎంత? రెక్టార్ స్కేల్‌మీద?
(ఎ) 7.8 సుమారు (బి) 6
(సి) 5 (డి) 4

21. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లు ట్రాన్సిట్ & ట్రేడ్ ఎగ్రిమెంట్ ఎప్పుడు సంతకాలు చేశాయి?
(ఎ) 2011 (బి) 2004
(సి) 2002 (డి) 2007

22. మేకదాటు డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్‌ను కర్నాటక రాష్ట్రం ఏ నదిమీద నిర్మించదల్చింది?
(ఎ) తుంగభద్ర (బి) కావేరినది
(సి) కృష్ణా నది (డి) గోదావరి నది

23. రాజరాజేశ్వరీ (యుఎస్ఎ)ని ఇటీవల ఎక్కడ న్యాయమూర్తిగా నియమించారు?
(ఎ) లండన్ (బి) న్యూయార్క్ సిటి
(సి) జర్మనీ (డి) వియన్నా

24. 200,000 డాలర్ల బ్యాట్‌మింటన్ ఏషియా ఛాంపియన్ షిప్ పోటీలు ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) వూహాన్, చైనా(బి) సింగపూర్
(సి) జర్మనీ (డి) వియన్నా

25. బ్రిటీష్ హౌస్ ఆఫ్ కామన్స్ (సామాన్యుల సభ)లో ఎన్ని సీట్లున్నాయి?
(ఎ) 545 (బి) 650 (సి) 250 (డి) 100

26. యునైటెడ్ కింగ్‌డం (యుకె)లోగల ప్రాంతాలేవి?
(ఎ) స్కాట్‌లాండ్ (బి) నార్తరన్ ఐర్లాండ్
(సి) వెల్స్ & ఇంగ్లాండ్ (డి) పైవన్నీ

27. ఇటీవల ఇంగ్లాండ్‌లో సామాన్యుల సభ జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ గెలుపొంది, డేవిడ్ కామరాన్ మళ్ళీ ప్రధానమంత్రి అయ్యారు?
(ఎ) కన్సర్వేటివ్ పార్టీ (బి) లేబర్ పార్టీ
(సి) కాంగ్రెస్ పార్టీ (డి) లిబరల్ పార్టీ

28. జువెనైల్ జస్టిస్ (కేర్ & ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) బిల్‌ను లోకసభ ఆమోదించడం చేత ఏ వయస్సు వారు, హేయమైన నేరాలు చేయడం వలన పెద్దవారిలా శిక్షించబడతారు?
(ఎ) 16–18 మధ్య సంవత్సరాలవారు
(బి) 14 ఏళ్ళ లోపువారు
(సి) 10 ఏళ్ళ లోపు వారు
(డి) 6ఏళ్ళ లోపు వారు

29. నిజాం సాగర్ ప్రాజెక్టును (1923–1931 మధ్యకాలంలో) ఏ నదిమీద నిర్మించారు?
(ఎ) మంజీరా నది (బి) మూసీనది
(సి) ప్రాణహితనది (డి) కిన్నెరసాని నది

30. 2.75లక్షల ఆయకట్టు ఉన్న నిజాంసాగర్ వల్ల, ఏ ప్రాంతాలను వ్యవసాయ సాగునీరు అందుతుంది?
(ఎ) బాన్సువాడ, బోధన్ (బి) నిజామాబాద్
(సి) ఆర్మూర్ (డి) పైవన్నీ

31. కొల్లేరు సరస్సు ఏ జిల్లాల మధ్య ఉన్న మంచినీటి సరస్సు?
(ఎ) క్రిష్ణ జిల్లా & పశ్చిమగోదావరి జిల్లా
(బి) తూర్పు గోదావరి & పశ్చిమ గోదావరి
(సి) నెల్లూరు & ప్రకాశం (డి) ఇవేవీకావు

32. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) NGO : నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్
(బి) FCRA : ఫారెన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (సి) GBS : గ్రాస్ బడ్జెటరీ సపోర్ట్
(డి) పైవన్నీ

33. ఏ ప్రభుత్వ హయాంలో భారత రాజ్యాంగానికి 19 సవరణలు చేశారు?
(ఎ) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (1971–77)
(బి) నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (1990–2004)
(సి) నేషనల్ ఫ్రంట్ (1989–91)
(డి) జనతాపార్టీ (1977–80)

34. భారత రాజ్యాంగంలోని ఎన్నవ ఆర్టికల్ ప్రకారం, భారత రాజ్యాంగ సవరణలు చేయవచ్చును?
(ఎ) 356 (బి) 368
(సి) 359 (డి) 357

35. ఇండియా, బంగ్లాదేశ్‌ల సరిహద్దు ఒప్పందం మీద 1974లో ఎవరెవరు సంతకాలు చేశారు?
(ఎ) ఇందిరాగాంధీ & షేక్ ముజిబూర్ రెహమాన్ (బి) రాజీవ్‌గాంధీ & షేక్ హసీనా
(సి) ఇందిరాగాంధీ & షేక్ హసీనా
(డి) వీరెవరూ కాదు

36. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) ముంబయ్ (బి) న్యూఢిల్లీ
(సి) హైదరాబాద్ (డి) చెన్నయ్

37. క్రొత్త ఎలక్షన్ కమిషనర్ ఎవరు?
(ఎ) అచల్ కుమార్ జ్యోతి
(బి) వివిఎస్ సంపత్
(సి) హెచ్.ఎస్. బ్రహ్మ
(డి) జె.ఎం.లింగ్డో

38. నేపాల్‌లో భూకంపం వచ్చాక ఎవరెస్ట్ శిఖరం ఎత్తు ఎంత తగ్గింది, భూగర్భ శాస్త్రవేత్తల లెక్కల ప్రకారం?
(ఎ) 5 సెంటీమీటర్లు
(బి) 2.5 సెంటీమీటర్లు
(సి) 10 సెంటీమీటర్లు
(డి) 15 సెంటీమీటర్లు

39. రియాంగ్ తెగవారు ఏ రాష్ట్రంలో నివశిస్తున్నారు?
(ఎ) సిక్కిం (బి) త్రిపుర
(సి) రాజస్థాన్ (డి) ఒడిషా

40. ఎర్త్‌డే ఎప్పుడు?
(ఎ) మార్చి 21 (బి) ఏప్రిల్ 22
(సి) మార్చి 3 (డి) జూన్ 5

41. కాజి నజ్రుల్ ఇస్లాం (కె.ఎన్ఐ) నూతన ఎయిర్‌పోర్టు ఎక్కడుంది?
(ఎ) పశ్చిమబెంగాల్‌లో ఆండాల్ దగ్గర ఉన్నది
(బి) డెహ్రాడూన్ (సి) దీస్‌పూర్ (డి) ఈటానగర్

42. విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ 2011 సవరణ ప్రకారం ఎలాంటి సమాచారం అడగకూడు?
(ఎ) రహదారులు (బి) జాతీయ భద్రత (రక్షణ)కి సంబంధించినవి
(సి) జలవనరులు (డి) మానవ హక్కులు

43. భారతదేశం, ఇరాన్‌లో ఉన్న చాబహార్ ఓడరేవు అభివృద్ధి చేయటానికి ఒప్పందం చేసుకుంది. దీని వివరాలేమిటి?
(ఎ) ఆఫ్ఘనిస్తాన్ చేరటానికి ఇది ఉపయోగ పడుతుంది (బి) 100 మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టడానికి భారతదేశం అంగీకరించింది (సి) గుజరాత్‌కి, చాబహార్‌కి మధ్యగల దూరం, ఢిల్లీ – ముంబయ్ కన్న తక్కువ (డి) పైవన్నీ

44. ప్రస్తుతం భారతదేశంలోని 86 నగరాలలో ఎన్ని ఎఫ్.ఎం. రేడియో చానళ్ళు పనిచేస్తున్నాయి?
(ఎ) 243 (బి) 135
(సి) 159 (డి) 20

45. జరాంజ్ – దేలారాం రోడ్డు ఎక్కడుంది?
(ఎ) 2 బిలియన్ల డాలర్లతో నిర్మించారు
(బి) చాబహార్ పోర్టుతో ఇది లింక్ చేస్తుంది
(సి) ఆఫ్ఘనిస్తాన్‌లో ఇండియా నిర్మించింది
(డి) పైవన్నీ

46. లాండ్ బౌండరీ ఎగ్రిమెంట్ (ఎల్‌బిఏ) వల్ల బంగ్లాదేశ్‌తో ఉన్న 730 ఎకరాల భూమిలో భారతదేశానికి ఎన్ని ఎకరాలు అస్సోంలో లభిస్తుంది?
(ఎ) 268 సుమారు (బి) 150
(సి) 140 (డి) 120

47. PEN అవార్డ్ ఎవరికిచ్చారు?
(ఎ) ఛార్లీ హెబ్‌డో (పారిస్) (మ్యాగజైన్)
(బి) టైమ్స్ (సి) పోర్బ్స్ (డి) ఆసియావీక్

48. బ్రిటన్ దేశ ఎన్నికల్లో పాల్గొన్న రాజకీయ పార్టీలేవి?
(ఎ) కన్సర్వేటివ్ పార్టీ (బి) లేబర్ పార్టీ
(సి) యుకె ఇండిపెండెన్స్ పార్టీ, గ్రీన్‌పార్టీ & స్కాటిష్ నేషనల్ పార్టీ (డి) పైవన్నీ

49. జార్జ్ క్రాస్ ఎవరికిస్తారు?
(ఎ) బ్రిటన్‌లో రక్షణరంగంలో పనిచేసిన వారికి (రెండవ ప్రపంచ యుద్ధంలో) (బి) యుఎస్ఏ
(సి) ఫ్రాన్స్ (డి) రష్యా

50. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ది పాస్ట్ బిఫోర్ అజ్ : రొమిల్లా థాపర్
(బి) ది ఫస్ట్ ఫిరంగీస్ : జోనాథన్ గిల్ హారీస్
(సి) బిహొండ్ ఎ బిలియన్ స్ట్రీన్స్ : నలిన్ మెహతా (డి) పైవన్నీ

51. డబ్ల్యుహెచ్ఓ ఇటీవల ఏ దేశాన్ని 'ఎబోలా ఫ్రీ' దేశంగా ప్రకటించింది?
(ఎ) ఘనా (బి) లైబేరియా
(సి) దక్షిణాఫ్రికా (డి) ఈజిప్ట్

52. హర్యానాలో హరప్పా నాగరికత (క్రీస్తుపూర్వం 2600–1900 సంవత్సరాలు కనుగొన్న ప్రదేశాలు ఏవి?
(ఎ) రాఖీగర్హి (బి) ఫర్మానా
(సి) గిరావడ్ & మీతాథల్ (డి) పైవన్నీ

53. 14వ ఇండో – ఫ్రెంచ్ నేవీ విన్యాసాలు (వరుణ) ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) గోవా (బి) విశాఖపట్నం
(సి) కొచ్చిన్ (డి) ముంబయ్

54. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'ఈజీమనీ' : వివేక్ కౌల్
(బి) ది ఆన్ క్వైట్ వన్స్ : ఉస్మాన్ సమీఉద్దీన్
(సి) నింబుల్ : బాబా ప్రసాద్ (డి) పైవన్నీ

55. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) USTR : యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజంటేటివ్ (బి) IPR : ఇంటిలెక్ట్యువల్ ప్రాపర్టీ రైట్స్ (సి) IPA : ఇండియన్ ఫార్మస్యూటికల్స్ (డి) పైవన్నీ

56. చెరకు రైతులకు చెల్లించాల్సిన రూ. 21,000కోట్ల బాకీలు చెల్లించడం కోసం చక్కెర మిల్లులకు సాయపడడంకోసం కేంద్రప్రభుత్వం ఏ పనులు చేసింది?
(ఎ) దిగుమతి చేసుకునే చక్కెర మీద దిగుమతి సుంకం 25శాతం నుండి 40శాతానికి పెంచింది (బి) ముడి చక్కెరకోసం ఉన్న డ్యూటీ ఫ్రీ ఇంపోర్ట్ ఆథరైజేషన్ పథకం తొలగించింది (సి) మొలాసిస్ నుండి ఎథనాల్ తయారీ మీద ఎక్సైజ్ సుంకం తొలగించింది (డి) పైవన్నీ

57. 2015లో నిర్వహించిన సూపర్ ఫైట్ గెలిచింది ఎవరు?
(ఎ) ఫ్లాయిడ్ మే వెదర్ – జూనియర్
(బి) మానీపాక్వియా నో
(సి) అల్వారెజ్ (డి) హోలీఫీల్డ్

58. ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ నుండి సాయం ఏదేశం వారికోసం అందించనున్నారు?
(ఎ) నేపాల్ (బి) భూటాన్
(సి) ఆఫ్ఘనిస్తాన్ (డి) బంగ్లాదేశ్

59. ఆర్మేనియా దేశ రాజధాని ఏది?
(ఎ) యెరేవాన్ (బి) టెల్‌ఎవివ్
(సి) అంకారా (డి) మాడ్రిడ్

60. ఇటీవల వార్తల్లో ఉన్న 'లాంపు దేసా' దీవి, (ఇటలీ) ఏ సముద్రంలో ఉంది?
(ఎ) మధ్యధరా సముద్రం (టిర్ హేనియన్ సముద్రం దగ్గర) (బి) అట్లాంటిక్ మహా సముద్రం (సి) హిందూ మహాసముద్రం(డి) బంగాళా ఖాతం

61. హెచ్ ఎం ఎస్ ఎం 33 మినర్వా అనే యుద్ధనౌక ఎక్కడ ఉంది? విశేషాలేమిటి?
(ఎ) ఫోర్ట్స్ మౌత్ (యునైటెడ్ కింగ్‌డం)
(బి) 1914-1918 మొదటి ప్రపంచ యుద్ధకాలంలో సేవలు అందించింది
(సి) 'రోజ్‌మేరీ' & హెచ్ఎంఎస్ విక్టరీ ప్రక్కన ఉంది (డి) పైవన్నీ

62. దార్డనెల్లిస్ స్ట్రయిట్స్ (జలసంధి) ఏ ఖండాలను వేరు చేస్తూ ఉంది?
(ఎ) ఆస్ట్రేలియా & అంటార్కిటికా
(బి) ఆసియా & యూరప్
(సి) ఉత్తర అమెరికా & దక్షిణ అమెరికా
(డి) యూరప్ & ఆఫ్రికా

63. ఏప్రిల్ 2015 నాటికి భారతదేశంలో చక్కెర ఉత్పత్తి ఎంత? (మిలియన్ టన్నులలో)?
(ఎ) 26.26 (బి) సుమారు 27
(సి) 24 (డి) 20

64. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'సోఫియా ' (మహారాజ రంజిత్ సింగ్ కుమార్తె) : అనితా ఆనంద్ (బి) 'కాపిటల్ కాంక్వెస్ట్ : సబానక్వి (సి) లాస్ట్ & ఫౌండ్ ఇన్ ఇండియా' : బ్రజాసోరెన్‌సెన్ (డి) పైవన్నీ

65. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 5 నుండి 14 సంవత్సరాల వయస్సుగల బాలలు ఎంతమంది బాలకార్మికులుగా ఉన్నారు? (మిలియన్లలో)
(ఎ) 4 (బి) 10 (సి) 15 (డి) 20

66. 182 మీటర్ల ఎత్తు ఉండే సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ప్రాజెక్టు వివరాలేవి?
(ఎ) నర్మదానది సాధుబెట్ దీవి మీద నిర్మిస్తారు
(బి) గరుడేశ్వర్ వియర్ అనే సరస్సు ఏర్పాటు చేస్తారు (సి) శ్రేష్ఠ భారత్ భవన్ (కన్వెన్షన్ సెంటర్), హోటల్స్ నిర్మిస్తారు, పర్యాటకరంగ అభివృద్ధికోసం (డి) పైవన్నీ

67. గుంతర్ గ్రాస్ రాసిన పుస్తకాలేవి?
(ఎ) పీలింగ్ ది ఆనియన్ (బి) క్యాట్ & మౌజ్ (సి) దిటెన్ డ్రమ్ (డి) పైవన్నీ

68. ప్రస్తుత ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ చైర్మన్ ఎవరు?
(ఎ) సబ్యసాచి భట్టాచార్య
(బి) వై. సుదర్శన్ రావు
(సి) వి.కె.ఆర్.వి. రావు
(డి) మాంటేక్‌సింగ్ ఆహ్లువారియా

69. టాస్క్ ఫోర్స్ ఆన్ ఇంటర్ లింకింగ్ రివర్స్ (నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్) చైర్మన్ ఎవరు?
(ఎ) అరవింద్ పనగారియా
(బి) బి.ఎన్ నావలావాలా (సి) సింధు శ్రీఖుల్లార్
(డి) రాహుల్ ఖుల్లార్

70. నదుల అనుసంధానానికి ఏ నదులు అనుకూలం?
(ఎ) కెన్ – బెట్వా (బి) దామన్‌గంగ – పింజర్ పార్ – తాపి – నర్మద
(సి) గోదావరి – మహానది (డి) పైవన్నీ

71. యెమెన్ దేశం నుండి భారతీయులను తీసుకువచ్చేందుకు చేసిన ఆపరేషన్ రాహత్‌లో పాల్గొన్న ఇండియన్ నేవీ నౌకలేవి?
(ఎ) INS : తారకాష్ & ముంబయ్
(బి) INS : విక్రాంత్
(సి) INS : విరాట్ (డి) INS : బీగిల్

72. ఇంతవరకు జ్ఞానపీఠ్ అవార్డ్ పొందిన మరాఠీ రచయితలెవరు?
(ఎ) వి.ఎస్. ఖండేకర్ (1974)
(బి) వి.వి. షిర్వాడ్కర్ (1988) & గోవింద కరాండీకర్ (2003) (సి) బాలచంద్రనెమాడే (2014) (డి) పైఅందరూ

73. జ్ఞానపీఠ్ అవార్డు వచ్చినవారికి ఏవేవి ఇస్తారు?
(ఎ) రూ. 11లక్షల నగదు
(బి) సరస్వతీ విగ్రహం
(సి) కొబ్బరికాయ & శాలువ (డి) పైవన్నీ

74. ఆర్‌బిఐ ప్రకారం ఏవి ప్రియారిటీ సెక్టార్ లెండింగ్ (పిఎస్ఎల్) క్రిందికి వచ్చాయి?
(ఎ) మీడియం ఎంటర్ ప్రైజెస్
(బి) సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
(సి) రెన్యువబుల్ ఎనర్జీ (డి) పైవన్నీ

75. గాల్లిపోలిపెనిన్సుల్యా' ఎక్కడ ఉంది?
(ఎ) రష్యా (బి) టర్కీ
(సి) దక్షిణాఫ్రికా (డి) ఇండోనేషియా

76. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా తొలి డైరెక్టర్ జనరల్ ఎవరు?
(ఎ) ఎథామస్ నెల్సన్ అన్నాన్‌డేల్
(బి) జార్జ్ ఎవరెస్ట్ (సి) బిసి రాయ్
(డి) వీరెవరూ కాదు

77. హబుల్ స్పేస్ టెలిస్కోప్ వివరాలేమిటి?
(ఎ) 24-4-1990 నాడు అంతరిక్షంలోకి ప్రయోగించారు (బి) నాసా & యూరోపియన్ స్పేస్ ఏజన్సీ సంయుక్త కృషి (సి) భూమికి 552 కిమి ఎత్తులో ఉన్న కక్ష్యలో పరిభ్రమిస్తూ గత 25 ఏళ్ళుగా పనిచేస్తోంది (డి) పైవన్నీ

78. ఇటీవల నేపాల్‌లో వచ్చిన భూకంపం వలన కూలిపోయిన దరహరాటవర్ (ఖాట్మాండు) వివరాలేమిటి?
(ఎ) 50.5 మీటర్ల ఎత్తు (బి) 1832 సంవత్సరంలో భీంసేన్ థాపా, ప్రధానమంత్రి నిర్మించారు (సి) మొగల్ & యూరోపియన్ శైలిలో ఉంటుంది (డి) పైవన్నీ

79. నేపాల్‌లో భూకంపం రావటానికి గల కారణాలేమిటి?
(ఎ) ఇండియన్ ప్లేట్, యురేషియన్ ప్లేట్ క్రింది చొచ్చుకొని పోవడం (బి) ఈ రెండు ప్లేట్స్ కల్సి నార్త్ – నార్త్ ఈస్ట్ దిశగా సంవత్సరానికి 45 మిల్లీ మీటర్ల వేగంతో కదులుతున్నాయి
(సి) నేపాల్ లోయకు 300 మీటర్ల లోతున ప్రిహిస్టారిక్ సరస్సుతాలూకు, నల్లరేగడి మట్టి ఉండి భూకంప తీవ్రతపెంచుతోంది (డి) పైవన్నీ

80. సుమారు ఎన్ని మిలియన్ సంవత్సరాల క్రితం ఇండియన్ కాంటినెంట్ (ఖండం), దక్షిణ టిబెట్‌తో ఢీకొంది?
(ఎ) 45 (బి) 10 (సి) 5 (డి) ఇవేవీ కావు

81. ఇంతవరకు కపూర్ కుటుంబంలో ఎవరెవరికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఇచ్చారు?
(ఎ) పృధ్వీరాజ్ కపూర్ (బి) రాజ్‌కపూర్
(సి) శశికపూర్ (2015లో)
(డి) పై ముగ్గురూ వరుసగా

82. పాట్నాలో గంగానది మీద మహాత్మాగాంధీ సేతు (గంగాసేతు) బ్రిడ్జ్) ఎప్పుడు నిర్మించారు? (దీన్ని ఇపుడు హాంగింగ్ బ్రిడ్జ్ ఆఫ్ బీహార్ అంటున్నారు) ?
(ఎ) 1974 (బి) 1982
(సి) 1979 (డి) 1947

83. వరంగల్ జిల్లాలో ఉన్న పాకాల చెరువుని ఎవరు నిర్మించారు?
(ఎ) రుద్రమదేవి (బి) కాకతీయ రాజు, గణపతి దేవ (క్రీస్తు శకం 1213 సంవత్సరంలో)
(సి) ప్రతాపరుద్రుడు (డి) కాకతి

84. నరేంద్రమోడీని ఎవరు భారతదేశ రిఫార్మర్ ఇన్ చీఫ్ అని అన్నారు, తన వ్యాసంలో (టైం మ్యాగ్జయిన్‌లో ప్రింటయింది)?
(ఎ) బారాక్ ఓబామా (బి) డేవిడ్ కేమరాన్
(సి) వ్లాదిమిర్ పుతిన్ (డి) జాకోబ్ జుమా

85. 100 బిలియన్ డాలర్ల న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ (బ్రిక్స్ బ్యాంక్) తొలి హెడ్‌గా ఎవర్ని ఎంపిక చేశారు?
(ఎ) అరుంధతిభట్టచార్య (బి) కెవి.కామత్
(సి) రఘురాంరాజన్ (డి) రాజీవ్ మెహర్షి

**జవాబులు (జూన్ 2015)**

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 23 – బి | 44 – ఎ | 65 – ఎ |
| 2 – డి | 24 – ఎ | 45 – డి | 66 – డి |
| 3 – ఎ | 25 – బి | 46 – ఎ | 67 – డి |
| 4 – డి | 26 – డి | 47 – ఎ | 68 – బి |
| 5 – బి | 27 – ఎ | 48 – డి | 69 – బి |
| 6 – ఎ | 28 – ఎ | 49 – ఎ | 70 – డి |
| 7 – ఎ | 29 – ఎ | 50 – డి | 71 – ఎ |
| 8 – ఎ | 30 – డి | 51 – బి | 72 – డి |
| 9 – ఎ | 31 – ఎ | 52 – డి | 73 – డి |
| 10 – ఎ | 32 – డి | 53 – ఎ | 74 – డి |
| 11 – ఎ | 33 – ఎ | 54 – డి | 75 – బి |
| 12 – ఎ | 34 – బి | 55 – డి | 76 – ఎ |
| 13 – ఎ | 35 – ఎ | 56 – డి | 77 – డి |
| 14 – బి | 36 – బి | 57 – ఎ | 78 – డి |
| 15 – బి | 37 – ఎ | 58 – ఎ | 79 – డి |
| 16 – బి | 38 – బి | 59 – ఎ | 80 – ఎ |
| 17 – ఎ | 39 – బి | 60 – ఎ | 81 – డి |
| 18 – బి | 40 – బి | 61 – డి | 82 – బి |
| 19 – ఎ | 41 – ఎ | 62 – బి | 83 – బి |
| 20 – ఎ | 42 – బి | 63 – బి | 84 – ఎ |
| 21 – ఎ | 43 – డి | 64 – డి | 85 – బి |
| 22 – బి | | | |

# వాణిజ్య సడలింపులతో ఉపాధికి ఊపు

మన దేశంలో కార్మికుల సంఖ్య పెరుగుతోంది. అందుకు తగ్గట్టుగా ఉపాధి అవకాశాలు పెరగడం లేదు. ఇది ఎన్నో దశాబ్దాలుగా నడుస్తున్న చరిత్ర. కార్మిక చట్టాల కరకుతనం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని ఎప్పుడోనే ఆర్థిక వేత్తలు గుర్తించారు. అందుకే ఎంతో కాలంగా కార్మిక సంస్కరణలు కేవలం పారిశ్రామిక అభివృద్ధికి ఉద్దేశించినవి మాత్రమే కాదని, పారిశ్రామిక అభివృద్ధితో పాటుగా తగినంతగా ఉపాధి అవకాశాలు కలిపించేలా ఉండాలని ఆర్థిక విశ్లేషకులు నొక్కి చెపుతున్నారు. అయితే, భాగస్వాముల మధ్య ఏకాభిప్రాయం కుదరక పోవడంతో ఇంతవరకు ఈ విషయంలో అంతగా ముందగు పడలేదు. అయితే, అదృష్టవశాత్తు మన దేశం ఆర్థిక శక్తిగా ఎదగాలంటే, ఈ ప్రతిష్టంభనను అట్టే కాలం కొనసాగనీయరాదనే స్పృహ ఇటీవల కాలంలో బలపడింది. ప్రస్తుత ప్రభుత్వం తొలి సంవత్సరంలోనే, "సరళతర వ్యాపార సౌలభ్యం", "శ్రమ యేవ జయతే" ( శ్రమ శక్తి విజయం) అనే భావనలు ఒక దాని వెంట ఒకటిగా సాగాలని, రెండు ఒకటిగా కలిసి మరింత వేగంగా సమ్మిళిత అభివృద్ధి సాధనకు అనువైన యంత్రంగాన్ని రూపొందించుకోవాలని భావించింది. భావించడమే కాదు, చేసి చూపింది. రాష్ట్రాలు తమకు అవసరమైన విధంగా కార్మిక సంస్కరణలను రూపొందించుకునేందుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. అలాగే, బహుముఖ వ్యూహంతో కేంద్ర ప్రభుత్వం సంక్లిష్ట కార్మిక చట్టాలను హేతుబద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంది. ప్రగతి ప్రక్రియలో వారు కూడా కీలక భాగస్వాములమని, అంతే గానీ ఆర్థిక భారం కాదని కార్మికులు అంగీకరించి నప్పుడే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయి.

యథాతథ స్థితి కొనసాగితే దేశంలో పారిశ్రామిక అభివృద్ధి ముందడుగు వేయడం లేదా దేశంలో రోజు రోజుకు పెరిగి పోతున్న యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడం అయ్యే పనికాదని అనేక నివేదికలు, అధ్యయన పత్రాలు నొక్కి చెప్పాయి. 2014-15 మధ్యంతర ఆర్థిక నివేదిక అయితే, కార్మిక చట్టాల సంస్కరణలు, వ్యాపార వ్యయాన్ని తగ్గించే చర్యలు, "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ప్రయత్నం" గా ఉండాలని చాలా స్పష్టంగా పేర్కొంది. అందుకు తగ్గట్టుగానే కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని ఉమ్మడి జాబితాలోని అంశంగా అంగీకరించింది. ఆ విధంగా పనిచేయాలని గుర్తించింది. కార్మిక చట్టాల సంస్కరణలలో తొలి అడుగుగా, రాజస్తాన్ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు రాష్ట్రపతి అనుమతి ఇవ్వడం ద్వారా, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల సంస్కరణలను చేపట్టేందుకు ఒక ఉదాహరణను వారి ముందుంచింది. అదే సమయంలో కేంద్ర స్థాయిలో అనేక కార్మిక చట్టాలను పారదర్శకంగా పటిష్ట పరిచింది.

దేశంలో నిరుద్యోగ తీవ్రతను ప్రస్తావిస్తూ 2014-15 ఆర్థిక సర్వే ( సంపుటి 1,అధ్యాయం 1), ఏ డేటాను ఆధారంగా తీసుకున్నా, కార్మికుల సంఖ్య, పరిమాణం పెరిగినంతగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగటం లేదని, కార్మిక పరిమాణంతో పోలిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల పరిమాణం బాగా వెనకబడి పోయిందని విస్పష్టంగా పేర్కొంది. ఉదాహరణకు, 2001-2011 జనాభా లెక్కలనే తీసుకుంటే, కార్మికుల పరిమాణం 20.23 శాతం వంతున పెరిగింది. ఇది, ఉహించిన దాని కంటే చాలా చాలా ఎక్కువ. ఈ దశాబ్ద కాలంలో కార్మికుల సంఖ్య , పరిమాణం పెరుగుదల 1.4 శాతంగా ఉంటుందని చాలా వరకు అంచనాలు సూచించాయి. కానీ, ఈ పెరుగుదల అంచనాలకు అందని స్థాయికి చేరుకుంది. అందుకే, చాలా వేగంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించడం ఇప్పుడు చాలాపెద్ద విధాన పరమైన సవాలు, అని ఆర్థిక సర్వే పేర్కొంది.

**దీపక్ రజ్దాన్,** సీనియర్ జర్నలిస్ట్, న్యూఢిల్లీ

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేసిన కార్మిక సంబంధ చట్టాలు 44 ఉన్నాయి. ఇవి గాక రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలు మరో 100వరకు ఉన్నాయి. అందుకే, " కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బహుముఖ కార్మిక చట్టాలు దేశంలో పరిశ్రమల రంగం అభివృద్ధికి ఏ మాత్రం అనుకూలంగా లేవు" అని 12 వ పంచవర్ష ప్రణాళిక (2012-17) (సంపుటి 3.అధ్యాయం 22) పేర్కొనడం ద్వారా ప్రస్తుత పరిస్థితికి కార్మిక చట్టాలు విసురుతున్న సవాలును నొక్కి చెప్పింది. కార్మిక రంగంలో 84 శాతంగా ఉన్న అసంఘటిత రంగంలోని కార్మిక చట్టాల పరిధికి ఆవల ఉన్నారని పంచవర్ష ప్రణాళిక పేర్కొంది. సంఘటిత రంగంలోని మిగిలిన 16 శాతం పై చట్టాల భారం భరించరానంతగా ఉందని కూడా పంచ వర్ష ప్రణాళిక నివేదిక పేర్కొంది. అన్ని నియంత్రణ స్థాయిల్లో చట్టాల ప్రమేయం ఉండడం వలన ఈ భారం భరించరాని స్థాయికి చేరింది. "కార్మిక రంగం ఉమ్మడి జాబితాలో ఉన్నందున, కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కార్మిక చట్టాలను సరళతరం చేయవలసిన అవసరం ఉంది" అని నివేదిక పేర్కొంది. "కనీసం దుస్తుల తయారీ పరిశ్రమ, చర్మ, చెప్పుల తయారీ పరిశ్రమ, రత్నాలు, ఆభరణాల తయారీ పరిశ్రమ, ఆహార తయారీ వంటి కార్మిక అవసరాలు ఎక్కువగా ఉండే పరిశ్రమలలో అయినా డిమాండ్ ఎగుడు, దిగుడులకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను సవరించుకునేందుకు అనుమతించాలి" అని పంచ వర్ష ప్రణాళిక స్పష్టంగా పేర్కొంది. కార్మికుల అన్యాయం జరగకుండా, ఆవిషయంలో రాజీ పడకుండా అనువైన, సరళమైన కార్మిక మార్కెట్ విధానాలపై శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది అని కూడా నివేదిక పేర్కొంది. ప్రస్తుత ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టింది. కార్మిక చట్టాలను అమలు చేయడంలో శ్రామిక, కార్మిక శక్తుల గౌరవం , పారదర్శకత, జవాబుదారితనం నిలిపేలా చర్యలు తీసుకునేందుకు, అలాగే, సుపరిపాలన ద్వారా కార్మికుల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు కట్టుబడి పనిచేస్తోంది. ప్రభుత్వం "శ్రమయేవ జయతే"ని ఒకమంత్రంగా స్వీకరించింది. అంటే, ఇటు కార్మికులు అటు పరిశ్రమకు సంపూర్ణ ప్రయోజనం చేకూరినప్పుడే ఒక పండగ అనే భావనతో పనిచేస్తోంది.

భారత కార్మిక చట్టాలను సమగ్రంగా రూపొందించే సంక్లిష్ట కార్యానికి భారత కార్మిక శాఖ శ్రీకారం చుట్టింది. కార్మిక చట్టాలను హేతుబద్ధం చేసేందుకు కార్మిక మంత్రిత్వ శాఖ ఐదు స్మృతులు (కోడ్) రూపొందిస్తోంది. అందులో మొదటిది వేతన స్మృతి, రెండవది కార్మికుల భద్రత, పని స్వభావ స్మృతి, మూడవది పారిశ్రామిక సంబంధాల స్మృతి, నాల్గవది సామాజిక భద్రత, సంక్షేమ స్మృతి చివరిది ఐదవది ఉపాధి శిక్షణ ఇతర అంశాలు. భాగస్వాముల సలహాలు , సూచనలు తీసుకుని ప్రతిపాదిత స్మృతులను రూపొందించేందుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రిత్వ శాఖ అంతర్గత బృందాన్ని ఏర్పాటు చేసింది. ప్రతిపాదిత స్మృతుల భాగస్వాములతో త్రైపాక్షిక సమావేశాలను ఏర్పాటు చేస్తోంది.

ఇంతవరకు కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మూడు త్రైపాక్షిక సమావేశాలను ఏర్పాటు చేసింది. మూడవ సమావేశం పారిశ్రామిక సంబంధాలకు సంబందించిన కీలక కార్మిక స్మృతి పై 2015 మే 6 వ తేదీన జరిగింది. ఈ సమావేశంకి కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, రాష్ట్రాల కార్మిక శాఖలు, కేంద్ర ప్రభుత్వ సంబంధిత శాఖలు, విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.

పారిశ్రామిక సంబంధాలకు సంబందించిన ప్రతిపాదిత కార్మిక స్మృతి, కార్మిక సంఘాల చట్టం -1926, పారిశ్రామిక ఉపాధి (స్థాయి ఉత్తర్వులు) చట్టం -1946, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 లోని సంబంధిత నిబంధనలు హేతు బద్ధం, సమ్మిళితం చేసేందుకు ఉద్దేశించిన స్మృతి. ఎంతో కాలంగా పారిశ్రామిక వర్గాలు కార్మిక చట్టాలను సరళతరం చేయాలను కోరుతున్నాయి., అదే సమయంలో చట్టాలలో మార్పులు చేర్పులు చేస్తే కార్మికులు ఉపాధి భద్రతను కోల్పోతారని, కార్మిక సంఘాల ఏర్పాటుకు విఘాతం ఏర్పడుతుందని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏకాభిప్రాయం సాధించేందుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి కార్మిక స్మృతిని చట్టంలో చేర్చేందుకు త్రైపాక్షిక సమావేశంలో పాల్గొన్న భాగస్వాములను తగిన సూచనలు చేయమని కోరారు. ఈ సమావేశంలో కార్మిక మంత్రి కార్మికుల హక్కులను ఎట్టి పరిస్థితులలోనూ రక్షిస్తామని హామీ ఇచ్చారు. అలాగే,పారిశ్రామిక సంబంధాల కార్మిక స్మృతికి తుది రూపం ఇచ్చే సమయంలో త్రైపాక్షిక సమావేశాలలో వ్యక్తమైన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

అలాగే, వేతనాల కార్మిక ముసాయిద స్మృతి పై 2015 ఏప్రిల్ 13 వ తేదీన రెండవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు కనీస వేతన చట్టం 1948, వేతనాల చెల్లింపు చట్టం 1936, బోనస్ చెల్లింపు చట్టం 1965, సమాన వేతన చట్టం 1976 చట్టం లోని సంబందిత నియమ- నిబంధనలను సమ్మిళితం చేసేందుకు ఉద్దేశించిన స్మృతిపై చర్చించారు. ఈ సమావేశంలోనూ తొలి సమావేశంలోలానే కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి ప్రతిపాదిత కార్మిక స్మృతిపై సలహాలు, సూచనలు ఇవ్వవలసినదిగా ప్రతినిధులను కోరారు.

ఇదిలా ఉండగా, పరిశ్రమల నిర్వహణ ఆకర్షణీయంగా ఉండేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం చిన్న పరిశ్రమల (ఉపాధి, ఉద్యోగ నిబంధనల నియంత్రణ) 2014 ముసాయిదా బిల్లు పై చర్చలు జరుపుతోంది. ఈ బిల్లు 40 మంది కంటే తక్కువ మంది కార్మికులు గల పరిశ్రమలను/ కర్మాగారాలను క్రమబద్ధీకరిస్తుంది. దీనికి తోడు పరిశ్రమలకు, యువతకు మరింత ప్రతిస్పందాత్మకంగా, ఉపయుక్తంగా ఉండేందుకు అప్రెంటిస్ (శిక్షణాకాల ఉద్యోగి) చట్టం 1961 కి గత సంవత్సరం సవరణలు చేసింది.

రెండవ తరం ఆర్థిక సంస్కరణలకు రాష్ట్రాలు సారథ్యం వహించాలన్న దృక్పథానికి అనుగుణంగా రాజస్తాన్ ప్రభుత్వం

పారిశ్రామిక వివాదాల చట్టం 1947, ఒప్పంద కార్మికుల చట్టం 1970, కర్మాగారాల చట్టం 1947 కు సంబంధించి చేపట్టిన మూడు ప్రధాన కార్మిక బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేసింది. పారిశ్రామిక వివాదాల చట్టానికి చేసిన ప్రధాన సవరణలలో, 300 వరకు కార్మికులు పనిచేస్తున్న కంపెనీలు, ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండానే కార్మికులకు లే అవుట్ ప్రకటించేందుకు లేదా కంపెనీని మూసి వేసేందుకు అవకాశం కలిపించే సవరణ అత్యంత కీలకమైనది. గతంలో 100 మంది కార్మికులు పనిచేస్తున్న కంపెనీలను మాత్రమే ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా లే అవుట్ ప్రకటించడం లేదా మూసి వేసేందుకు అనుమతించేవారు. ఈ సవరణతో చిన్న పరిశ్రమలకు మేలు జరుగుతుంది.

రాజస్తాన్ ప్రభుత్వం చేసిన చట్ట సవరణలలోని ఇతర అంశాలను గమనిస్తే, గతంలో ఒక ఉద్యోగి లేదా కార్మికుని ఉద్యోగం నుంచి తొలిగిస్తే, ఆ ఉద్యోగి తదనంతరం ఎప్పుడైనా అభ్యంతరం వ్యక్త పరిచే అవకాశం ఉండేది. ఇప్పుడు, అలా కుదరదు. సవరించిన పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం,ఉద్యోగం నుంచి తొలిగించబడిన కార్మికుడు మూడు మాసాలలోగా అభ్యంతరాన్ని నమోదు చేయాలి లేదంటే ఇక ఆ కార్మికునికి ఆ అవకాశం ఉండదు. సవరించిన చట్టం ప్రకారం ఒక కర్మాగారం లేదా పరిశ్రమలో కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయాలంటే సదరు కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులలో కనీసం 30 శాతం మంది అందులో సభ్యులుగా ఉంటేనే అది సాధ్యం అవుతుంది. గతంలో ఇది 15 శాతంగా ఉండేది.విద్యుత్ అవసరం లేకుండా నడిచే కర్మాగారాలలో 40 మంది కార్మికులు పని చేస్తుంటేనే సదరు కంపెనీలకు కర్మాగారాల చట్టం వర్తిస్తుంది. అలాగే, విద్యుత్ వినియోగించే కంపెనీలకు 20 మంది కార్మికులు పనిచేస్తున్నా చట్టం వర్తిస్తుంది. గతంలో ఇది సగానికి సగంగా ఉండేది. అదే విధంగా గతంలో 20 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు వర్తించే ఒప్పంద కార్మికుల చట్టం ఇప్పుడు 50 మంది కార్మికులు ఉంటేనే వర్తిస్తుంది. అదే విధంగా సవరణల అనంతరం ఇప్పుడు, రాజస్తాన్ లో పరిశ్రమలు, ఒప్పంద కార్మికులకు గల ప్రయోజనాలను ఇవ్వకుండానే తాత్కాలిక కార్మికులను ఎంతమందిని అయినా నియమించుకో వచ్చును. రాజస్తాన్ చేపట్టిన కార్మిక సంస్కరణలను ప్రముఖ ఆర్థిక వేత్తలు, ఇతరులు ఎంతగానో మెచ్చుకుంటున్నారు. అలాగే అనేక ఇతర రాష్ట్రాలు కూడా రాజస్తాన్ బాటలో నడిచే అంశాన్ని పరిశీలిస్తున్నాయి.

కార్మిక సంస్కరణల వివాదాలకు ఆవల కూడా, పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది. 2015-16 బడ్జెట్ లో లక్షల్లో ఉద్యోగాల కల్పనకు అనేక పథకాలను ప్రకటించింది. వేగంగా ఉద్యోగ కల్పన జరిగే విధంగా పన్నుల విధానాన్ని సరళతరం చేసింది. పన్నుల విధానంలో సంక్లిష్టతలు తొలిగిపోయి వ్యాపారం లావాదేవీలు సులభతరం అయితే ఉపాధి కల్పన వేగవంతం అవుతుంది. ప్రభుత్వం, "మేక్ ఇన్ ఇడియా" (భారత దేశంలో తయారీ) అన్న ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని, సమగ్ర ప్రక్రియ, విధాన పునర్ నిర్మాణానికి అనుసంధానం చేయడం ద్వారా మన దేశాన్ని ఒక ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా మలచి లక్షలాదిమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చును. మన దేశానికి వ్యాపారాలను తీసుకొచ్చేందుకు పెట్టుబడి అనుకూల విధానాలను రూపొందించడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తొలి సంవత్సరకాలంలో చాలా చక్కని సానుకూల వాతావరణాన్ని సృష్టించింది. ఇప్పుడు,ఈ విధానాలను కార్యరూపంలో పెట్టవలసిన బాధ్యత యంత్రాంగం పై ఉంది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 16 వ తేదీన ప్రారంభించిన "శ్రమయేవ జయతే" కార్యక్రమం ఒక విశిష్ట కార్యక్రమం. ఈ కార్యక్రం ప్రారంభంతో ఓ చక్కని సుపరిపాలన పుష్ప గుచ్చం (ప్యాకేజి) మొగ్గ విచ్చింది. ఈ కార్యక్రమంలో అంతర్భాగంగా ఉన్న "సులభ వర్తింపు" ద్వారా ఇంతకాలం పారిశ్రామిక అభివృద్ధికి అవరోధంగా నిలిచిన సంప్రదాయ చిక్కు ముళ్లు తొలిగి పోయి దేశంలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కలిపించ వచ్చునన్న విశ్వాసం ఏర్పడింది.

అలాగే, ఈ ప్యాకేజిలో భాగంగా ఉన్న డిజిటల్ ఇండియా, సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా పరిపాలనలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ 2014 అక్టోబర్ 16న, "శ్రమ్ సువిధ" పోర్టల్ ను ప్రారంభించింది. ఈ పోర్టల్ మంత్రిత్వ శాఖ పరిధిలోని నాలుగు కీలక విభాగాలు, కార్మికశాఖ ప్రధాన అధికారి కార్యాలయం (కేంద్రం), గనుల భద్రతా డైరెక్టర్ జనరల్ కార్యాలయం, ఉద్యోగుల భవిష్యనిధిసంస్థ, ఉద్యోగుల రాష్ట్ర బీమాసంస్థ అవసరాలను తీరుస్తుంది. **పోర్టల్ ప్రధాన లక్షణాలు:** యూనిట్లు ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా, ప్రతి యూనిట్‌కు ఒక కార్మిక విశేష గుర్తింపు సంఖ్య (యుఎల్ఐఎన్ )ను కేటాయిస్తారు, సంస్థలు స్వీయ ధ్రువీకరణ, సరళీకృత ఆదాయ పత్రాలు (రిటర్న్) ఆన్ లైన్ ద్వారా సమర్పించే సౌలభ్యం, పారదర్శక కార్మిక పరీక్షా పథకం, ఈ పథకం కంప్యూటర్ లో నిక్షిప్త పరిచిన సమాచారం, ప్రమాద సూచికల ఆధారంగా కార్మిక తనిఖీ అధికారి 72 గంటల్లో తనిఖీ నివేదికలను అందచేయవలసి ఉంటుంది. ఇక నాల్గవ ప్రధాన అంశం విషయానికి వస్తే,పోర్టల్ సహాయంతో సకాలంలో సమస్యల పరిష్కారం భరోసా ఇస్తోంది. విశేష కార్మిక గుర్తింపు సంఖ్య (యు ఎల్ ఐ ఎన్) ఇప్పటికే 9.5 లక్షల పై చిలుకు సంస్థలకు ఇవ్వడం జరిగింది. అలాగే, ఎనిమిది కార్మిక చట్టాల పరిధిలో కామన్ రిటర్న్ ఫైల్ చేసే ప్రక్రియ ఇటీవలనే, 2015 ఏప్రిల్ 24 న ప్రారభించబడింది. వ్యాపార సంస్థలు లావాదేవీలా ఖర్చును తగ్గించడంతోపాటుగా వ్యాపార సంస్థలు తమ కర్తవ్యాన్ని సులభంగా నిర్వర్తిచేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. 14 నియంత్రణ అనుమతులను ఒకే దగ్గర సమ్మిళితం చేసే ఈ - బిజ్ పోర్టల్ ను ప్రారంభించారు.

ఇప్పటికి దేశ జనాభాలో 70 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలోనే జీవిస్తున్నారు. అందుకే ప్రభుత్వం గ్రామీణ యువత ఉపాధి, ఉద్యోగ సామర్థ్యాన్ని పెంచకుండా భౌగోళిక ఆర్థిక అసమానతలు, తారతమ్యాలను తొలగించ లేమన్న వాస్తవాన్ని గుర్తించింది. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం "దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన" పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకానికి 2015-16 బడ్జెట్ లో రూ. 1500 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ పథకం పరిధిలో అర్హులైన విద్యార్థుల ఖాతాలోకి నేరుగా డిజిటల్ వోచర్ ద్వారా డబ్బు జమ చేస్తారు.

దేశం మొత్తంలో ఉన్న కార్మికులలో 92 శాతం మంది అవ్యవస్థీకృత రంగంలోనే ఉన్నారు. ఈ రంగంలోని కార్మికులకు సామాజిక భద్రత కలిపించేందుకు అవ్యవస్థీకృత కార్మికుల సామాజిక భద్రత చట్టం 2008 పరిధిలో ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డుల జారీ, నమోదుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తద్వారా అవ్యవస్థీకృత కార్మికులకు సంబందించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి పొందుపరిచే అవకాశం ఏర్పడుతుంది. తదనంతరం అవ్యవస్థీకృత రంగ కార్మికులకు ఆధార్ కార్డు సంఖ్య, బ్యాంకు ఖాతా సంఖ్యలను అనుసంధానం చేసిన గుర్తింపు కార్డులను జారీ చేస్తారు. ఈ కార్డు ఆధారంగా అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఒకే వేదిక ద్వారా సామాజిక భద్రత పథకాలను అందచేస్తారు.

వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) ప్రయోజనాలకు సంబంధించి పూర్తి స్థాయి మార్పు (పోర్టబిలిటీ)కు మార్గం సుగమం చేసే విధంగా 4.47 కోట్ల మంది కార్మికులకు యూనివర్సల్ ఎకౌంటు నెంబర్ కేటాయించారు. భవిష్యనిధి సభ్యులలో 99 శాతం మందికి చెల్లింపులు ఎలక్ట్రానిక్ విధానంలో చేయడం జరుగుతోంది. అలాగే, ఏ నెలకా నెలవారి ఖాతా వివరాలను ఎస్ఎంఎస్ ద్వారా సభ్యులకు పంపుతారు. ఒప్పంద, నిర్మాణ రంగ కార్మికులను కూడా విశేష గుర్తింపు సంఖ్య పరిధిలో చేర్చి తద్వారా వారిని కూడా సామాజిక భద్రత పరిధిలోకి తెచ్చే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

పని చేసే వయసుగల వారిలో 65 శాతం మంది, యువకులే ఉన్నారు. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న యువతలోని నైపుణ్యాలను మరింతగా మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ముందు చూపుతో "నైపుణ్య భారత్" (స్కిల్ ఇండియా) కార్యక్రమాన్ని రూపొందించింది. నైపుణ్య అభివృద్ధి కోసంగా ముందెన్నడూ లేనివిధంగా ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. యువత ఉపాధిని, ఉపాధి సామర్థ్యాన్ని పెంచేందుకు, అలాగే పనిచేసే వయసులోగల హననీయ (వనరబుల్) వర్గాలకు,అంటే శారీరక, మానసిక వైకల్యం గల వారి ఉద్యోగ,ఉపాధి సామర్థ్యాన్ని పెంచేందుకు గడచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలను, ఉపాధి సేవలను ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రభుత్వం ఎంఎస్ఎంఈ లక్ష్యంగా అప్రెంటిస్ ప్రోత్సహ యోజన కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 16 తేదీన ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న 2.9 లక్షల అప్రెంటిస్ ల సంఖ్యను రానున్న సంవత్సరాలలో 20 లక్షల సంఖ్యను దాటే విధంగా, రానున్న రెండున్నర సంవత్సరాలలో లక్ష మంది అప్రెంటిస్‌లకు మద్దతు ఇచ్చేలా 50 శాతం ఉపకార వేతనాన్ని భరించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది.

స్వయం ఉపాధిని, కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారిని ప్రోత్సహించి అలాంటి వారికి అవసరమైన సాంకేతిక- ఆర్థిక సహాయ సహకారాలను అందించేందుకు సేతు (స్వయం ఉపాధి మరియు నైపుణ్య వినియోగం) పేరిట ఒక నూతన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం బడ్జెట్ లో పేర్కొంది. సేతు, ప్రధానంగా సాంకేతిక ప్రాధాన్యత గల రంగాల్లో నూతన వ్యాపార వేత్తలకు అన్ని విధాల ప్రోత్సహం అందిస్తుంది. ఇందుకు గానూ ప్రభుత్వం నీతి అయోగ్ బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు కేటాయించింది.

ఉద్యోగ, ఉపాధి సేవలను ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా 2015 మార్చ్ లో నేషనల్ కెరీర్ సర్వీసెస్ (ఎన్సీఎస్) ప్రారంభమైంది. దీని పరిధిలో దేశ వ్యాప్తంగా తుది దశ ఉపాధి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చేదుకు వంద మోడల్ కెరీర్ సెంటర్స్ ను ఏర్పాటు చేస్తారు. 2014 డిసెంబర్ లో ప్రారంభమైన ఎన్సీవీటీ -ఎమ్మెఎస్ పోర్టల్ మరో మైలు రాయి. నిర్మాణ రంగంలో ప్రత్యేక నిర్దేశిత శిక్షణ లేకుండా పనిచేస్తున్న కార్మికులను నైపుణ్య కార్మికుల పరిధిలోకి తీసుకు వచ్చేదుకు ఉద్దేశించిన, ముందస్తు శిక్షణకు గుర్తింపు- అర్ పీ ఎల్ -(రికగ్నైజేషన్స్ అఫ్ ప్రియర్ లెర్నింగ్) మరో అద్భుత పథకం. పారిశ్రామిక శిక్షణా సంస్థలు, ఐటీఐలలో పనిచేసే బోధనా సిబ్బంది బోధనాప్రమాణాలను పెంచేందుకు దూర విద్య ద్వారా వారికి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం మరో పథకాన్ని ప్రారంభించింది.

కార్మిక విధాన నిర్ణయాలకు త్రైపాక్షిక చర్చలు ప్రామాణికంగా ప్రభుత్వం భావిస్తోంది. ఇంతవరకు ఈ ప్రాతిపదికన కేంద్ర కార్మిక - ఉపాధి మంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశాలలో మంచి చర్చ జరిగింది. 2015 జనవరి 13వ తేదీన, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ మంత్రులు, కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతోజరిగిన త్రైపాక్షిక సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర కార్మిక -ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర ప్రతిపత్తి) బండారు దత్తాత్రేయ, కార్మిక సంబంధిత విషయాల్లో భాగస్వాములైన వారందరూ క్రియాశీల పాత్రను పోషించాలని అన్నారు. చర్చల ప్రక్రియ పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ దత్తాత్రేయ కార్మిక శాఖ సామాజిక చర్చ వారసత్వాన్ని కొనసాగిస్తుందని అన్నారు.

కార్మికుల ప్రయోజనాలు సమ్మిళితమై వాటిని పరిపూర్ణంగా పరిగణన లోకి తీసుకున్నప్పుడే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్యోగపతులు (పారిశ్రామిక వేత్తలు) ఏకగ్రీవంగా అంగీకరించారు.

*తరువాయి 48వ పేజీలో...*

# సిద్ధ వైద్య విధానము

సిద్ధ వైద్యం మన ప్రాచీన వైద్యవిధానాలలో ఒకటి. ముఖ్యంగా మన దక్షిణ భారతంలోని కన్యాకుమారి (తమిళ నాడు) దీని పుట్టినిల్లు. దాని పేరే సూచించినట్లు, సిద్ధ వైద్య విధానం పరిపూర్ణతనొందిన వైద్యులతో ఆచరణలో ఉన్నది. మూడు వందల సంవత్సరాల క్రితం మొత్తం 18 మంది సిద్ధులు ఈ వైద్యవిధానానికి ఒక రూపాన్ని ఇచ్చినట్లు తెలుస్తున్నది. తమిళ భాషలో వారి అధ్యయనాలను గ్రంథస్థం చేశారు. రోగి యొక్క వయస్సు, లింగం, జాతి, అలవాట్లు, ఆలోచన విధానము, అలవాటుగా తీసుకునే ఆహారము, జీర్ణ శక్తి, శారీరక స్థితి, రోగ లక్షణాలు వంటి వాటిని అధ్యయనం చేసి వ్యాధి నివారణ విధానాన్ని నిర్ణయిస్తారు. ముందుగా, నాడి చూసి (శరీరంలోని వాత, పిత్త, కఫాల నిష్పత్తిని బట్టి) రోగ నిర్ధారణ చేస్తారు. రోగి మూత్రము, కళ్ళు, స్వరంలో తేడాలు, శరీర వర్ణము, నాలుక, జీర్ణశక్తి మొదలయినవి కూడా రోగ నిర్ధారణలో ప్రధానంగా ఉపయోగపడతాయి. ప్రకృతిలో మనకు లభించే మూలకాలు, లవణాలు, ఖనిజాలతో ప్రత్యేకంగా మందులను తయారుచేస్తారు. మరే ఇతర వైద్య విధానములోనూ కుదరని వ్యాధిని ఈ సిద్ధ వైద్యంలో నిదానింపచేసిన సంఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా పాదరసము, వెండి, విషము, సీసము, గంధకములతో ఇలాంటి ప్రత్యేక మందులను రూపొందిస్తారు. వీటివల్ల ఎలాంటి మొండి వ్యాధులయినా నివారించబడతాయి. పైగా ఎలాంటి దుష్ఫలితాలూ కూడా ఉండవు. సోరియాసిస్, కీళ్ల నొప్పులు, జీర్ణకోశ వ్యాధులు, ప్రోస్టేట్ సంబంధ వ్యాధులూ, అర్షమొలలు, పొట్టలో ఏర్పడే పుండ్లు మొదలైన అనారోగ్యాలకు ఈ విధానంలో అత్యంత ప్రతిభావంతమైన ట్రీట్మెంట్ అందుబాటులోనున్నది.

**వర్మమ్:** ఇది మరొక విధమైన ట్రీట్మెంట్. వాపు/నొప్పి ఉన్న ప్రదేశంలో నూనె పోసి మర్దనా చేయడంతో ఈ విధానంలో నొప్పి తగ్గుతుంది. తమిళనాడు రాష్ట్రంలో ఈ సిద్ధ వైద్య విధానం ఎంతో ప్రాచుర్యం పొందింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఈ సిద్ధ వైద్య విభాగము తప్పనిసరిగా ఉంటుంది. దీనిని దేశమంతా వ్యాపింపచేస్తే ఎంతోమందికి మేలు జరుగుతుంది. గత ఆరు దశాబ్దాలలో ఈ విధానం మనదేశంలో ఎంతో వృద్ధి చెందింది. ఈ విధానానికి నోడల్ ఏజెన్సీగా చెన్నైలో సిద్ధ వైద్య విద్యా సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఈ వైద్య విద్య అధ్యయనంలో జనరల్ మెడిసిన్, స్పెషల్ మెడిసిన్, పెడియాట్రిక్స్, ఫార్మకాలజి, పాతాలజీ మరియు టాక్సీకాలజీఅనే ఆరు స్నాతకోత్తర విశేషాంశాలను చేరుస్తూ ఎండి డిగ్రీని ప్రధానం చేస్తుంది. ఈ వైద్య పరిశోధనలకు, కేంద్ర ప్రభుత్వం "ఏవైయూఎస్హెచ్"(AYUSH- Ayurveda, Yoga, Unani, Siddha, Homeopathy) విభాగం క్రింద ఒక కేంద్రీయ పరిశోధనా సంస్థను కూడా నెలకొల్పింది.

**విద్యా వ్యాప్తి:** ఇతర వైద్య విద్యలలానే, ఈ సిద్ధ విద్య కూడా ప్రాణుల మీద అధ్యయనంతో క్రమంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. మద్రాసు ప్రెసిడెన్సి లో సిద్ధ వైద్య రిజిస్ట్రేషన్, డిప్లొమా చదువులు మొదలయ్యాయి. పారంపరిక సిద్ధ వైద్యులు కూడా మొదలయ్యారు. దాదాపు 1960 ల వరకూ, అల్లోపతి–సిద్ధ వైద్య విధానాల సంగమం అమలులో వుండేది. తరువాత 1964 లో తమిళనాడు లోని తిరునల్వేలి జిల్లాలో పాలయం కొట్టైలో ఒక సిద్ధ వైద్య కాలేజీని ఏర్పాటుచేశారు. బ్యాచలర్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పేరుతో ఐదున్నర సంవత్సరాల డిగ్రీ కోర్సును ప్రారంభించారు. దీనికి అదనంగా ప్రస్తుతం మూడు సంవత్సరాల స్నాతకొత్తర డిగ్రీ కోర్సు ను కూడా ఐదు అంశాలలో ప్రారంభించారు. చెన్నైలో మరో కాలేజి కూడా సిద్ధ పిజి కోర్సు ను అందచేస్తున్నది. తమిళనాడు లోని డా. ఎంజిఆర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా రెండు సిద్ధ కాలేజీలూ, ఐదు ప్రయివేటు విద్యా సంస్థలూ, కేరళ లో మరో ప్రైవేట్ విద్య సంస్థ ఉన్నాయి. ఈ విద్యాసంస్థలనుండి

**కృష్ణమాచారి,** సహ సలహాదారుడు, ఆయూష్ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం

ప్రతి సంవత్సరమూ 300 ల మంది గ్రాడ్యుయేట్లు, వంద మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ లూ ఉత్పత్తి అవుతున్నారు. పాథాలజీ, టాక్సీకాలజీ, పీడియాట్రిక్స్ వంటి ప్రత్యేక విభాగాలలో పాఠ్యాంశాలను నేడు న్యూ ఢిల్లీ లోని జాతీయ వైద్య విద్యా మండలి నిర్దేశిస్తున్నది. శ్రీలంక లోని జాఫ్నా విశ్వవిద్యాలయం కూడా ఈ కోర్సు ను అందచేస్తున్నది. పాఠ్య ప్రణాళిక లోని నాణ్యతా ప్రమాణాలను భారత ప్రభుత్వం ఎటువంటి రాజీ లేకుండా కఠినంగా అమలు చేస్తుంది. ఈ వైద్య విద్యకూ, వైద్యుల శిక్షణా కార్యక్రమాలకు AYUSH సంస్థ ఆర్థిక సహాయం చేస్తుంది. ఒక కాలేజీ నిర్మాణానికి పది లక్షల రూపాయల సహాయం చేస్తుంది.

**పరిశోధన:** కేంద్రంలో "Central Council of Research in Siddha-CCRASను ఏర్పాటు చేశారు. అలాగే వైద్యవిలువలున్న మొక్కల అన్వేషణకూ, వైద్య పరిశోధనలకు రెండు ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఎయిడ్స్, క్యాన్సర్,మధుమేహం, ఆస్మా, సంతాన లేమి మొదలైన సమస్యలపై పరిశోధనలకు కేంద్రాలనుఏర్పాటు చేశారు. ఈ పరిశోధనా సంస్థలు ప్రధానంగా, శిశు మరణాలను తగ్గించే లక్ష్యంతోప్రసూతి ముందు/ తరువాతి ట్రీట్మెంట్లు, వనమూలికలు, ఖనిజాలతో మందులు రూపొందించడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. సంప్రదాయ పరిజ్ఞానాన్ని గ్రంథస్థంచేయడం పై కూడా దృష్టి కేంద్రీకరించాయి. క్షేత్ర స్థాయి పరిశోధనలలో కొన్ని ప్రభుత్వేతర సంస్థలు కూడా సహకరిస్తున్నాయి.

**మందుల తయారీ:** చిన్న, సూక్ష్మ సంస్థలు దాదాపు 600 ల వరకూ, ఈ సిద్ధ మందుల తయారీ లో నిమగ్నమై ఉన్నాయి. తమిళనాడులోని చెన్నై, తిరునల్వేలి లలో Indian Medical Practitioners" Co-operative Pharmacy & Stores(IMPCOPS), SKM Siddha and Siddha Pharmaceuticals, Lakshmi Seva Sangh మరియు Tamilnadu Medicinal Plants Corporation Limited (TAMPCOL) వంటి సంస్థలు అవిచ్ఛిన్నంగా ప్రభుత్వ సిద్ధ వైద్యశాలలకూ, ప్రభుత్వేతర వైద్య శాలలకూ కూడా మందులను సరఫరా చేస్తున్నాయి. వీటిలో అనేక సంస్థలు మందుల సూత్రీకరణలలో కూడా చురుకుగా పాల్గొంటున్నాయి. 2002 నుండి అన్నీ AYUSH సంస్థలకూ కూడా సేవలను అందించడం కూడా అనివార్యం చేశారు. ఈ కార్యాచరణ అంతా మందులు–సౌన్దర్య సామగ్రి చట్టం 1940 కు లోబడే జరుగుతున్నది.

**ప్రపంచ గవాక్షంలో సిద్ధ:** కేవలం మన దేశంలోనే కాదు, ఈ సిద్ధ వైద్య విధానం మన పొరుగున ఉన్న శ్రీలంక, తమిళ భాష మాట్లాడే ప్రజలు ఉన్న సింగపూర్, మలేషియా, మారిషస్ లతో పాటు, ఇండోనేసియా లోని కొన్ని ప్రాంతాలలో కూడా సేవలను అందిస్తున్నది. ఇక అంతర్జాలం, సోషల్ మీడియాల పాత్ర అయితే చెప్పనే అక్కరలేదు. ఆహారం ద్వారా ఆరోగ్య నియంత్రణ, సాధారణంగా ప్రకృతిలో దొరికే మొక్కలు, మూలికల ద్వారానే మందులు అవడంతో ఈ విధానాన్ని ప్రపంచంలో ఎక్కడైనా ఉపయోగించవచ్చు. శ్వాసపై నియంత్రణ, ధ్యాన సాధన, సరైన భంగిమలు, శరీరమును మనసుతో ఏకీకృతం చేసే సాధన వంటి వాటి ద్వారా సులభ జీవన శైలితో ఆనందముగా గడపవచ్చు. నొప్పి నివారణకు చైనా వారి ఆక్యూపంక్చర్‌ను పోలి వుండే "వర్మ–తోకణం" వంటి నివారణ చర్యలు ఈ విధాన ప్రత్యేకతలు.

**గిట్టుబాటు విధానం:** ఈ విధానంలో రోగ నివారణ, మందుల వ్యయం చాలా తక్కువగా ఉంటుంది. పేదలకు కూడా అందుబాటులో ఉండటంవలన, ప్రజారోగ్య రక్షణకు దీనిని ఒక బీమాగా పరిగణించవచ్చు. అతి వేగంగా సరైన రోగ నిర్ధారణ చేయడం ఈ విధానంలోని ప్రత్యేకత. Correct diagnosis is half treatment అన్న నానుడి మనకు తెలిసిందే! ముఖ్యంగా నాడీ పరీక్ష ద్వారా రోగ నిర్ధారణ చేయడం వలన ముందుస్తు ఖరీదైన పరీక్షలు, ఉపకరణాలు, సమయం పట్టడం వంటి సమస్యలు ఈ విధానంలో ఉండనే ఉండవు. అధిక శాతం మందులు, ప్రకృతిలో దొరికే ఔషధులు, సముద్రం లో దొరికే ముత్యపు చిప్పలు, గవ్వలు, నత్త గుల్లలు, రాగి, జింకు వంటివి కావడం తో మందుల తయారీకి ఎక్కువ శ్రమ పడనక్కరలేదు.

**మందుల పేటెంట్ విధానం :** కేవలం ఈ వైద్య విధానానికే పరిమితమయిన కొన్ని "వర్మ"వంటి విధానాలు క్రమంగా జాతీయ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ విధానాలకు ప్రత్యేక గుర్తింపుతో పాటు, ప్రభుత్వ రక్షణ చర్యలు అవసరం. వీటికి పేటెంట్ హక్కులను ఇచ్చేముందు, తగిన విధంగా ప్రామాణీకరించడం అవసరం. దీనికోసం CCRAS ప్రత్యేక చర్యలను చేపడుతున్నది.

**ఇతర వైద్య విధానాలతో మేలుకలయిక:** ఈ విధానంలోని ట్రీట్‌మెంట్, మందులను ఇతర ప్రసిద్ధ విధానాలతో కలిపి ఆచరించాలి. ఎలా అంటే, మారుమూల ప్రాంతాలలోని వైద్యశాలలో ప్రభుత్వ మందులు అన్నివేళలా దొరికే అవకాశం ఉండదు. అటువంటప్పుడు, సిద్ధ మూలికా మందులను కూడా డాక్టర్లు ఉపయోగించాలి. అదేవిధంగా, మొండి వ్యాధులకు ఈ సిద్ధ వైద్య విధానం ఎంతో మేలయినది. కొన్ని కొన్ని పట్టణాలలో కూడా రాత్రివేళ సమర్థులైన డాక్టర్ల కొరత ఉండవచ్చు. అటువంటప్పుడు ఈ సిద్ధ వైద్యులను అందుబాటులో ఉంచవచ్చు.

**ప్రభుత్వ చర్యలు:** కేంద్ర ప్రభుత్వము, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వము రెండూ కూడా ఈ వైద్య విధానాన్ని ఎంతో ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా తన వంతు సహాయంగా ఈ విధానంలోని అనేక అంశాలను ప్రోత్సహిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సేవలలో సిద్ధ వైద్యులను UPSC ద్వారా ఎంపిక చేస్తున్నది.

శ్రీలంక లో ఈ వైద్య విధానం ఎంతో ప్రాచుర్యం పొందింది. మలేషియా, సింగపూర్, థాయ్‌లాండ్ లలో కూడా వంశ పారంపర్యంగా కూడా సిద్ధ వైద్యులు ప్రజలకు సేవలనందిస్తున్నారు. ■

# యునాని - స్వస్థత శాస్త్రము - నేపథ్యము

యునాని వైద్య విధానమనేది సంప్రదాయ వైద్యవిధానాలలో ఒకటి. ప్రస్తుత గ్రీసు దేశం వైద్య విధానానికి పుట్టినిల్లు. ఈజిప్టు, సిరియా ఇరాక్, ఇరాన్, చైనా, ఇండియా మరియు ఇతర తూర్పుదేశాల సమకాలీన సంప్రదాయ వైద్య విధానాల సమన్వయమే ఈ యునాని వైద్యం. ఈ విధానం సమగ్రాకృతి గల స్వభావంతో నివారణ, స్వస్థత మరియు పునరావాసం కల్పించేదై ఉంటుంది.

యునాని వైద్యవిధానము క్రీ.పూ. 4 శతాబ్దాలలో అప్పటి గ్రీసు (యూనాన్) హిప్పోక్రటస్ వైద్యుని పోషణలో ఉండేది. ఆ తరువాత ఈ విధానము అరబ్ మరియు పర్షియా దేశాలలో అభివృద్ధి చెందినది. పది శతాబ్దాల క్రితమే ఈ విధానాన్ని అరబ్బులు మన భారత ఉపఖండానికి పరిచయం చేశారు. అప్పటి నుండి ఈ విధానం ఇక్కడే ప్రాచుర్యంపొంది అత్యున్నతమైన శాస్త్రీయ అభివృద్ధిని పొంది ఇక్కడే శాశ్వత ఆవాసాన్ని ఏర్పరచుకున్నది. ఈ విధానం కొన్ని శతాబ్దాలుగా భారతీయ నాగరికతకు సమీకృతమై, ఈ రోజుకి భారత ప్రభుత్వంచే భారతీయ వైద్య విధానాలలో ఒకటిగా గుర్తింపు పొంది, మన జాతీయ ఆరోగ్య సంరక్షణా విధానాలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నది. మన ప్రభుత్వం ఈ విధానానికి అధిక నిధులు కేటాయిస్తూ, అంచెలంచెల ఎదుగుదలకు ఆసరా ఇస్తున్నది. దాని ఫలితంగా ఈనాడు మన దేశంలో ఈ వైద్య పరిశోధనా సంస్థలు, ఔషధ తయారీ సంస్థలు, వైద్యాలయాలు అనేకం ఏర్పడి జాతీయ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సంరక్షణలో తమ సేవలను అందిస్తున్నాయి. ప్రజా ఆరోగ్య విషయంలో ఎన్నో యునాని ఆసుపత్రులు, డిస్పెన్సరీలు దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో పనిచేస్తున్నాయి. యునాని వైద్య విధానాన్ని, ప్రపంచీకరణ పద్ధతి మరియు అంతర్జాతీయ సహకారంతోటి భారతదేశ హద్దులు దాటి విస్తరింపచేయడం జరిగింది. ఈ విస్తరణ అడుగులు ఎక్కడికి దారి తీశాయంటే సౌత్ ఆఫ్రికా దేశంలోని కేప్‌టౌన్‌లో యునాని వైద్యానికి పీట వేయటం జరిగింది. మరెన్నో దేశాలలో ఈ వైద్య విధానానికి చోటు కల్పించడానికి మార్గాలు పడుతున్నాయి.

యునాని వైద్య విధానంలో మూడోశకం ఆరోగ్య మరియు ఆధునిక పరిశోధనకు ఒక సంస్థను స్థాపించాలని చాలా కాలంగా అనుకుంటున్నారు. దాని అవసరాన్ని గుర్తించి, ఆయుష్ మంత్రిత్వశాఖ సూత్రప్రాయంగా అంగీకరించి ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యునినా మెడిసిన్ స్థాపించి అందులో పరిశోధనా మరియు అభివృద్ధితోపాటుగా అత్యంత నాణ్యమైన బోధనా పద్ధతి ఉండేవిధంగా దృష్టి సారించింది. ఈ సంస్థ నిర్మాణానికి ప్రణాళికా సంఘం సుమారుగా 250 కోట్లు రూపాయలు మంజూరు చేసింది.

**యునాని వైద్య మూలాలు**

యునాని వైద్య విధానానికి, దాని పేరు సూచించనట్టుగానే ప్రాచీన గ్రీసు దేశంలో పుట్టినది (ప్రాచీన గ్రీసు దేశానికి యునాన్ అని పేరు) ఈ వైద్యవిధానం మూలాధారం తాత్విక సూక్ష్మ దృష్టి మరియు శాస్త్రీయ నిర్దేశక సూత్రాలే. మానవ శరీరం ఏడు ప్రధాన భాగాలుగా నిర్మితమై ఉన్నదని చెప్పే ప్రధాన భాగాలే అతిముఖ్యమైన మూల సూత్రాలు. ఆ ఏడు ప్రధాన భాగాలు ఉమర్ –ఇ తబాయియ)గా పిలువబడతాయి. ఇవే ఆరోగ్య రక్షణకు చాలా అవసరం. ఆఏడు భాగాలు ఈ విధంగా ఉన్నాయి. 1. మూలకాలు (ఆర్కాన్) 2. గుణం (మిజాజ్) 3. ద్రవాలు (అక్లాత్) 4. అవయవాలు (ఆజా) 5. ఆత్మా (ఆర్వాహ) 6.శక్తి సామర్థ్యాలు (క్వ్యావా) 7. చర్య / పనితీరు (అఫాల్), హిప్పోక్రటస్ ప్రతిపాదించిన ధ్రువసిద్ధాంతం మరియు యునాని వైద్యవిధానం అనే సిద్ధాంతంలో మానవ శరీరం ముడి పదార్థాలతో నిర్మితమైనట్టుగా తెలియపరిచారు.

---

**ఆచార్య రెయిస్ ఉర్ రెహమాన్,** డైరెక్టర్ జనరల్, సిసిఆర్‌యుఎం, ఆయుష్ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం

1. అవయవాలుగా పిలువడే ఘనపదార్థాములు 2. ద్రవాలుగా పిలువబడే ద్రవపదార్థాలు 3. ప్రాణవాయువుగా పిలవబడే వాయుపదార్థాలు.

త్రై విషయ సిద్ధాంతం (మవలీదే – ఇ – సల్సా) ఈ విశ్వం మొత్తంకూడా అవే ఘన, ద్రవ, వాయు పదార్థాలైన ఈ మూటింటితోనే నిర్మితమై ఉన్నదని సిద్ధాంతీకరించుచున్నది. ఈ యునాని వైద్య విధానం మూడు రకాలు పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తిస్తుంది. నాడి (నబ్జ్) మూత్రపరీక్ష (భావుల్) మరియు మల పరీక్ష (బరాజ్) ఈ విధానము గాలి, నీరు, అగ్ని, భూమి అనే నాలుగు మూలకాలు మరియు రక్తము, కఫ్ళ, విరోచనము, పిత్తరసము అనబడే నాలుగు ద్రవాల సిద్ధాంతముపై ఆధారపడి ఉన్నది. ద్రవాల సమతుల్యతలో ఏమాత్రం ఆటంకం ఏర్పడినా మానవ దేహం వ్యాధికి గురికావడం జరుగుతుంది. అందుకే ద్రవాల సమతుల్యత పాటించడం ఆరోగ్యానికి ఎంతో మంది. యునాని విధానంలో వ్యాధి ప్రభావం మీద ఉద్భటించబడినది. మరి వ్యాధి స్వభావం ప్రధానమైన ద్రవాలమీద ఆధారపడి ఉంది. అందువలన ఈ విధానంలో చికిత్స తిరిగి సమతుల్య స్థితి పొందేవిధంగా మరియు వ్యాధి గుణానికి వ్యతిరేకంగా చికిత్స చేయటం జరుగుతుంది. యునాని విధానంలో నాలుగు రకాలైన చికిత్సా పద్ధతులున్నాయి. అవి ఆహార నియమ విధానం, పత్యవిధానంగా ఔషధ విధానం మరియు శస్త్ర చికిత్సా విధానం.

**ప్రాదేశిక బలము :** యునాని వైద్యవిధానము యొక్క బలము దాని సమగ్రాకృతి అనుకరణ, వ్యాధి స్వభావనుసారంగా సాగే చికిత్సా పద్ధతి మరియు ప్రాణ, ఆరోగ్య సంరక్షణకు ఉపయోగపడే ఆరు జీవిత ముఖ్య కారకాలు (అస్‌బాబ్–ఎ–సిత్తా జరూరీయా) పై ఆధారపడి ఉన్నది. అవయవాల స్వస్థత మరియు రోగనిరోధక శక్తి పెంపుదల యునాని వైద్యవిధానం యొక్క విశిష్ట లక్షణం. యునాని వైద్యవిధానం కండరాలు ఎముకలు వ్యాధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మవ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు నరముల వ్యాధులు మరియు ఇంకా తీవ్రమైన వ్యాధులు తగ్గించటంలో తిరుగులేని ఫలితాలను సాధిస్తున్నది. పత్య చికిత్సా విధానం అనేది యునాని వైద్య విధానంలో ఒక పద్ధతి. ఇది మానవ శరీరంలో ఉన్న మలిన ద్రవాలను బయటికి పంపి, జీవనానికి అవసరమైన ఆరు ముఖ్య కారకాలలో మార్పులు తేవడం ద్వారా పనిచేస్తుంది. రోగ నివారణకు అచ్చుగా ఈ విధానాన్నే కానీ లేక ఔషధ సేవనంతోపాటుగా కానీ ఉపయోగిస్తారు.పత్య విధానం (ఇలాజ్ – బిత్ –తద్బీర్) ద్వారా నొప్పులు మరియు చర్మ రుగ్మతలను తక్కువ ఔషధ సేవనం ద్వారా నివారించవచ్చు. ఈ పత్య విధానం యునానీ వ్యవస్థలో మిగిలిన విధానాలతో భిన్నంగానూ ముఖ్యమైనదిగానూ అయి ఉన్నది. అతి తీవ్రమైన రుగ్మతలైనటువంటి క్షయ, క్యాన్సర్, ఎయిడ్స్ వంటి రోగాలు దీర్ఘకాలిక చికిత్సా విధానంతో రోగనిరోధక శక్తిని ప్రేరేపించే కమీరా ముర్వరీద్ , జవహర్ మొహ్ర వంటి ఔషధాలతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్సు లేకుండా జీవితకాల ప్రమాణాలను పెంపొందించుకోవచ్చు. యునాని వైద్య విధానం తీవ్రమైన వ్యాధులైనటువంటి ప్రమాదకర రోగాలు అల్సర్, శ్వాసకోశ వ్యాధులైన అస్తమా, బ్రాంకైటిస్, కండరాల ఎముకలు వ్యాధులైన ఆర్థరైటిస్, నరాల వ్యాధులైన పక్షవాతం, హృద్రోగములైన అధిక రక్తపోటు గుండెనొప్పి మరియు ఊబకాయం, చక్కెర వ్యాధుల వంటివి యునాని వైద్యవిధానం ద్వారా చాలా వరకు నివారించుకొనుటకు వీలు కలదు. శృంగార పరమైన సమస్యలకు కూడా యునానీ వైద్యవిధానంలో చక్కటి చికిత్స ఉన్నది.

**భారతదేశంలో యునాని విద్య :** యునాని విద్య మరియు ప్రాక్టీసు, భారత వైద్యవిధాన కేంద్ర సంఘం (1970 భారత వైద్యవిధాన చట్టం) కింద స్థాపించబడిన సిసిఐఎం పర్యవేక్షణలో ఆ సంఘానికి లోబడి జరుగుతుంది. ఐదున్నర సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు యునానీ వైద్యంలో చేస్తే ఐఎంసిసి ద్వారా బియుఎంఎస్ , 1995 రెగ్యులేషన్‌కి లోబడి ఇవ్వడం జరుగుతుంది. 3 సంవత్సరాల పోస్టు గ్రాడ్యుయేసన్ కోర్సుకి ఎండి / ఎంఎస్ డిగ్రీ ఐఎంసిసి రెగ్యులేసన్స్ 2007కి లోబడి ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం భారతదేశంలో 42 గుర్తింపు పొందిన సంస్థలు ఈ యునాని వైద్య విద్యలో అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సును అందిస్తున్నాయి. అయితే వీటిలో వివిధ విద్యా సంస్థలు పోస్టు గ్రాడ్యుయేషన్‌కోర్సుని కూడా అందిస్తున్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్, బెంగుళూరు క్రింద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్ మరియు విజయవాడ యూనివర్సిటీ హైదరాబాద్ క్రింద గవర్నమెంట్ నిజామియా టిబియా కాలేజీ పిహెచ్‌డికి కూడా అనుమతిస్తున్నాయి.

**ఆరోగ్య సంరక్షణలో యునాని పాత్ర :** దేశవ్యాప్తంగా 50,475 మంది రిజిస్టర్లు ప్రాక్టీషనర్లు దేశంలోని అన్ని ప్రాంతాలలో యునాని వైద్యాన్ని అందిస్తున్నారు. 3744 పడకలతో 259 యునాని వైద్య ఆసుపత్రులున్నాయి. దేశవ్యాప్తంగా 1483 డిస్పెన్సరీలు ఉన్నాయి. ఇండియన్ మెడిసిన్ & హోమియోపతి 2002ని అనుసరించి జాతీయ విధానం ద్వారా ప్రాథమిక ఆరోగ్య రక్షణలో భాగంగా యునానీ వైద్యవిధానాన్ని పొందుపరచడం జరిగింది. 11,540 మంది ఆయుష్ డాక్టర్లను, యునాని వైద్యవిధానంతోపాటుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆయుష్ ప్రాక్టీషనర్లు, యునాని వైద్య విధానంతోపాటుగా సంతాన సాఫల్యం, బాలల ఆరోగ్యం పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకై నియమితులై ఉన్నారు.

**ఆధునిక పరిశోధన మరియు అభివృద్ధి :** యునాని వైద్యంలో పరిశోధన మరియు అభివృద్ధి అన్నది సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసర్చ్ ఇన్ యునాని మెడిసిన్ (సిసిఆర్‌యుఎం) చేతిలో ఉన్నది. ఈ సంఘం గత మూడున్నర దశాబ్దాలుగా పెద్ద సంస్థగా వెలుగొందుతూ ఈ యునానీ వైద్య విధానాన్ని దాని శాస్త్రీయ ప్రాముఖ్యతను వెలుగులోకి తెచ్చింది. సిసిఆర్‌యుఎం 1979 జనవరి 10వ తేదీన యునానీ వైద్యవిధానంలో పరిశోధనలకోసం స్థాపించబడినది. సిసిఆర్‌యుఎం న్యూఢిల్లీ ప్రధాన

కార్యాలయంగా ఉంటూ దేశవ్యాప్తంగా 23 శాఖలను కలిగి ఉంది.

ఈ సంస్థ యంత్రాంగంలో రెండు యునానీ కేంద్ర పరిశోధనా సంస్థలు హైదరాబాద్, లక్నో కేంద్రాలుగా, చెన్నయ్, బద్రక్ , పాట్నా, న్యూఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అలీఘడ్ మరియు శ్రీనగర్ కేంద్రాలుగా 8 రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్, న్యూఢిల్లీ, కేంద్రంగా్ాక లిటరరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్, ఒక డ్రగ్ స్టాండర్డజేషన్ ఇన్‌స్టిట్యూట్, ఘజియాబాద్, రెండు రీజనల్ రీసెర్చ్ సెంటర్స్ ఆఫ్ యునాని మెడిసిన్, ఆరు క్లినికల్ రీసెర్చ్ యూనిట్స్ భూపాల్, బుర్హాపూర్, మీరట్, బెంగుళూరు, కర్నూలు, ఎడత్లా, డ్రగ్ స్టాండరైజేషన్ రీసెర్చ్ యూనిట్ , న్యూఢిల్లీ, కెమికల్ రీసర్చ్ యూనిట్ అలీఘర్, క్లినికల్ రీసెర్చ్ పైలట్ ప్రాజెక్ట్ ఇంపాల్, మణిపూర్, రెండు డే లోకేషన్ సెంటర్స్ న్యూఢిల్లీలోఉన్నాయి.

ఔషధ పరిశోధనలో భాగంగా సిసిఆర్‌యుఎం ఔషధ చర్య మరియు సంరక్షణలో భాగంగా 130 ఏక ఔషధం మరియు 120 ఔషధాల తయారీ, 30 రకాల వ్యాధులపై పరిశోధన జరుపుతున్నది. సిసిఆర్‌యుఎం కాలానుగుణ వ్యాధులకు మందుల కిట్‌ను అభివృద్ధి చేయటం జరిగింది. ఆ కిట్ ఎన్ఆర్‌డిసి ద్వారా బయట మార్కెట్‌లో కొనుక్కోవటానికి అవకాశం ఉంది. సిసిఆర్‌యుఎం వృద్ధుల ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించి వారికోసం ఒక ప్యాకేజీని కూడా రూపొందించడం జరిగింది. ఈ కౌన్సిల్ చర్మ వ్యాధులపై కూడా యునానీ వైద్య విధానంలో పరిశోధనలు చేపట్టింది.

**సంయుక్త పరిశోధనలు**

సిసిఆర్‌యుఎం దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థలయిన CSIR, AIIMS, ICMR, NRDC, NACO etc లతో కలిసి సంయుక్తంగా యునాని వైద్య విధానంపై పరిశోధన సాగించేందుకు ముందడుగు వేసింది. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంప్రదాయ వైద్య విధానాలను యునానీ వైద్యంతోపాటుగా అభివృద్ధి పరిచేందుకు విదేశాలతో సహకార ఒప్పందాలను కుదుర్చుకుంటున్నది. ఈసంయుక్త పర్యవేక్షణా విధానంలో భాగంగా ఏప్రిల్ 2009న యూనివర్సిటీ ఆఫ్ మిస్సిసిపిలో భారత్ అమెరికాలు సంయుక్తంగా సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఇండియన్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ (సిఆర్ఐఎస్ఎం) ను ఆయుష్ మంత్రిత్వశాఖ ద్వారా స్థాపించడం జరిగింది. ఈ సిఆర్ఐఎస్ఎం స్థాపన వెనుక ఆయుష్ శాఖముఖ్య ఉద్దేశ్యం, మన వైద్య విధానాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియపరిచి, మన సంప్రదాయ వైద్యవిధానాలలో ప్రపంచపు అధునాతన పరిశోధనలను మేళవించి మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యం. ఆయుష్ శాఖ మరియు Hpomal Centre for natural products research (NCNPR), University of Missisipi, usaల సంయుక్త పరిశోధనలతో మన భారతీయ సంప్రదాయక వైద్య విధానానికి శాస్త్రీయ అర్హత ప్రపంచ వ్యాప్తంగా సాధించి మన భారత వైద్య విధానాలైన ఆయుర్వేద సిద్ధ, యునానీ వైద్య విధానాలను, వాటి పరిశోధనా సారాలను తెలియపరచటమే ప్రముఖ లక్ష్యంగా ఏర్పడినది.

ఆయూష్ మంత్రిత్వశాఖ ఔషధ మొక్కల సంరక్షణ మరియు వాటా సాగుకోసం, వాటిని పర్యవేక్షించటం కోసం నేషనల్ మెడికల్ ప్లాంట్స్ బోర్డుని స్థాపించింది. మన దేశంలో ఇండియన్ మెడిసిన్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ (ఐఎంపిసిఎల్ మోహన్ ఉత్తరాఖండ్ భారత ప్రభుత్వ సంస్థతో పాటు మరిన్ని లైసెన్స్ కలిగిన యునానీ ఔషధ తయారీ ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు ఆసుపత్రులకు తమ ఔషధాలను అందిస్తున్నాయి.

**ఔషధ ప్రమాణీకరణ మరియు ఔషధ హక్కులు**

CCRUM, Unani Pharmacopeia Committee యొక్క సాంకేతిక మార్గనిర్దేశకంలో 298 సింగిల్ మరియు 100 కాంపౌండ్ ఔషధాలను అభివృద్ధి చేసింది. వైద్యంలో 277 సింగిల్ డ్రగ్ ప్రమాణీకరణాలను ( 5 భాగాలుగా) ప్రచురించింది.

నేషనల్ ఫార్ములా ఆఫ్ యునాని మెడిసిన్ ( 5 భాగాలుగా 1228 తయారీ విధానాల ప్రమాణాలను కలిగి ఉన్నది). సిసిఆర్‌యుఎం నిర్వహించిన పరిశోధనలలో 8కి ఇండియా పేటెంట్ ఆఫీస్ నుండి పేటెంట్లు లభించినవి. ఇంకా 46 దరఖాస్తులు ఇండియన్ పేటెంట్ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్నవి. దీని ఆధారంగా ఈ సంఘం 2 పుస్తకాలను ప్రచురించినది. ఫిజియో కెమికల్ స్టాండర్డ్ ఆఫ్ యునాని ఫార్ములేషన్ అనే పుస్తకంలో యునానీ తయారీలో ఏకవిషయకాలంతో ప్రచురించినది. ఈ పుస్తకం నాలుగు భాగాలుగా ఉండి, 350 కాంపౌండ్ యునానీ ఔషధాల విధానాలను కలిగి ఉంటుంది. ఇంకొక ప్రచురణ స్టాండర్టరేజేషన్ ఆఫ్ సింగిల్ డ్రగ్స్ ఆఫ్ యునానీ మెడిసిన్ ఈ ప్రచురణ అయిదు భాగాలుగా ఒక్కొక్క భాగంలోనూ 50 సింగిల్ డ్రగ్స్ ప్రమాణాలను తెలియపరుస్తూ ప్రచురణ చేయడం జరిగింది. ఈ సంఘం కెమిస్ట్రీ ఆఫ్ యునాని మెడికల్ ప్లాంట్స్ & కెమికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ సమ్ కామన్ యునాని మెడికల్ ప్లాంట్స్ అనే పేరుతో ఇంకొక ప్రచురణ కూడా చేసింది. ఈ సంఘం 1978 నుండి ఇప్పటి వరకు అనేక సార్లు అనేక రాష్ట్రాలలో మారుమూల అటవీ ప్రాంతాలలో సర్వేక్షణ జరిపింది. ముఖ్యంగా ఆటవిక తెగలు ఉన్న ప్రాంతాలలో ఈ సర్వేక్షణ జరిపింది. ఈ సంఘం ఆ సర్వేక్షణ నివేదిక ఆధారంగా వివిధ ఔషధ మొక్కలను స్వచ్ఛందంగా పరిశోధనకు అందించే ఉద్దేశ్యంతో సాగుచేయడం మొదలుపెట్టింది. ఈ మొక్కలలో అతిలాల్ గుల్నర్ ఫార్సీ, కాస్నీ, బాబ్చీ, సుదాచ్, అచల్, అజ్వైన్, కుర్సనీ, అశ్వగంధ మొదలగునవి ఉన్నాయి.

సంప్రదాయక యునానీ సాహిత్యంలో వివిధ ఔషధ మొక్కల వివరణ ఇవ్వడం జరిగింది. ఈ అనుకోని పరిణామాలు అన్నీ అనేక మంది జీవించటానికి కారణాలు అవుతున్నాయి. సరైన ఔషధ తయారీకి స్వచ్ఛమైన ముడి సరుకు, దినుసులు అవసరం అవుతాయి. ఒక వైపు వాటి ఉనికి కూడా పసిగట్టలేని ఔషధ మొక్కలున్నాయి. ఈ విషయాలను పరిగణలోకి తీసుకుని సిఆర్ఐయుఎం హైదరాబాద్‌లో యునానీ మొక్కల పెంపకానికి వాటి సాగుకు పూనుకుంది. ముఖ్యంగా పరిశోధనలో వాడే ఔషధ మొక్కలను సాగుచేయడం జరుగుతుంది.

యునానీ ఔషధ మొక్కల ఉనికిని గొప్పదనాన్ని చాటే క్రమంలో భాగంగా సిసిఆర్‌యుఎం తన అలీఘర్, హైదరాబాద్, చెన్నయ్, శ్రీనగర్‌లలోని తన కేంద్రాలలోని నర్సరీలలో ఈ ఔషధ మొక్కలను సాగుచేయడం జరుగుతుంది. వివిధ అటవీ ప్రాంతాలలో జరిపిన జీవ వృక్ష శాస్త్ర సర్వేక్షణ ఆధారంగా వాటి సమాచారాన్ని ప్రాంతాల వారీగా క్రోడీకరించి ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశం, కాశ్మీర్ హిమాలయాలు, ఉత్తర భారతదేశం –2, ఒరిస్సా –2, దక్షిణ భారతదేశం –2) వ్యూహం రచించడమైనది.

**సంప్రదాయక విజ్ఞాన అంకాత్మక గ్రంథాలయం**

భారత ప్రభుత్వంలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మరియు ఆయుష్ శాఖ మరియు కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చ్‌ల సమన్వయ స్థాపనే సంప్రదాయక విజ్ఞాన అంకాత్మక గ్రంథాలయం. ఇది సిఎస్ఐఆర్ తరుపున భారత ప్రభుత్వం విజ్ఞాన సాంకేతిక శాఖ నుండి అమలు చేయబడుతున్నది. దీనిని సాంప్రదాయక యునానీ తయారీ జీవచౌర్యం మరియు దుర్వినియోగం కాకుండా ఉండటకు ఉద్దేశించి స్థాపించడమైనది.

ఈ సంప్రదాయక విజ్ఞాన అంకాత్మక గ్రంథాలయాన్ని, ఆయుష్ మంత్రిత్వశాఖ మరియు సిఎస్ఐఆర్ సంయుక్తంగా వ్యవస్థ ఈ వ్యవస్థ స్థాపన యొక్క ముఖ్య ఉద్దేశ్యము ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంప్రదాయక వైద్యవిజ్ఞాన సంపద దుర్వినియోగం అవకుండా చూడడమే. ఈ గ్రంథాలయంలో 1,54,015 యునానీ వైద్య విధానాలను పొందుపరిచారు.

**యునానీ ఔషధ పరిశ్రమ**

భారత ప్రభుత్వ సంస్థ ఇండియన్ మెడిసిన్ ఫార్మాస్యూటికల్ కార్పోరేషన్ లిమిటెడ్ కు అందనంగా 485 లైసెన్సు కలిగిన యునానీ ఔషధ తయారీ సంస్థలు ఉన్నాయి. ఇవన్నీ ఔషధ మరియు సౌందర్య సాధన చట్టం 1440 కి లోబడి, ఉత్తమ తయారీ పద్ధతులను క్రోడీకరించుకొని ఉత్పత్తి సాగిస్తాయి. ఔషధ ప్రామాణికాలను అర్హత కలిగినటువంటి సంస్థలు చూసుకుంటాయి.

**ప్రాంపంచిక దృశ్య వివరణ**

యునానీ వైద్య విధానం ప్రపంచంలో పలుచోట్ల పలు రకాలుగా పిలువబడుతున్నది. భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక మరియు సౌత్ ఆఫ్రికా – యునాని వైద్యం లేక యునాని టిబ్

ఇరాన్ – టిబ్ –ఆ– సున్నతి ( సాంప్రదాయకవైద్యం)

పాకిస్తాన్ – తూర్పు వైద్యం

చైనా 6 యుఘర్ వైద్యం

యుఎఇ – సంప్రదాయక ప్రోత్సాహక మరియు ప్రత్యామ్నాయ వైద్యం)

కువైట్ – ఇస్లామిక్ వైద్యం


**యోజన**

జూలై 2015 సంచిక **"అంతర్జాతీయ సంబంధాలలో నూతన అధ్యాయాలు"** అనే అంశంతో వెలువడుతుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040–23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

*– సీనియర్ ఎడిటర్*


**ఉపసంహారం** : యునానీ వైద్యం రోగనివారణ విషయానికంటే ముందుగా శరీర ధారుఢ్యం పరిగణలోకి తీసుకునే సమగ్రాకృతి గుణం కలిగినది. ఈ వైద్య విధానం శాస్త్ర సిద్ధాంతాలు, ప్రకృతి స్వభావ తాత్వికలతో కూడిన, మానవుని ఆరోగ్యాన్ని సంరక్షించే ఒక గొప్ప కళ. భారతదేశం గొప్ప జీవావరణం వైవిధ్యమైనది. ఈ దేశపు వైద్య విధానాలు, భారతదేశపు వైవిధ్యాన్ని చాటుతాయి. భారతదేశంలో ఇతర వైద్య విధానాలతో పాటుగా యునాని వైద్య విధానం కూడా తన ఉనికిని చాటుకొని వైవిధ్యంగా భాసిల్లుతున్నది. యునానీ వైద్యం దేహంలో వివిధ రకాలుగా (ఆరోగ్యం మరియు వ్యాధి నిరోధకం) పనిచేసే ఒక గొప్ప వైద్యవిధానము భ్రమ అనే తలంపు నుంచి ప్రజలను బయటకు తెచ్చి తన బోధనలలో 16వ శతాబ్దము వరకూ ఆధునిక వైద్య విధానంలో మమేకమయ్యేట్లుగా చేశాడు. ఒక వైపు అరబ్బులు పర్షియన్లు యునానీ వైద్య విధాన మూలాలను అభివృద్ధి చేసుకుంటుంటే, భారతీయ వైద్య పండితులు భారతావనిలో దాని ప్రాముఖ్యాన్ని గొప్పతనాన్ని తెలియచెప్పి భారతదేశ భూభాగంలో దాని గొప్పతనాన్ని చాటారు. ఆయుర్వేదం మరియు యునాని వైద్యవిధానాల మధ్య వైజ్ఞానిక పంపకాలు జరిగేవి. స్వభావ చర్యల దృష్ట్యా యునానీ వైద్య విధానంలో ఆయుర్వేదం నుండి చాలా విషయాలు సమీకృతించబడినవి. భారతీయ వైద్య పండితుల సృజానత్మకతను హకీం ఆజాం ఖాన్ మరియు హకీం అజ్మల్ ఖాన్‌ల పరిశోధనా అభివృద్ధి తోడయింది. ఇది భారతదేశపు వారసత్వపు ఆస్తిగా అవ్వడానికి దోహదపడింది. ఈ యునానీ వైద్యవిధానానికి భారతదేశంలో గొప్ప సంతృప్తికరమైన చరిత్ర ఉంది. ఈనాడు యునానీ వైద్య విధానానికి సంబంధించినంత వరకూ భారతదేశం, ఈ విధానాన్ని అవలంభిస్తున్న దేశాలలో అత్యుత్తమంగా నిలబడింది. ఈ దేశానికి చాలా పెద్ద అభివృద్ధి చెందిన విద్యా వ్యవస్థ, గొప్ప ఆరోగ్య సంరక్షణా ఏర్పాట్లు, అత్యాధునికమైన పరిశోధనా నాణ్యమైనా ఔషధ తయారీ కలిగి ఉంది. ప్రపంచ దేశాలన్నీ ఈ యునానీ వైద్య విధానంలో భారతదేశ సహాయ సహకారాలను కోరే దశకు చేరింది. ■

## జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా...

# యోగ : చిత్త వృత్తి నిరోధ

ఉపోద్ఘాతం : అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం ఆరోగ్యమంటే సంపూర్ణమైన భౌతిక, మానసిక మరియు సామాజిక శ్రేయస్సు. అంతేకానీ కేవలం వ్యాధులు గాని జబ్బులు గాని లేకుండా ఉండటం కాదు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పరిఢవిల్లుతున్న 21వ శతాబ్దంలో మనిషి తనకు తాను గొప్పలు పోయినా, అపరిమితమైన రసాయనాల వల్ల శారీరక ఆరోగ్యాన్ని, విపరీతమైన ఒత్తిడి వల్ల మానిసిక ఆరోగ్యాన్ని కోల్పోతున్నాడు. మార్స్ గ్రహం మీదకు ఉపగ్రహాలు పంపిస్తున్నా, మనిషి తన మనస్సును అదుపుచేయలేక ఒత్తిడికి గురౌతున్నాడు. బాహ్య, ప్రపంచాన్ని శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో అదుపు చేయగలుగుతున్న మనిషి తన అంతరంగాన్ని అదుపు చేయడానికి దారి వెతుకుతున్న సమయంలో...

ఐక్యరాజ్యసమితి సాధారణ సభా సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రసంగిస్తూ "ప్రాచీన భారతదేశం ప్రపంచానికి అందించిన అపురూపమైన కానుక యోగ ప్రపంచం యొక్క భౌతిక, మానసిక మరియు సామాజిక శ్రేయస్సు సాధించడంకోసం యోగా ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి యోగా నిర్వహించుకోవడానికి ఒక అంతర్జాతీయ దినం ఉండాలి అన్న విన్నపం మేరకు 170 దేశాలకు పైగా మద్దతుతోజూన్ 21ని అంతర్జాతీయ యోగా దినంగా పాటించాలని నిర్ణయిస్తూ ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 11, 2014న ప్రకటించింది.

ఈ సందర్భంలో యోగా యొక్క ఆవిర్భావం, యోగా అంటే ఏమిటి? దాని మూల సూత్రాలు, యోగ పాటించడానికి కావాల్సిన అర్హతలు, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలు, ముఖ్యంగా యోగ వలన లాభ నష్టాలు మరియు ఈ తరుణంలో భారతదేశం నిర్వహించాల్సిన పాత్ర మరియు బాధ్యతల గురించి వివరంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**ఆవిర్భావం :** యోగ అనేది 6వేల సంవత్సరాల నుంచి భారతదేశంలో అనుసరిస్తు వస్తున్న భౌతిక, మానసిక, ఆధ్మాత్మిక విధానం. దీనిని సింధులోయ నాగరికతలో బయటపడిన పశుపతి (శివుడు) ముద్రలు ఈ అంశాన్ని నిరూపిస్తున్నాయి, దీనికి ఉపనిషత్తులు, పతంజలి యోగ సూత్రాలు, భగవద్గీత వంటివి ఆధారంగా నిలుస్తున్నాయి.

**యోగ అంటే ఏమిటి?**

యోగ అను పదం యుజ్ అనే సంస్కృత ధాతువు నుండి పుట్టినది. యుజ్ అంటే కలయిక దేనితో దేనికి కలయిక అనగా పరమాత్మతో జీవాత్మ కలయిక (లౌకిక అర్థంలో దేహం మరియు మనస్సుల యొక్క కలయిక)

**మూలసూత్రాలు**

6 వేల సంవత్సరాల చరిత్ర ఆధారాలు లభిస్తున్నప్పటికి ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్నవి. పతంజలి మహర్షి (క్రీస్తుపూర్వం 2వ శతాబ్దం) 196 సూత్రాలలో క్రోడీకరించిన పతంజలి యోగ సూత్రాలు. సమాధి, సాధన, విభూతి మరియు కైవల్యం అను నాలుగు ఆదాలుగా విభజించిన తన యోగ సూత్రాలలో కైవల్య సిద్ధికి అష్టాంగయోగం అను 8 అంగాల సాధనను సూచించారు.

1. **యమ :** అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం మరియు అపరిగ్రహం, ఇవి సంఘ పరమైన విలువలకు సంబంధించినవి.
2. **నియమం :** శౌచం, సంతోషం, తపస్సు, స్వాధ్యాయం మరియు ఈశ్వర ప్రణిదానం ఇవి వ్యక్తిగత విధులకు సంబంధించినవి

**కె. రాజేష్ కుమార్,** జూనియర్ రీసెర్చి ఫెలో, తత్వశాస్త్ర విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ

3. **ఆసనం (యోగసనాలు :**ఇవి శరీరంపై అదుపు సాధించడానికి.

4. **ప్రాణాయామం :** అనగా శ్వాసనియంత్రణ ద్వారా మనో నియంత్రణను సాధించడం.

5. **ప్రత్యాహారం :** ఇంద్రియ నిగ్రహం ద్వారా మనస్సును అతర్ముఖం చేయడం.

6. **ధారణ :** ఏకాగ్రత సాధించడం

7. **ధ్యానం :** వ్యవధిలేని ఏకాగ్రత ద్వారా ఆత్మవలోకనం చేసుకోవడం.

8. **సమాధి :** అత్యున్నతమైన చైతన్యస్థితి సాధించడం. (దీనినే మనం కైవల్యం అని చెప్పవచ్చు)

ఈ ఎనిమిది అంగాలు మెట్లలాంటివి. యమంతో మొదలు పెట్టి ఒక్కొక్క మెట్టు సాధన చేస్తేగాని సమాధి సాధ్యపడదు. ఎన్నో విధాలైన యోగాలు ఉన్నప్పటికీ (ఉదా: భక్తియోగం, కర్మయోగం, జ్ఞానయోగం) ఇది యోగాలకు రాజుగా రాజయోగం అని పిలువబడుతున్నది. ప్రపంచంలో ఉన్నటువంటి యోగ సాధనలు ఏదో ఒక విధంగా దీనిపై ఆధారపడినవే.

**సాధనకు అర్హత ఏమిటి?**

విశ్వజనీనమైన యోగ సాధనకు మొట్టమొదట కావాల్సిన అర్హత మనిషిగా జన్మించడం. ఇది మనందరికి ఉన్నది. దీనికి పతంజలి జాతి కుల లింగబేధాలు లేకుండా సర్వమానవాళి ఆచరించవచ్చని సెలవిచ్చారు. ఎలా చేయాలి, ఎప్పుడు చేయాలి అన్న ప్రశ్నకు ఖాళీ కడుపుతో సంధ్యాసమయాల్లో చేయటం ఉత్తమమని పేర్కొన్నారు. (సూచన : అనుభవజ్ఞులైన గురువుల దగ్గర వారి సూచనల మేరకు యోగా పాటించినట్లయితే అత్యుత్తమ ఫలితాలు పొందవచ్చు. చిన్న చిన్న రుగ్మతలు తగ్గడం దగ్గర నుంచి సమాధి స్థితి పొందడం వరకు ఎవరైనా సాధన చేయవచ్చు).

**ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలు**

- చాలా కాలంగా ప్రపంచంలో ఎన్నో యూనివర్సిటీలు, సంస్థలు ప్రయోగాలు చేపడుతూ ఎన్నో విలువైన అంశాలు వెలువరిస్తున్నాయి.
- సూర్యనమస్కారాల వల్ల 95-97శాతం కండరాల కదలికలు సాధ్యమైనట్టు నిరూపించబడింది.
- ప్రాణాయామం వల్ల నాడీ శుద్ధి జరిగి శరీరంలో ఉన్న కణాలు మరియు డిఎన్ఎ చైతన్యవంతమైనట్లు ఎఐఎంసి (ఆలిండియా మెడికల్ కౌన్సిల్) జరిపిన పరిశోధనలో తేలింది.
- బెనారస్ హిందు యూనివర్సిటీ జరిపిన పరిశోదనలో యోగా పాటించడం ద్వారా రక్తనాళాలు వెడల్పయి తద్వారా రక్త సరఫరా జరిగి గుండె జబ్బులు తగ్గినట్లు తెలుసుకున్నారు.
- హరిద్వార్‌లోని దేవ సంస్కృతి స్టేట్ యూనివర్సిటీజరిపిన పరిశోధనలో దీర్ఘకాలం యోగ సాధన ద్వారా వృద్ధాప్య లక్షణాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.

**ప్రయోజనాలు**

- పట్టణ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో బయట జాగింగ్ చేయలేని వాళ్ళు మరియు కాలుష్యం బారినపడకుండా ఉండటానికి ఇంటి వరండాలో కాని దాబాపైనా కాని యోగాసనాలు వేసుకోవచ్చు.
- యోగాసనాల ద్వారా శారీరక ఆరోగ్యం, ప్రాణాయామం ద్వారా మానసిక శాంతి చేకూరుతాయి.
- ఒత్తిడిని తగ్గిస్తుంది.
- ఆత్మన్యూనతను పాలద్రోలి ఆత్మ విశాసాన్ని పెంచుతుంది.
- అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.
- మధుమేహాన్ని కంట్రోల్‌లో పెడుతుంది.
- గుండెకు సంబంధించిన రోగాలను తగ్గిస్తుంది.
- ఉబ్బసానికి మంచి మందు
- ఆసనాలలో వజ్రాసనం ఎసిడిటిని తగ్గిస్తుంది. శఆంకాశనం కాలేయ సమస్యలను పారద్రోలుతుంది. తాడాసనం వెన్నునొప్పిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.
- ప్రపంచంలో 75శాతం వ్యాధులకు మనస్సు ప్రధాన కారణం. మనస్సును నియంత్రించడం దీనికి ఏకైక మార్గం. ప్రాణాయామం తో శ్వాస నియంత్రణను, శ్వాసతో మనోనియంత్రణను, మనస్సుతో ఆలోచనలను అదుపులో ఉంచుకోవచ్చు.

**భారతదేశ పాత్ర**

యోగాను ప్రపంచమంతా అంగీకరించిన నేపథ్యంలో దానిపై పరిశోధనకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేసి దాని అంతరార్థాలను ప్రయోజనాలను వెలికి తీసి ప్రపంచ శ్రేయస్సుకు తద్వారా ప్రపంచ శాంతికి వినియోగించగల అవకాశాలను భారతదేశం అంది పుచ్చుకోవాలి.

**ముగింపు :** ప్రస్తుతం ప్రపంచంలో ఎన్నో దేశాలు యోగా పాటిస్తున్నప్పటికి యోగ అంటే ఆసనాలు అని మాత్రమే అవగాహన చేసుకుంటున్నారు. ఇవి కేవలం శారీరక ఆరోగ్యానికి మాత్రమే పనికొస్తాయి. అయితే మానిసక ఆరోగ్యానికి కావాల్సినటు వంటి ప్రాణాయామం, ధ్యానం లాంటివి పాటించడానికి వారికి ఇంకొంత సమయం పడుతుంది. ఈ తరుణంలో భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆధ్యాత్మికతను అందిపుచ్చుకున్న యువత యోగా యొక్క నిజమైన అర్థాన్ని, అంతరార్థాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి. అప్పుడే ప్రపంచానికి భారతదేశం అందించిన కానుకగా యోగ తనకు తాను నిరూపించుకోగలుగుతుంది. ■

# ప్రిలిమ్స్ శంఖారావం

దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన సివిల్ సర్వీస్‌లో ఎంపికకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సంవత్సరకాలంపాటు ఒక పకడ్బందీ ప్రణాళికను తయారు చేస్తుంది. ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ అనే మూడు సర్వీసులు ప్రధానం. వీటికి తోడు ఐఎఫ్ఓఎస్ కూడా ఉంది. ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఎపిఎస్ లకు క్యాడర్ ఎలాట్‌మెంట్ ఉంటుంది. ఎంపిక చేసేటపుడు ఆయా రాష్ట్రాలకు కేటాయిస్తారు. వారి సర్వీసు ఉన్నంతకాలం వారు ఆరాష్ట్రంలోనే పనిచేయాలి. మధ్యలో కేంద్ర సర్వీసులకు వెళ్లడం డిప్యూటేషన్) ఇతర రాష్ట్రాలకు డిప్యూటేషన్‌పై వెళ్ళడం జరుగుతుంటుంది. 2013 నుండి ఇండియన్ ఫారెస్టు సర్వీసుకు కూడా ఐఎఎస్‌తోబాటు ప్రిలిమ్స్ వ్రాసే విధానాన్ని ప్రవేశపెట్టారు.

ప్రిలిమ్స్ పరీక్షలు 23 ఆగస్టు 2015న దేశవ్యాప్తంగా జరుగుతాయి. ప్రిలిమ్స్ అభ్యర్థుల నుండి మెయిన్ పరీక్షలకు ఖాళీల సంఖ్యకు 12 లేదా 13 మందిని ఎంపికచేస్తారు. అంటే ఆ సంవత్సరం అన్ని సర్వీసులకు కలిపి ఖాళీలు వెయ్యి ఉంటే 13 వేల లోపు అభ్యర్థులను కటాఫ్‌మార్కు ఆధారంగా ప్రకటిస్తారు.

2014లో మూడున్నర లక్షలమంది ప్రిలిమ్స్ వ్రాశారు. మెయిన్స్ ఫలితాల ప్రకటన ఈసారి కోర్టుకేసు (ఓబిసి నిర్ణయం వల్ల) ఆలస్యమైంది. ఇంటర్వ్యూలు 2015 మేలో జరుగుతున్నాయి. మొత్తం 24 సర్వీసులున్నాయి. అందులో అకౌంట్స్ సర్వీసులు (గ్రూప్ – ఎ)

1. ఇండియన్ పి& టి అకౌంట్స్ & ఫైనాన్స్ సర్వీసు
2. ఇండియన్ ఆడిట్ & అకౌంట్స్ సర్వీసు
3. ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీసు
4. ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీసు
5. ఇండియన్ రైల్వే అకౌంట్స్ సర్వీసు.

ఇవన్నీ అకౌంట్స్ విభాగానికి చెందినవి. రైల్వే అకౌంట్స్ ప్రత్యేకించి రైల్వేలుకు సంబంధించింది.

**రెవిన్యూ సర్వీసుల గ్రూప్ ఎ**

1. ఇండియన్ కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్ సర్వీసు
2. ఇండియన్ రెవిన్యూ సర్వీసు (ఇన్‌కంటాక్సు)

**రైల్వేలకు సంబంధించి గ్రూప్ – ఎ**

1. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీసు
2. ఇండియన్ రైల్వే పర్సనల్ సర్వీసు
3. (మూడవది అకౌంట్స్ సర్వీసుకాక) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్

**ఇతర గ్రూప్ ఎ సర్వీసులు**

1. ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సర్వీసు (సాంకేతికేతర అసిస్టెంట్ వర్క్స్ మేనేజర్)
2. ఇండియన్ పోస్టల్ సర్వీసు
3. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసు
4. ఇండియన్ డిఫెన్సు ఎస్టేట్ సర్వీసు
5. ఇండియన్ ట్రేడ్ సర్వీసు
6. ఇండియన్ కార్పొరేట్ లా సర్వీసు

**ఇవిగాక గ్రూప్ బి సర్వీసులు**

1. ఆర్మ్‌డ్ ఫోర్సెస్ హెడ్‌క్వార్టర్స్ సివిల్ సర్వీసు
2. డిల్లీ, అండమాన్ అండ్ నికోబార్ ద్వీపాలు, లక్షద్వీపం, డమన్, డబ్యు దాద్రా నాగర్ హవేలి సివిల్ సర్వీసు
3. డిల్లీ, అండమాన్ అండ్ నికోబార్ ద్వీపాలు, లక్షద్వీపం, డమన్, డబ్యు దాద్రా నాగర్ హవేలి పోలీసు సర్వీసు
4. పుదుచ్చేరి సివిల్ సర్వీసు
5. పురుచ్చేరి పోలీస్ సర్వీసు

అన్ని సర్వీసులకు పోటీ పరీక్ష ఒకటే. వారు సాధించిన వ్రాతపరీక్ష మరియు పర్సనాలిటీ టెస్ట్ మార్కులను బట్టి ర్యాంకు ఆధారంగా సర్వీసు ఎంపిక అభ్యర్థికోరిన వరస క్రమంలో కేటాయిస్తారు.

ఈ ప్రిలిమ్స్ పరీక్ష వడపోత పరీక్ష. ఇందులో సాధించిన మార్కులు, ర్యాంకుకు పరిగణనకు రావు. కేవలం కటాఫ్ మార్కుల ఆధారంగా మెయిన్స్‌కు అర్హత వస్తుంది. ఇంటర్వ్యూలో తప్పినవారు మళ్ళీ ప్రిలిమ్స్ వ్రాయాలి.

---

**డా.ఆర్. అనంతపద్మనాభరావు,** అడిషనల్ డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్), దూరదర్శన్. హైదరాబాద్

**ప్రిలిమ్స్ పరీక్షా ప్రణాళిక**

రెండు కంపల్సరీ పేపర్లు – 200 × 2 = 400 మార్కులు రెండేసి గంటల వ్యవధిలో పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో కొనసాగుతుంది. తప్పు సమాధానం వ్రాస్తే మూడో వంతు మార్కు తగ్గిస్తారు. మూడు తప్పులకు ఒక మార్కుచొప్పున తీసివేస్తారు.

మొదటి పేపర్‌ని జనరల్ నాలెడ్జి పేపరు అని వ్యవహరిస్తారు. ఇందులో వంద ప్రశ్నలుంటాయి. దీనికి నిర్ణీత సిలబస్ ఉంది. ఏడు ప్రధానాంశాలమీద కేంద్రీకృతమై ఉంటుంది.

1. భారతీయ అంతర్జాతీయ స్థాయి సమకాలీన విషయాలు
2. భారతదేశ చరిత్ర, భారతజాతీయోద్యమము
3. భారత ప్రపంచ భౌగోళిక చరిత్ర (భౌతిక, సామాజిక, ఆర్థిక భౌగోళికం)
4. భారత పాలన, ప్రభుత్వ పాలన రాజ్యాంగము, రాజకీయ వ్యవస్థ పంచాయితీరాజ్, పబ్లిక్ పాలసీ, హక్కులు సంబంధము
5. ఆర్థిక సామాజికాభివృద్ధి నిరంతరాభివృద్ధి దారిద్ర్యము, ఇన్‌క్లూషన్ జనగణన, సామాజిక రంగ ప్రోత్సాహకాలు.
6. పర్యావరణ పరిరక్షణలో సాధారణ సమస్యలు, బయోడైవర్సిటీ వాతావరణమార్పు (ఇవి ప్రత్యేకించి గాఢంగా అధ్యయనం అక్కరలేదు)
7. సామాన్యశాస్త్రం.

ఈ ఏడు అంశాలకు సంబంధించి ప్రశ్నాపత్రం తయారు చేస్తారు. ఇందులో ఏడింటిపైనా సమానంగా ప్రశ్నలురావు. అలా అని కొన్ని విభాగాలపట్ల నిర్లక్ష్యం పనికిరాదు.

2014 ప్రిలిమ్స్‌లో వచ్చిన ప్రశ్నలతీరు ఇలా ఉంది. ప్రతి సంవత్సరం ఇలానే ఉంటుందని నియమంలేదు.

కల్చర్ – 14 ప్రశ్నలు – ఎన్విరాన్‌మెంట్ – 28 ప్రశ్నలు
జాగ్రఫీ – 10 ప్రశ్నలు – ఎకానమీ – 10 ప్రశ్నలు
పాలిటీ– 11 ప్రశ్నలు – సైన్స్ – 9 ప్రశ్నలు
అగ్రికల్చర్ – 8 ప్రశ్నలు – ఇతరములు – 4 ప్రశ్నలు

అన్ని రకాల డిగ్రీల వారికి సైన్స్‌నేపథ్యం ఇంజనీరింగ్ నేపథ్యం, ఆర్ట్స్‌నేపథ్యం గలవారికి ఇవి కష్టంగానే ఉంటాయి. 30 ప్రశ్నలు బాగా తెలిసినవి ఉంటే మిగతా వాటి విషయంలో జాగ్రత్త తప్పదు.

**సిశాట్ పేపరు : పేరు – 2**

ఇదే సివిల్ సర్వీస్ యాప్టిట్యూడ్ టెస్ట్ దీనిని 2011లో ప్రవేశపెట్టారు. 2014లో దీనిని మార్చాలని జాతీయస్థాయిలో అభ్యర్థులు ఆందోళన కొనసాగించారు. పార్లమెంటులో వాడీ వేడిగా చర్చ జరిగింది. ఒక ప్రత్యేక కమిటీని వేశారు. చివరకు ప్రభుత్వం యదావిధిగా సిశాట్ పరీక్షను నిర్వహించింది.

2014,15 సంవత్సరాలకు రెండేళ్ళవయోపరిమితిని పెంచారు. దీనివల్ల ఒక విధంగా లాభం, మరొక విధంగా నష్టం కలిగాయి. వయస్సుమీరినవారికి రెండేళ్లు కలిసివచ్చాయి. అయితే అదేసమయంలో అభ్యర్థుల సంఖ్య లక్షల్లోకి పెరిగింది. సిశాట్ పరీక్షవల్ల ఆంగ్ల భాషాధ్యయనం అంతగా చేయనివారికి ఈ పేపరు ప్రతికూలమని పార్లమెంటులో చర్చ జరిగింది.

పేపర్ –2లో పాఠ్యాంశాలు క్లిష్టం. ప్రత్యేక అధ్యయనం చేస్తే తప్ప సమాధానాలు వ్రాయలేరు.

1. సంక్షిప్త కరణ (ఒక పెద్ద వ్యాసం (పేరాలు) ఇచ్చి దానిని మూడో వంతుకు కుదించమంటారు.
2. భావ్యవక్తీకరణతోబాటు పరస్పర భావప్రకటనా సామర్థ్యం.
3. హేతుబద్ధమైన వాదం, విశ్లేషణా సామర్థ్యం
4. నిర్ణయాత్మకశక్తి, సమస్యపరిష్కారం.
5. సాధారణ మానిసక స్థైర్యం
6. సామాన్య గణాంకాలు (సంఖ్యలు వాటి సంబంధాలు, వగైరా, ఇవి 10వ తరగతి స్థాయిలో ఉంటాయి) డేటా సమన్వయం (చార్టులు, గ్రాఫ్‌లు పట్టికలు వగైనా)
7. ఆంగ్ల భాషా సంక్షిప్తీకరణ (10వతరగతి స్థాయి)

ఇందులో ఆంగ్లభాషకు ప్రాధాన్యం ఇచ్చారు. సివిల్ సర్వీసుల అధికారులు తమ దైనందిన ప్రభుత్వ కార్యకలాపాలలో ఇంగ్లీషు ప్రావీణ్యం కలిగి ఉండాలి. వ్రాతకోతలలో ఉత్తరప్రత్యుత్తరాలలో ఆంగ్ల భాషా పటిమ అవసరం. అయితే ఇది కేవలం 10వ తరగతి స్థాయిలోనే పరీక్షిస్తారు. ప్రశ్నాపత్రాలు హిందీ, ఇంగ్లీషులలో ఉంటాయి. పేపర్ –2లో 7వ అంశం తప్ప మిగతా అన్నీ హిందీలోగాని, ఆంగ్లంలోగాని వ్రాయవచ్చు. ఈ అంశానికి హిందీ అనువాదం ఉండదు.

మొదట పేపర్లో ప్రతి ప్రశ్నకు ఎబిసిడి నాలుగు సమాధానాలు ఉంటాయి,. అందులో సరైన సమాధానాన్ని ఓఎఆర్ షీట్‌లో గుర్తుపెట్టాలి. కళ్లు మూసుకొని వరసగా ఎ పెట్టితే మార్కులు వస్తాయనే భ్రమ వద్దు.

రెండు పేపర్లును అభ్యర్థి వ్రాయాలి. రెండో పేపర్ వ్రాయకపోతే అభ్యర్థిని పరిగణనలోకి తీసుకోరు. రెండు పేపర్లు ఒక రోజు ఉదయం, సాయంకాలంలో ఉంటాయి.

ఈ ఘట్టం పూర్తియి అయిన తర్వాత మెయిన్స్ కురుక్షేత్రం ప్రారంభమవుతుంది. అందులో జనరల్ ఇంగ్లీషు, జనరల్ స్టడీస్ 4 పేపర్లు ఆప్షనల్‌కు సంబంధించి రెండు పేపర్లు ఉంటాయి.

ఇవిగాక రెండు కంపల్సరీ పేపర్లు ఉన్నాయి

1. కంపల్సరీ ఇంగ్లీషు. 2. కంపల్సరీ మాతృభాష (తెలుగు) ఇందులో 40శాతం కనీస మార్కులు సాధిస్తేనే మెయిన్ ్స సమాధాన పత్రాలు పరిగణనలోకి తీసుకుంటారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసువారు ప్రిలిమ్స్ పాసయి, మెయిన్స్ అర్హత సాధిస్తే విడిగా ఫారెస్ట్ సీర్వసు మెయిన్స్ రాయాలి. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై అర్హత సాధిస్తే పర్సనాలిటీ టెస్ట్ ఉంటుంది. దీనికి 275 మార్కులు. వ్రాత పరీక్షలో మార్కులు, ఇంటర్వ్యూ మార్కులు కలిపి ర్యాంకు నిర్ణయిస్తారని ముందే అనుకున్నాం. ప్రిలిమ్స్‌లో విజయభేరి మ్రోగించడానికి కఠోర దీక్ష అవసరం. ఆషామాషీగా తయారైతే వృథాగా ఒక చాన్సు పోగొట్టుకుంటారు. అదృష్టంమీద నమ్మకమున్నా కష్టపడి చదివి, విజ్ఞతతో ఎబిసిడిల గుర్తు పెట్టినవారే విజయం సాధిస్తారు.

ఆగస్టు నెల మరో మూడు నెలలు వ్యవధి ఉంది. కష్టేఫలి. ■

# డిజిటల్ యుగంలో సంప్రదాయ వార్తాపత్రికల భవిత

మానవాళిని ప్రస్తుతం డిజిటల్ విప్లవం ముంచెత్తుతుంది. ప్రతి రంగంపై డిజిటల్ సాంకేతికత తనదైన ముద్రను వేస్తూ ఆయా రంగాలలో మౌలిక మార్పులకు కారణభూతమవుతుంది. వార్తా పత్రికల రంగం కూడా ఇందుకు మినహాయింపు కాదు. నిజానికి డిజిటల్ టెక్నాలజీలో వచ్చిన మార్పుల కారణంగా ముద్రణలోనైతేనేమి, వార్తాపత్రికల పంపిణీ వ్యవస్థలోనూ, ప్రకటనల విషయంలోనూ పెనుమార్పులు సంభవించాయి. కొన్ని మార్పులు సంప్రదాయ పత్రికలకుమేలు చేసేవైతే మరికొన్న వాటి ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చేవి. ఈ నేపథ్యంలో డిజిటల్ యుగంలో వార్తా పత్రికల మనుగడ గురించి చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డిజిటల్ యుగంలో కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని డిజిటల్ వార్తా పత్రికలు పుంఖానుపుంఖాలుగా వెల్లువెత్తాయి. సంప్రదాయ వార్తా పత్రికలతో పోలిస్తే వీటి వ్యాప్తికి చాలా అనుకూలాంశాలున్నాయి.

**నిర్వహణా వ్యయం :** సంప్రదాయ వార్తా పత్రికల నిర్వహణ వ్యయం చాలా ఎక్కువగా ఉంటుంది. ఏదైనా వార్తాపత్రికను ప్రారంభించాలంటే ప్రారంభానికి ముందు కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. అందుకే బడా పారిశ్రామిక వేత్తలు, కార్పొరేట్ సంస్థలు లేదా కొన్ని రాజకీయ పార్టీలు తప్ప మామూలు వ్యక్తులు అంత ఖర్చు భరించి పత్రికను నెలకొల్పే సాహసం చేయలేదు. పత్రిక ప్రారంభించడానికి కాకుండా పత్రిక నిర్వహణలో కేవలం 35శాతం మాత్రమే వార్తాసేకరణకు ఉపయోగపడుతుంది. దాఆపు 50శాతం న్యూస్‌ప్రింట్, సిబ్బంది జీత భత్యాలు నిర్వహణ ఖర్చులు మొదలైన వాటికి 15శాతం పత్రిక బ్రాండింగ్, అడ్వర్టయిజ్‌మెంట్స్, సర్క్యులేషన్ ఇంకా ఆర్ & డికి వ్యయం చేయడం జరుగుతుంది. దీంతో పోలిస్తే డిజిటల్ పత్రికలో దాదాపు నూటికి నూరుశాతం వ్యయం వార్తాసేకరణ పై వెచ్చించడం జరుగుతుంది. ఎందుకంటే ఇంధన ఖర్చులు దీనిలో దాదాపు నామమాత్రమే. అందుకే ఎవరైనా ఔత్సాహికులు డిజిటల్ పత్రికను ప్రారంభించి నిర్వహించవచ్చు. ఈ వ్యయం కారణంగానే సంప్రదాయ పత్రికల నిర్వహణ ప్రస్తుత పరిస్థితుల్లో ఏ మాత్రం లాభసాటిగా లేదు. 2008లో వచ్చిన ఆర్థిక మాద్యం కారణంగా న్యూయార్క్ టైమ్స్ వంటి ఘన చరిత్ర కలిగిన పత్రికే నష్టాల్లో కూరుకుపోతే ప్రపంచ కుబేరుడు కార్లోస్ సిమ్ 250 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం అందచేసి పత్రికను ఒడ్డున పడేశాడు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ప్రాచుర్యం ఉన్న వార్తాపత్రికలు కూడా సాలీనా ఐదు శాతాన్ని మించి రాబడినివ్వడం లేదు.

అంతేకాకుండా పత్రిక ముద్రణలో మార్జినల్ కాస్ట్ (ఒక నిర్థిష్ట సంఖ్య) పత్రికా ప్రతులను ముద్రించిన తర్వాత ప్రతి విడి పత్రిక అయ్యే వ్యయం కూడా ఎక్కువే. అదే డిజిటల్ పత్రికలో అయితే ఈ వ్యయం సున్నా.

**వ్యాప్తి :** డిజిటల్ పత్రికల వ్యాప్తికి పరిమితిలేదు. అది ప్రపంచమంతా విస్తరించి ఉంటుంది. అయితే సాంప్రదాయ వార్తాపత్రికల వ్యాప్తి పరిమితం ఉదాహరణకు జాతీయ పత్రికల వ్యాప్తి ఒక దేశానికే పరిమితమైతే భాషా పత్రికల వ్యాప్తి ఆయా రాష్ట్రాలకు లేదా ఆయా భాష మాట్లాడే ప్రాంతాలకే పరిమితం. ఇక వార్తల విషయానికి వస్తే సహజంగానే పాఠకుడు తాను నివసించే చుట్టుప్రక్కల జరిగే విశేషాలను తెలుసుకోవడానికే ఎక్కువ ఆసక్తిని చూపిస్తాడు. దీన్ని గమనించే సంప్రదాయ వార్తా పత్రికలు జిల్లా ఎడిషన్‌లు, మండలానికే పరిమితమైన పేజీలను ముద్రించడం మొదలుపెట్టాయి. అయితే డిజిటల్ పత్రికల్లో ఎన్ని వార్తలనైనా ఇచ్చే వెసులుబాటుండడంతో ఏక కాలంలో స్థానిక ప్రాంతీయ జాతీయ ప్రపంచ వార్తలకు సమ ప్రాధాన్యం ఇవ్వవచ్చు.

**వేగం :** వార్తలను ఎప్పుడు జరిగిందో అప్పుడే (రియల్ టైమ్‌లో) ఇచ్చే వెసులుబాటు డిజిటల్ పత్రికల్లో ఉంది. అదే సంప్రదాయ పత్రికలో వార్తలు చదవాలంటే మరుసటి రోజు వరకూ ఆగాల్సిందే. అంతేకాకుండా పత్రిక రాసిందే పాఠకుడు చదివేలా కాకుండా , పాఠకుడు కూడా వార్తలపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే అవకాశం డిజిటల్ పత్రికలలో ఉంటుంది. దీనివల్ల పాఠకుడు కేవలం చదువరి గానే మిగులకుండా తన భావాలను వ్యక్తపరిచడానికి ప్రతి స్పందించడానికి అవకాశం ఉంటుంది. ఇంతేకాకుండా డిజిటల్ మీడియాలో టెక్స్‌తో పాటు ఆడియో, వీడియో క్లిప్పింగులను జతపరిచి వార్తలను మరింత జనరంజకంగా పాఠకులకు అందించే అవకాశం కూడా ఉంటుంది. అంతేకాకుండా వార్తలను బహుళ వ్యవస్థ (మల్టిపుల్

**విజయ్‌కుమార్ రెడ్డి తుమ్మా,** సంచాలకుడు, పత్రికా సమాచార కార్యాలయం, భారతప్రభుత్వం, హైదరాబాద్

ప్లాట్‌ఫారం)ల ద్వారా అంటే, ఇంటర్నెట్ ద్వారా, ఎస్ఎంఎస్ ద్వారా సోషల్ మీడియా ద్వారా కూడా అందించే అవసరం ఉంది.

**వార్తల కూర్పు :** ఒక ప్రత్యేక రంగానికి సంబంధించిన వార్తలను విడిగా ఇవ్వడం డిజిటల్ పత్రికలో సాధ్యమవుతుంది. ఉదాహరణకు ఒక వ్యక్తికి కేవలం క్రీడా వార్తలు మీద ఆసక్తి ఉందనుకుందాం. సంప్రదాయ పత్రికల్లో అయితే అతను క్రీడా వార్తలు కోసం మొత్తం పత్రికను కొనుగోలు చేయకతప్పదు. అదే డిజిటల్ పత్రికల్లో అయితే కేవలం క్రీడలకు సంబంధించిన వార్తలనే వెతుక్కోనవసరం లేకుండా చదవవచ్చు. అంతే కాకుండా న్యూస్ అగ్రిగేషన్ అంటే ఒకే వార్తకు సంబంధించి వివిధ పత్రికలు ఏమన్నాయో తెలుసుకునే అవకాశం కూడా డిజిటల్ పత్రికల్లో ఉంటుంది. ఉదాహరణకు గూగుల్ ఎక్స్‌ప్రెస్ ఈ రకమైన వార్తలను కూర్చి అందిస్తుంది.

**ప్రకటనల నిర్వహణ :** పత్రికలు లాభసాటిగా నిర్వహించబడాలంటే ప్రకటనలే ఆధారం. ఏ పత్రికకైనా వచ్చే ఆదాయంలో దాదాపు 80శాతం ప్రకటనల నుంచే వస్తుంది. కేవలం సర్క్యులేషన్‌పై ఆధారపడి ప్రచురింపబడే పత్రికలు బహుస్వల్పం. ప్రకటనల ధరల విషయానికి వస్తే డిజిటల్ పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం సంప్రదాయ పత్రికల కన్నా చాలా చౌక. అంతేకాకుండా మన ప్రకటన ఎవరిని ఉద్దేశించిందో వారినే చేరుకోవడానికి అనవసరంగా అందరికీ చేరి తద్వారా వ్యయం పెరగడానికి కారణం కాకుండా ఉండటానికి డిజిటల్ పత్రికలు అనువైనవి. ఉదాహరణకు క్రీడకు సంబంధించిన వస్తువులను అమ్మడానికి ఉద్దేశించిన ప్రకటనలను కేవలం ఆయా వర్గాలు చదివే డిజిటల్ పత్రికలు, సైట్లలో మాత్రమే ఇచ్చే వాలుంటుంది. ఇదేకాకుండా మన ప్రకటన ఎంత మందిని చేరిందో ఎంతమంది దాన్ని చూశారో అన్నది నిర్థిష్టంగా లెక్కించడం డిజిటల్ మాధ్యమంలో సాధ్యం. ఇదే సంప్రదాయ పత్రికల్లో ప్రకటనలు రేట్లు సర్క్యులేషన్ మీద ఆధారపడి ఉంటాయి. ఈ సర్క్యులేషన్ గణాంకాలు చాలా వరకు శాస్త్రీయం కాదు. అదేకాకుండా ఒక పత్రికను ఎంతమంది చదివారన్న గణాంకాలు కూడా సరిగ్గా ఉండవు. దీంతోపాటు సర్క్యులేషన్ గణాంకాల్లో అమ్ముడుపోకుండా తరిగి వెనక్కి వచ్చే ప్రతుల సంఖ్య కూడా కలిసి ఉంటాయి. కాబట్టి ఒక ప్రకటన నిర్థిష్టంగా ఎంతమంది పాఠకులను చేరిందనేది అంచనా వేయడం చాలా కష్టం.

అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. జన బాహుళ్యం సాధారణంగా వినియోగించే వస్తువులకి సంప్రదాయ వార్త పత్రికలే సరైన మాధ్యమంగా గణాంకాల ద్వారా నియమితమైంది. కాబట్టి ఏ సాధారణ సబ్బు బిళ్ళకో, డిటర్జెంట్‌కో ఇచ్చే ప్రకటనలు ఇప్పటికీ సంప్రదాయ వార్తాపత్రికలు ద్వారానే ఎక్కువ మందికి చేరగలుగుతున్నాయి.

**పర్యావరణానుకూలత :** సంప్రదాయ పత్రికలతో పోలిస్తే డిజిటల్ పత్రికలు పూర్తిగా పర్యావరణానుకూలం. సంప్రదాయ పత్రికల్లో వాడే ముడి కాగితానికి (న్యూస్ ప్రింట్) వృక్షసంపద నాశనమవుతుంది. అమెరికాలో ప్రచురింపబడే సండే టైమ్) పత్రిక 3000 ప్రతులకు గాను ఒక ఎకరం విస్తీర్ణంలో చెట్లు నరకాల్సి వస్తుందంటే సంప్రదాయ పత్రికల కారణంగా ఎంత వృక్ష సంపద నాశనమవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇంకా సంప్రదాయ పత్రికల్లో వాడే యంత్రసామాగ్రి, ప్రింటింగ్ ఇంకు విద్యుశ్చక్తి వంటి అన్ని అంశాలు పర్యావరణానికి ఎంతో కొంత హాని చేసేవే. ఆఖరికి పత్రికల బట్వాడాకుపయోగించే రవాణా వ్యవస్థ కూడా పర్యావరణానికి చేటు చేసేది.

అయితే 19వ శతాబ్దంలో ప్రారంభమైన పత్రికలు ఇప్పటి వరకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కూడా తమ మనుగడను కొనసాగించాయన్న విషయాన్ని మనం విస్మరించకూడదు. రేడియో, టివి రంగాల నుంచి వచ్చిన పోటీని సమర్థవంతంగా ఎదుర్కొని ఇవి నిలబడగలిగాయన్న విషయాన్ని మీరు మరిచిపోకూడదు. మరి సంప్రదాయ పత్రికలకున్న సానుకూలతలేంటి?

**విశ్వసనీయత :** సంప్రదాయ పత్రికలకు విశ్వసనీయతపెట్టని కోట. ముద్రిత అక్షరానికున్న శక్తి మరిదే లేదు. డిజిటల్ పత్రికల్లో బ్లాగులకీ వార్తాలకీ, అలాగే వర్తాలకీ వ్యాఖ్యలకీ మధ్య ఉన్న సన్నగీత కనుమరుగవుతుంది. సంప్రదాయ పత్రికలన్నీ ప్రొఫెషనల్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పనిచేస్తుంటాయి. ఒక వర్తా పాఠకుడిని చేరాలంటే ఎన్నో అంచెలను దాటి బయటకు రావాలి. కాబట్టి పరిపూర్ణమైన విశ్వసనీయమైన వార్త పాఠకుడికి అందుతుంది. అదేవిధంగా రియల్ టైమ్‌లో పనిచేసే డిజిటల్ పత్రిక కంటే సంప్రదాయ పత్రిక చేతిలో ఎక్కువ సమయం ఉంటుంది. అందుకే వార్తలోని అన్ని పాశ్వాలను స్పృశిస్తూ వార్తను పాఠకుడికి అందించే సౌలభ్యం సంప్రదాయ వార్తా పత్రికల్లోనే ఉంటుంది. ఈకారణంగా టివిలో వార్తాలను చూసిన ప్రేక్షకుడు తిరిగి ఉదయాన్నే న్యూస్‌పేపరు చదవటానికి ఆరాటపడతాడు.

**సౌలభ్యత :** సంప్రదాయ పత్రికల్లో వార్తలను చదవడం సులభతరం అదే డిజిటల్ పత్రికలో సూర్యకాంతిలో అక్షరాలను చదవలేం. ఇపుడు ఇ– ఇంక్ వంటి కొత్త ఆవిష్కరణలు వచ్చినా వార్తాపత్రికలు చదవడంలో ఉన్నంత సౌలభ్యత వీటిలో ఉండదు. అంతేకాకుండా పత్రికను చదువుతున్నపుడు చదువుతున్నామనిపించే భావన అనేది డిజిటల్ పత్రికలో కనబడుతుంది. ఇంకా డిజిటల్ పత్రిక చదవాలంటే ఇ–రాడర్ కిండిల్ వంటి సాధనాలు అవసరం. స్మార్ట్‌ఫోన్‌లలో కూడా చదివే అవకాశం ఉన్నా ఇవి అందరికీ అందుబాటులో ఉండకపోవడమే కాక సౌలభ్యం కూడా తక్కువే. ఇంకా పత్రికను చాలా సులభంగా తీసుకువెళ్లవచ్చు. డిజిటల్ పత్రికలో ఇది కష్టం.

అంతేకాకుండా వార్తాపత్రికల పఠనం ఒక అలవాటు. అలవాట్లు మారాలంటే చాలా సమయం పడుతుంది. అలవాటను పాఠకుడు వార్తాపత్రికే కాదు తన అభిమాన వార్తాపత్రికను చదవకపోతే ఏదో వెలితిగా భావిస్తాడు. ఈ అలవాటుకు ఏళ్ళు దాటిన పాఠకుల్లో మరింత అధికం అని అనేక సర్వేలు చెపుతున్నాయి.

ఇదేకాక వార్తాపత్రికలు ఎక్కడైనా చదవచ్చు. డిజిటల్ పత్రికలు చదవాలంటే 3జి సేవలు కాని, వైఫై సౌకర్యం కాని ఉండాలి. ఇది అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండడం దుర్లభం. ఈకారణంచేత కూడా డిజిటల్ పత్రికలు ఇంకా తగుప్రాచుర్యం పొందలేదు.

**ఆదాయ వనరుల సమీకరణ పద్ధతి :** సంప్రదాయ పత్రికల ఆదాయ వ్యయం సమీకరణ పద్ధతి డిజిటల్ వార్తా పత్రికల ఆదాయ వనరుల

*తరువాయి 45వ పేజీలో...*

# నానో సైన్స్‌ఉపయోగాలు

శాస్త్రవేత్తల కృషి ఫలితంగా మనకు అందుబాటులోకి వచ్చిన అనేక సాంకేతికాల్లో నానో (అతిసూక్ష్మ) సైన్స్ ఒకటి. పూర్వకాలం నుండి ఈ శాస్త్రసాంకేతికత అందుబాటులో ఉన్నప్పటికీ నేడు అది మరెన్నో విధాలుగా ఉపయోగపడగలదని తెలుస్తోంది. ముఖ్యంగా శక్తి వనరుల కొరత నెదుర్కొంటున్న ఈ తరుణంలో నానో సాంకేతికత ఓ దారి చూపగలదని భావిస్తున్నారు. అలాగే వైద్యరంగంలో కూడా ఇదెంతగానో ఉపయోగపడగలదని తెలుస్తోంది.

ఇంతకూ నానో పరిమాణం ఎంత? అదెలా మనకు శక్తి, వైద్య రంగాల్లో ఉపయోగపడగలదో చూద్దాం. నిత్య జీవితంలో కొలతలకు మీటర్ ఉపయోగిస్తాం. అలాగే బరువును కిలోలలో తూకం వేస్తాం సమయాన్ని సెకన్లతో తెలుపుతాం. మరి మీటర్‌కన్నా అతి సూక్ష్మమైన కొలతలు ఎలా చేస్తారు? దాన్ని నానో మీటర్లలో కొలుస్తారు. అలాగే నానోగ్రామ్, నానో సెకండ్లు ఉపయోగిస్తారు. ఒక నానో మీటర్ అంటే, ఒక మీటర్‌లో బిలియన్ భాగాలు చేస్తే వచ్చే అతిచిన్న కొతలన్నమాట. కంప్యూటర్లలో ఉపయోగించే చిప్స్ ఈ పరిమాణంలో తయారు చేస్తారు. నానోమీటర్, 5 నుండి 6 కర్బన పరిమాణువులంత విస్తరించి ఉంటుంది. నానోకు సంబంధించిన సైన్సే నానో సైన్స్.

నానో అన్నది నేడు మన నిత్య జీవితంలోని అన్ని రంగాల్లోకి విస్తరించింది. భవిష్యత్తులో మరింతగా విస్తరించనుంది. అయితే ఇది సరికొత్తదేంకాదు. దాన్ని పూర్వకాలం నుండే వినియోగిస్తున్నారు. అయితే ఆధునిక పరిశోధనలు దీని సరికొత్త ఉపయోగాన్ని తిరిగి వెలుగులోనికి తెచ్చాయి. చరిత్రలో నానో సైన్స్‌ను మొదటగా వాడిన గౌరవం రోమన్లకే దక్కుతుంది. నాలుగవ శతాబ్దంలో రోమ్‌లో తయారు చేయబడ్డ లైక్యుర్‌గస్ కప్పులు నేటికీ అందాలు విరజిమ్ముతుంటాయి. బంగారం, వెండి నానో పార్టికల్స్ ఉపయోగించి పారదర్శక గాజుకు రంగులు వేసి ఈ కప్పులను తయారు చేసేవారు. పగలు ఇది ఆకుపచ్చగాను, రాత్రులందు ఎరుపు రంగులో కనిపించేవి. కాంతి కిరణాల లభ్యత ఈ రంగు మార్పిడులకు కారణం.

గత కాలం నాటి నానో సైన్స్ ఉపయోగానికి సంబంధించిన మరో ఉదాహరణ. కాటుక తయారీ, కళ్ళకు కాటుక దిద్దడం పూర్వకాలం నుండి కొనసాగుతుంది. దీపంలో ఆవనూనె లేదా స్వచ్ఛమైన నేయి పోసి వెలిగించి దానిపై ఏదైనా లోహపు ప్లేట్ పెట్టేవారు. మంటను తాకుతూ పెట్టిన ఈ లోహపు ప్లేట్‌పై నాణ్యమైన కర్బన నానో రేణువుల మసి పట్టేది.

అలాగే మధ్యకాలం నాటి జపాన్‌కు చెందిన సమురైకత్తులు నానో సాంకేతికానికి మంచి ఉదాహరణ. జపాన్ యుద్ధకళలో సమురై కత్తులకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. బలము మొనదేలిన ఈ కత్తులు బహుళ ప్రసిద్ధిచెందాయి. ఎర్రగా కాలిన లోహాన్ని పదే పదే కొట్టగా ఆఖరున 50 నా.మి మందము గల సమురై కత్తులు తయారయ్యేవి. సమురై కత్తుల గట్టిదనం దాని మొనపై గల కర్బన ట్యూబ్‌ల వల్ల వచ్చినదే. వందల ఏళ్ళ క్రితం నాటి బెనారస్ పట్టుచీరల తయారీలో బంగారం దారం వాడారు. ఈ దారం మందం 5 మైక్రాన్లు లేదా 5000 నామి ఉంటుంది. బెనారస్ పట్టుచీరల అందమంతా బంగారు జరీదారం అల్లిక పైననే ఆధారపడి ఉంటుంది. ఇప్పటి దాకా ప్రస్తావించిన ఉదాహరణలన్నీ నానో సాంకేతికానికి చెందినవై నప్పటికీ నాటి శాస్త్రీయ ప్రాధాన్యత పూర్వీకులకు తెలియదు. నానో ప్రపంచంతో మనకు ఈ మధ్యనే పరిచయం ఏర్పడింది. పరిశోధన శాస్త్రాభివృద్ధి ఈ విషయాన్ని వెలుగులోనికి తెచ్చాయి.

**ప్రకృతిలో నానో నిర్మాణాలు:**

ఈ ప్రకృతి ఒక రహస్యాలపుట్ట. త్రివ్వేకొద్దీ దానిలో దాగి ఉన్న రహస్యాలు ఒక్కొక్కటి విధితమవుతున్నాయి. ప్రకృతిలో ఎన్నో నిర్మాణాలు కనిపిస్తాయి.ఏకకణ సముద్రజీవి ఎమీలియానా హక్స్‌లీ 2.5 మైక్రాన్లు లేదా 2500 నానోమీటర్లు కలిగి ఉంటుంది. ఈ కవచం కాల్షియం కార్బొనేట్ (కాల్సైట్) తో తయారుఅవుతుంది. దీనిలో రంధ్రాలు, డిజైన్లు నానో పరిమాణంలో ఉంటాయి. దీని ఆధారంగా ఇపుడు ప్రయోగాలలో కాల్షియం కార్బోనేట్ స్ఫటికాలు కృత్రిమంగా తయారు చేస్తున్నారు. ఏకకణ సముద్రజీవులైన డయాటమ్‌లు మరో ఉదాహరణ. ఇవి సిలికాన్ ఆక్సైడ్‌తో తయారు చేసిన కర్బనులను కలిగి ఉంటాయి. ఈకర్పరాలు నానో పరిమాణంలో రంధ్రాలు కలిగియుంటాయి. మానవ ఎముకల నిర్మాణంలో నానో రేణువుల

**డా. సమ్మెట గోవర్ధన్,** ఫ్రీలాన్స్ రచయిత, వరంగల్

పాత్ర ఇంకో మంచి ఉదాహరణ. బిలియన్ల సంవత్సరాల కొద్దీ సాగిన జీవ పరిణామంలో ప్రకృతి ఈ నిర్మాణ చాతుర్యాన్ని చూపింది.

**నానో పరిమాణంలో పదార్థ ధర్మాలు :** పదార్థం నానో పరిమాణంలో అద్భుత ధర్మాలు ప్రదర్శిస్తుంది. రంగు, చర్యాశీలత, ఎలక్ట్రికల్, ప్రాపర్టీస్‌లో ఈ మార్పు కనిపిస్తుంది. ఈ దశలో పదార్థధర్మాలను ఇష్టమొచ్చిన రీతిలో మలచుకొనే వీలుంది. 1857 లో మైఖెల్ ఫారడే బంగారం యొక్క కొల్లయిడల్ (కాంజి కాభము) ద్రవాన్ని తయారు చేశారు. దీని ఆధారంగా ఫారడే శాశ్వతమైన కాంజికాభ ద్రవాల్ని తయారు చేయడం సాధ్యమని చెప్పారు.

**వాణిజ్య నానో పదార్థాలు :** నానో పదార్థాల వాణిజ్య ఉపయోగాలు ఎక్కువగా టైటానియం, వెండికి సంబంధించనవి. కాస్మెటిక్స్ తయారీ, ఆహార పదార్థాల ప్యాకేజి దుస్తులు, జెర్మిసైడ్లు, పెయింట్స్, వార్నిష్‌ల తయారీలో నానో పార్టికల్స్ ఉపయోగిస్తున్నారు. చిప్‌లు, ట్రాన్సిస్టర్లు తయారీలో వాడుతున్నారు.

**శక్తిరంగంలో ఉపయోగాలు :** ప్రపంచ వ్యాప్త శక్తి వనరుల కొరత నేపథ్యంలో, సాలిడ్ ఆక్సైడ్ ప్యుయల్ సెల్స్ తయారీలో లాంథనమ్, సెరియమ్, స్టాన్షియం మరియు మాంగనీసును ఉపయోగిస్తున్నారు. లిథియం అయాన్ బ్యాటరీల తయారీ, లిథియం లిటనేట్ మరియు టాంటలమ్ నానో పార్టికల్స్ వాడుతున్నారు. వ్యవసాయ రంగంలో సైతం నానో పార్టికల్స్ ఉపయోగపడుతున్నాయి. నీరు, ఎరువులను మెల్లిగా పీల్చుకోవడానికి, నానో రంధ్రాలు గల జియోలైట్లను ఉపయోగించవచ్చు. అలాగే కలుషిత నీటిని శుద్ధి చేయడంలో నానో పార్టికల్స్ కీలకపాత్ర వహిస్తాయి. సైనికులకు తేలిక రంగు యూనిఫాం తయారు చేయవచ్చు. ఈయూనిఫాం పరిసరాలను బట్టి రంగులు మారుతుంది. శత్రువుల గుర్తించడం కష్టం చేస్తుంది. జింక్, సిల్వర్ నానో పార్టికల్స్‌ను సబ్బులు, దుస్తులు, పాలిమర్లు మరియు ప్లాస్టిక్‌ల తయారీలో వాడుతున్నారు. ఫలితంగా వీటి నాణ్యత ఎంతగానో మెరుగువుతంది. అలాగే యాంటీమైక్రోబియల్, యాంటి బాక్టీరియల్, యాంటీ బయోటిక్ మరియు యాంటీ ఫంగల్ క్రీంను తయారు చేయవచ్చు.

**వైద్యరంగంలో ఉపయోగాలు :** నానో పరిజ్ఞానం వైద్య జీవ సాంకేతిక రంగాల్లో ఎంతగానో ఉపయోగపడుతుంది. అనేక రోగాలు, నిర్ధారణ వీటిలో ఒకటి. కృత్రిమ ఎముకల తయారీ సాధ్యమైంది. క్యాన్సర్ చికిత్సలో నానో పార్టికల్స్ ఉపయోగించే ప్రయత్నం సాగుతుంది. ఇవి బయలాజికల్ మార్కర్లుగా పనిచేస్తూ క్యాన్సర్ కణాలను చేరి వాటిని చంపేస్తాయి. ఎంఆర్ఐ / బిసి స్కాన్‌లలో ఫ్లోరోసెంట్ నానో పార్టికల్స్ వాడుతున్నారు. నానో బాట్స్‌గా పిలువబడే నానో రోబాట్లు వైద్య రంగంలో ఉపయోగిస్తున్నారు. పరిశ్రమల్లో నానో స్కోపిక్ పిల్టరేషన్ త్వచాలు ఉపయోగిస్తున్నారు. ఇప్పటిదాకా ప్రస్తావించిన అంశాలను బట్టి నానో సాంకేతికత మన దైనందిన జీవిత కార్యకలాపాల్లో ఎంతగానో ఉపయోగపడుతున్నట్లు అవగతమౌతుంది. మానవ జీవితం మెరుగుపరచడంలో నానో సైన్స్ తనవంతు పాత్ర పోషిస్తుంది. ■

*43వ పేజీ తరువాయి...*

## డిజిటల్ యుగంలో సంప్రదాయ వార్తాపత్రికల భవిత

సమీకరణ పద్ధతి వేర్వేరుగా ఉంటుంది. సంప్రదాయ పత్రికల విడి ప్రతికి మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటివరకు డిజిటల్ మాధ్యమంతో వార్తలు చదవడానికి డబ్బు చెల్లించే పద్ధతి లేదు. డిజిటల్ మాధ్యమం కేవలం ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం మీదే ఆధారపడి ఉంది. అయితే వార్తల్లోకి మరింత నాణ్యతను తటస్థతను ప్రొఫెషనలిజాన్ని తీసుకురావాలంటే సంస్థ దగ్గర తగిన ఆదాయ వనరులుండాలి. దీనివల్ల భవిష్యత్తులో డిజిటల్ పత్రికల్లో కూడా తమ వార్తలను మూల్యం చెల్లించాలని పాఠకులను కోరవచ్చు. ఇది సంప్రదాయ వార్తా పత్రికలకు సానుకూలాంశం.

అంతేకాకుండా ప్రస్తుతం వార్తల్లో ఉన్న అంతర్జాల తటస్థత ఎక్కువ రోజులు మనుగడ సాగించలేకపోవచ్చు. ఒకవేళ ఏదైనా విధానపరమైన నిర్ణయం కారణంగా అంతర్జాల తటస్థతల (అంటే ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ అన్ని సైట్లను ఒకే వేగంతో ఒకే ధరకు అందించే పద్ధతి) అవలంభించాల్సి వస్తే ప్రస్తుతం ఉన్న ఇంటర్నెట్ చార్జీలు ఆరు రెట్లు పెరుగుతాయని ఒక అంచనా. ఈ నేపథ్యంలో సాంప్రదాయ వార్తాపత్రికలు డిజిటల్ పత్రికలు కన్నా చౌకగా లభిస్తాయి. ఇది కూడా సంప్రదాయ వార్తాపత్రికలకు సానుకూలాంశమే.

ప్రస్తుతం మన దేశంలో అక్షరాస్యుల జనాభా 579 మిలియన్లు. సంప్రదాయ వార్తా పత్రికలు వీరిలో కేవలం 30శాతం మంది మాత్రమే చేరగలుగుతున్నాయి. అంటే సంప్రదాయ పత్రికలు ఇంకా చేరుకోవాల్సిన జనాభా చాలా ఉంది.

మనం ఇక్కడ గమనించాల్సిన ముఖ్య అంశం పాశ్చాత్య దేశాలైన యుఎస్, యుకెల్లో వార్తా పత్రికలు 16శాతం, 11 శాతం క్షీణతను చూపిస్తే గత ఐదేళ్ళలో భారత్‌లో చైనాలో ఇది 11శాతం పెరుగుదలను నమోదు చేశాయి. డబ్బు చెల్లించి కొనే తొలి 100 వార్తా పత్రికల్లో చైనాకి చెందినవి 25 పత్రికలుంటే మన దేశానికి చెందినవి 22 ఉన్నాయి.

దీన్ని బట్టి చూస్తే డిజిటల్ పత్రికలతో పాటు సంప్రదాయ వార్తాపత్రికలు కూడా భవిష్యత్తులో ఢోకాలేదు. మరీ ముఖ్యంగా విశ్లేషణాత్మక శోధనాత్మక జర్నలిజంలో సంప్రదాయ పత్రికలకు తిరుగులేదు. అయితే రానున్న రోజుల్లో ఇవి తమ రూపాన్ని మార్చుకోవాల్సి రావచ్చు. ఇప్పటికే అన్ని ముఖ్య సంప్రదాయ పత్రికలు తమ డిజిటల్ వర్షన్లను ప్రారంభించాయి. దీంతోపాటు డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేయడం, న్యూస్ సిండికేషన్, బ్రాండింగ్ వంటి ఇతర విలువ ఆధారిత సేవలను అందించడం ద్వారా సంప్రదాయ పత్రికలు తమ ఆదాయ వనరులను మెరుగుపరచుకుని మరింత కాలం మనగలుగుతాయి. ■

# భారతదేశంలో వైద్యవ్యవస్థ పరిణామం: సామాజిక దృక్పథం

భారత దేశంలో వైద్యవ్యవస్థ ప్రాచీన కాలం నుండి క్రమానుగతంగా పరిణామం చెందింది. సామాజంలోని అన్ని రుగ్మతలకు లేదా రోగాలకు అలౌకిక శక్తుల ప్రభావమే కారణమని ప్రజలు నమ్మిన కాలంలో వాటి చికిత్సకోసం, నివారణకోసం నమ్మకాలు, విశ్వాసాలు సంస్కారాలు, ఇంద్రజాలం, మరియు మతపరమైన నమ్మకాలు రోగనివారణ చికిత్స మార్గాలయాయి. అనంతర పరిణామక్రమంలో ఈ అశాస్త్రీయ ధోరణులు శాస్త్రీయ విధానాల వైపు దారితీశాయి. ముఖ్యంగా భారతదేశం పురాతన నాగరికతలకు పుట్టినిల్లు కాబట్టి ఇక్కడి వైద్య విధానాలు కూడా ప్రాచీనత్వాన్ని సంతరించుకొని, ప్రజల జీవన విధానంలో భాగంగా మారాయి. అంతే కాకుండా ఇవి వారి మానసిక సంకల్పం ద్వారా ఆరోగ్యాన్ని ఎంతో ప్రభావితం చేశాయి. భారతదేశంలో ఇప్పటికి కూడా వైద్య విధానాలకు మిశ్రమ ఆదరణ ఉంది. ప్రపంచం అంతట వైద్యవిదానం అభివృద్ధి చెంది, అతితక్కువ కాలంలో రొగనివారణకు ప్రాధాన్యత పెరిగినప్పటికీ, భారతదేశంలో మాత్రం నిదానంగా నివారణ చేసే పాత సంప్రదాయాలతో కూడిన ఆరోగ్య పరిరక్షణ విధానాలకు ఇంకా ఆదరణ ఉంది. వైద్యశాస్త్రంలో భారతదేశ చరిత్ర అతిప్రాచీనమైంది. దాదాపు 3000 సంవత్సరాల క్రితమే మౌర్య చక్రవర్తుల కాలంలో 500 రకాల ఔషధాల పరిజ్ఞానంతో, ఆయుర్వేద ములసుత్రాలతో "చరక సంహిత" అనే వైద్య సిద్ధాంతగ్రంధం ప్రచురితమైంది. ఆ తర్వాత కొన్ని శతాబ్దాల తదనంతరం శస్త్ర చికిత్సకు సంబంధించిన విషయ పరిజ్ఞానంతో రూపొందించిన "శుశ్రుత సంహిత"ను సంకలనం చెశారు. ఈ రెండు గ్రంథాల్లో రూపొందించిన వైద్య విదనాలతో భారతదేశంలో వైద్యసంరక్షణ జరుగుతుందని ఇప్పటికి ప్రచారంలో ఉంది. అయుతే ఈ ప్రాచీన వైద్య విధానాలు కాలక్రమంలో ఆధునిక వైద్య విధానాలతో కుడా కొంత మేరకు మిళితమయ్యాయి. ఉదా: అరవ శతాబ్దంలో భారతదేశాన్ని పరిపాలించిన ముస్లిం రాజుల ఫలితంగా "యూనాని టిభ్" విధానం, ఆ తర్వాత వచ్చిన ఫ్రెంచ్, బ్రిటిష్ పరిపాలన ఫలితంగా వారి దేశంలో ప్రాచుర్యంలో ఉన్న పాశ్యాత్య వైద్యవిధానం అయినటువంటి "అలోపతి"(ఇంగ్లీష్) వైద్య విదానం మెదలగునవి భారతదేశంలో వ్యపించాయి. అందువల్ల బారతదేశంలో పుట్టిన "చరక సంహిత", "శుశ్రుత సంహిత" లాంటి గ్రంధాల ద్వారా ప్రాచీన ఆయుర్వేదం, మూలికల వైద్యం, ముస్లింల ద్వారా వచ్చినటువంటి "యునానివైద్యం", బ్రిటిష్ వారి ద్వార వచ్చిన "ఆలోపతి" (ఇంగ్లీష్ ) వైద్య విధానాలకు మనదేశం వేదికైంది.

**ఆయుర్వేద వైద్య విధానము**

బారతదేశంలో ఆయుర్వేద (Ayurveda) వైద్యం అతిప్రాచీన వైద్య విదానం. ఈ ప్రాచీన హిందు వైద్య విధానానికి ఆధర్వణ, రుగ్వేదాలు మూలం. ఈ వైద్య విధానం కూడా అదర్వణ వేద కాలంలోనే ఉద్భవించింది. "ఆయుర్" అంటే "జీవనం" అని "వేద" అంటే "పరిజ్ఞానం" అని అర్థం. ముఖ్యంగా ఆయుర్వేదం యొక్క పరమార్థం ఏమిటంటే "జీవనానికి సంబందించిన పరిజ్ఞానం"గా చెప్పవచ్చు. ఈ యొక్క ఆయుర్వేదంలో ప్రాచీన మానవుల మనోభావాలను, జ్ఞాన

**డా. బి . శ్రీనివాస్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, సమాజ శాస్త్ర విభాగం, డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్.

సంపదను వివరించే పత్రగ్రంథాలు ఉన్నయి. అంతే కాకుండా ప్రాచీన మానవుల మంత్రజాలవిద్య, మతం, వాస్తవికత మరియు హేతుబద్ధ విషయాలకు సంబందించిన వివరణ ఉంది. అయితే ఆయుర్వేద వైద్యంలో మానవుని శరీరాన్ని ఐదు ధాతువుల సమ్మేళనంగా భావించి, వీటినే పంచభూతాలు (గాలి, నీరు, నిప్పు ,ఆకాశం, నేల) అని కూడా అంటారు. ఒక మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఈ పంచ ధాతువులు సక్రమంగా పని చేయడం ముఖ్యం. అంతేకాకుండా ఆయుర్వేద వైద్యవిధానం ప్రధానంగా నివారణ, వృద్ధి, నిరోధం అనే మూడు అంశాలపై అధరాపడి వుంటుంది. ఇవి పంచభూతలైన గాలి, నీరు, నిప్పు, ఆకాశం, నేలలతో పభావితం అవుతాయి. మరియు మానవులయొక్క శరీర ధర్మప్రక్రియలో, శరీరభాగాలలో, విసర్జక వ్యవస్తలతొ కుడా ఇవి ముడిపడి ఉంటాయి. కాబట్టి వీటి మద్యన సమతుల్యత సాధించడం, రోగానిర్థారణ చికిత్సలకు సంబంధించి సమగ్ర దృక్పథాన్ని పాటించడం ఈ వైద్య విధానం యొక్క ప్రధమ లక్షణం. మరియు ఈ వైద్య విధానం రోగానిర్దారణకు వ్యక్తి యొక్క శరీరంలోని ముఖం, నాలుక, మూత్రం, కంటిని పరిక్ష చేయడమే కాకుండా, రోగం రావడానికి దారి తీసిన కారణాలను కుడా పరిగణనలోకి తీసుకోని ఏ కారకాలు వ్యక్తి యొక్క సమతుల్యతను అస్తవ్యస్తము చేశాయో కనుక్కొని, తిరిగి వ్యక్తి యొక్క సమతుల్యతను సాదించడానికి చికిత్స జరపడమే ఈ ఆయుర్వేద వైద్య విధానం ముఖ్యోద్దేశం. ఈ విధానచికిత్సలో కొన్ని రకాల మొక్కలు, కొన్ని లవణాలు, కొన్ని జంతువుల భాగాలు గుర్తించి వాటి రసాయనిక విశ్లేషణ, క్షీణతల ప్రాముఖ్యతలను గుర్తించి, వీటన్నింటిని క్రోడీకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా తయారుచేసి ఎలా వాడుకోవాలనే విధానాలను బయల్పరచడం జరుగుతుంది. ముఖ్యంగా చెప్పుకోవాలంటే "ఆయుర్వేద చికిత్స" ఒక వ్యక్తి యొక్క వివిధ అంశాలను, కారకాలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఆనగా వ్యక్తి లేదా వ్యక్తుల యొక్క ఆహారం, నిద్ర, పని, విశ్రాంతి, వయస్సు, లింగభేదం మొదలగునవి.

**యునాని వైద్య విధానము**

భారతదేశంలో యునాని (Unani) వైద్యవిధానం కూడా ప్రాచీన వైద్య విధానమే, ఈ వైద్య విధానాన్ని మొదటగా అరబ్బులు అలవర్చుకొని, తక్కువ కాలంలోనే ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపింపచేశారు. భారతదేశానికి కూడా ఈ వైద్య విధానం ఆరబ్బు వ్యాపారుల ద్వార వచ్చిందే! అ తర్వాత ముస్లింలు భారతదేశాన్ని పరిపాలించిన కాలంలో ఈ విధానం బాగా ప్రాచుర్యం సంతరించు కొంది. ఈ వైద్య విధానం ఫైథాగరస్ సిద్దాంతాన్ని ఆధారం చేసుకొని అందులో వివరించినటు వంటి నాలుగు ధాతువుల సమ్మేళనం పైన ఆధారపడి ఈ వైద్య విధానాన్ని అభివృద్ధిపరిచారు. అంటే శరీరంలో ఉండే ధాతువుల్లో ప్రధానంగా నాలుగు ధాతువులు అయినటువంటి (వేడి, చలవ, తేమ, పొడి) సమతుల్యతవల్ల రోగం వస్తుందని, ఈ వైద్య విధానాన్ని తెలుపుతుంది. అంతే కాకుండా వీటితో పాటుగా ఒక వ్యక్తి భౌతిక, మానసిక, వాతావరణ అంశాలను కూడా రోగ కారకాలుగా పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ వైద్య విధానం ముఖ్యంగా వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికీ, వ్యక్తి యొక్క రోగనిరోధక శక్తి పెంపొందిచుకోవడానికి ప్రాముఖ్యత ఇస్తుంది, అంతేకాకుండా వ్యక్తి తీసుకొనే ఆహారం, ఆహార పచనం మీద ఆధారపడి రూపొందింది. ఆనగా సరైన ఆహరం,సరిగ్గా ఆహారాన్ని పచనం చెయ్యడం మూలాన శరీరం లోని పిత్తం, కఫము లాంటివి సమ తుల్యంలో ఉండి రోగనివారణలొ ఉపయోగపడుతాయి. దిని పలితంగా యూనాని వైద్యం కూడా కాలక్రమేణా స్వదేశీయతను సంతరించుకొంది.

**హోమియోపతి వైద్య విధానము:**

19వ శతాబ్దిలో వైద్య విధానంలో జర్మనీ వైద్య శాస్త్రజ్ఞుడు హానిమన్ (Hahnemann), ఒక కొత్తమలుపు తీసుకు వచ్చారు, ఆ కొత్త వైద్య విధానమే హోమియోపతి (Homeopathy). హోమోయోపతి ప్రధానలక్షణం ఏమిటంటే వ్యక్తి యొక్క జబ్బునుబట్టి చిన్న మోతాదు మందుల ద్వారా నివారణ చేపట్టడం జరుగుతుంది. ఆలాగే ఈ విధానంలో మందు ఎంత తక్కువ సాంద్రతతో ఉంటె అంత ఉన్నత ఫలితం ఉంటుంది. అంతే కాకుండా ఈవైద్య విధానం రోగిని రసాయనిక కాలుష్యం నుండి కాపాడుతుంది, మరియు ఈ విధానంలో చికిత్స కారణంగా రోగికి కలిగే హాని చాల తక్కువ, రోగాన్ని సహజంగా నివారించడమే దీని ప్రాధమిక లక్ష్యం. అంతేకాకుండా ఇది క్షేమకర, ఉపయోగకర వైద్యం. ఈ వైద్య విధానం క్రమేణ జర్మని నుండి భారతదేశానికి వ్యాపించింది. భారతదేశంలో హోమియోపతి వైద్యాన్ని హోనింగ్ బెర్జర్ (Honing Berger), టోనియర్(Tonnier), బెరిగిన్(Bergin)లు ప్రవేశపెట్టారు. కానీ, ఈ వైద్య విధానం బాగా ప్రాచుర్యం పొందింది మాత్రం 1867 సంవత్సరంలో డా. మహేంద్రలాల్ సిరికార్ ప్రయత్నాల మూలంగానే. అనంతర కాలంలో కొద్ది మంది పేరు పొందిన డాక్టర్ల ప్రయత్నాలవల్ల భారతదేశంలో హోమియోపతి చాలా ప్రాచుర్యం పొందింది. ఈ వైద్య విధానం మొదటగా మనదేశంలో తూర్పు ప్రాంతాల్లో ముఖ్యంగా పచ్చిమబెంగాల్లో ఎక్కువ ఆదరణలో ఉండేది. తదనంతరం పశ్చిమ బెంగాల్ నుండి ఇతర ప్రాంతాలకు కుడా విస్తరించింది. ముఖ్యంగా ఈ వైద్య విధానం యొక్క లక్షణం "రోగి సరిగ్గా ఏ మందులకు తట్టుకోగలడో అతని

శరీర తత్వానికి ఎంత మోతాదులో మందు వాడాలో అన్న దానిపైన ఫలితంపైన ఆధారపడి ఉంటుంది. అంతే కాకుండా "రోగి శరీరతత్వం, వయస్సు, లింగభేదం, ప్రవర్తన, వాతావరణం, వృత్తి, వ్యాధి సహజత్వం, బట్టి వాడుతారు.(సర్కార్, Sarkar).

భారదేశంలో స్వాతంత్ర్యానంతరం క్రమంగా హోమియోపతి ప్రాచుర్యం రెట్టింపు అయితే ఈ సందర్భంలోనే భారతదేశంలో "హోమియోపతి కౌన్సిల్ ఆఫ్ ఇండియా" ను స్థాపించడం జరిగింది. భారతదేశపు ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో "హోమియోపతి"కి ప్రత్యేకంగా నిధులు కుడా కేటాయించడం జరిగింది. అంటే మన భారతదేశంలో హోమియోపతి వైద్యానికి ఎంత ఆదరణ ఉందొ మనం అర్థం చేసుకోవచ్చు.

**అల్లోపతి(ఆంగ్ల) వైద్య విధానము**

యూరపులో సాంస్కృతిక పునరుజ్జీవనం కాలంలో శరీర ధర్మశాస్త్రం, రక్తప్రసరణ వ్యవస్థల గురించి, శరీర అవయవాలకు సంబందించిన అవగాహన శాస్త్రాలు అభివృద్ధి చెందడం మూలంగా శస్త్రచికిత్స శస్త్ర దృక్పథాలలో చెప్పలేనంత అభివృద్ధి జరిగింది. అంతేకాకుండా యూరపులొ అతి తక్కువ సమయంలో అనగా 1618 సంవత్సరంలో ప్రారంబమై 18 మరియు 19 శతాబ్దాల చివరిదాకా జరిపిన అనేక పరిశోధనల ఫలితంగా "ఆంగ్ల వైద్యవిధానం" రూపుదిద్దుకుంది. "అలోపతి" (Allopathy) వైద్య విధానంలో అనేక ఔషదాలు, ప్రత్యామ్నాయాలు వాడుకలోకి రావడం, అతి తక్కువ కాలంలో చికిత్స జరిపి రోగాలు నయం చేసే విధానం ఇందులో ఉంది కాబట్టి ఈ విధానానికి అతి త్వరగా ప్రాచుర్యం లభించింది. దీనితో బాటే ఈ ఔషదాల మోతాదులో ఎక్కువ తక్కువలు, రోగనివారణ కాల పరిమితిలో తగిన జాగ్రతలు తీసుకోకపోతే ఈ ఔషధాలు శరీరంలోని ఇతర భాగాలపైన ఎలాంటి దుష్పరిణామాలు కలుగ జేస్తాయో కుడా అవగాహనకు వచ్చింది. ముఖ్యంగా ఆంగ్ల వైద్యవిధానం (అలోపతి) లో తక్కువ కాలంలోనే చికిత్స జరగడం, ఆయుర్వేద వైద్యవిధానం కన్నా ఆహార నియమాలు (పథ్యం) ఎక్కువ కాలం పాటించకుండానే జబ్బు నయంకావడం లాంటి సానుకూల అంశాలతో, రొగనివారణలొ ఈ వైద్య విధానం ఎంతో ఉపయోగకరమైనది అనే భావన అతి తక్కువ కాలంలోనే వైద్యులలో, రోగులలో నెలకొన్నది. భారతదేశంలో బ్రిటీష్ పరిపాలన సాగుతున్నప్పుడు యురోపియన్ లకు వైద్య సేవలు చేయడానికి "ఈస్టిండియా కంపెని" వారు పాశ్యాత్య వైద్య నిపుణులను పిలిపించి, రోగులకు కట్లు కట్టడానికి, గాయాలను శుభ్రం చేయాడానికి మిషనరీల ద్వారా, ప్రభుత్వ వైద్యశాలల ద్వారా "ఆంగ్ల వైద్య" విధానాన్ని మనదేశంలో ప్రవేశపెట్టారు.

**గమనిక**

**వ్యాసకర్తలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుకరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజీమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వ్యాసకర్తలు గమనించగలరు. – *సీనియర్ ఎడిటర్*

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వైద్యఆరోగ్య విధానాలలో, అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. భారతరాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారంగా రాష్ట్రాల విధానం, వైద్యవిభాగాల వైద్యసేవలు అనే అంశాలపై విధి విధానాలను విపులంగా పొందుపరచడం జరిగింది. ఇదే సమయంలో "కేంద్ర ఆరోగ్య సంరక్షణ మండలి"ఏర్పడింది. దీని అనుబంధంగా రాష్ట్ర స్థాయిలో "ఆరోగ్య వైద్య సేవల డైరెక్టర్" ను నియమించడం జరిగింది . తదనంతరం 1952 వ సంవత్సరంలో సమాజ వికాస పథకాలలో భాగంగా రాష్ట్రలన్నిటిలోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (Primary Health Canters - PHC) ఏర్పాటు చేసి, ఆధునిక (అలోపతి) ఆంగ్ల వైద్య విధానాల పద్ధతిని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు.

**ముగింపు**

ఏ సమాజంలో నైనా, వైద్యవిధానాల ఆదరణ ఆ సమాజంలోని ప్రజల సామాజిక స్థితి, ఆర్థికస్థితి, మరియు వారివారి దృక్పథాల పై ఆదారపడి ఉంటుంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యాది గురించిన సాంస్కృతిక భావనలు, దానికి గల కారణాలు, వైద్యం – చికిత్స ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయి. సాధారణంగా ఆధునిక (ఆంగ్ల) వైద్య విధానం సామాజికంగా ఆర్థికంగా ముందజలో ఉన్న వర్గాలకు అందుబాటులో ఉంటుంది. కారణాలు ఏమైనా "అల్లోపతి" (ఆంగ్ల) వైద్య విధానం భారతదేశంలో ఎక్కువ ఆదరణలో వుంది. దీనికి గల కారణం ప్రజలలో దేశీయ వైద్య విధానాలుగా భావించే ఆయుర్వేద, హోమియోపతి, యూనాని వైద్య విధానాలమీద సరైన అవగాహనా లేకపోవడమే. అయితే ఏ వైద్య విధానమైనా సమాజంలో దానికి ఉన్న స్థానం, మంచి ఫలితాలను ఇవ్వగలగడంపై ఆదరణ పొందుతుంది. ■

# హోమియోపతి- ఒక కళాత్మక నివారణ విధానం

రుగ్మతల భారిన పడిని మనిషికి సత్వరమే వైద్య సేవలు అందించడంతో పాటు, రోగాలు పునరావృతంకాకుండా చూసే ఉద్దేశ్యంతో అనేక వైద్య విధానాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. అయితే సూక్ష్మమైన, ఔషధికృత తియ్యని గుళికలే మందులుగా అందిస్తు బహుళప్రచారంలో ఉంది హోమియోపతి వైద్య విధానం. ఈ విధానంలో రోగిని స్వస్థత చేకూర్చడం ఒక కళగా భావించడమే కాకుండా వైద్యుడు దానికై అహర్నిశలు కృషి చేస్తాడు.

రోగ నివారణ ప్రక్రియ అనేది ఒక వ్యక్తిని పూర్తి ఆరోగ్యంగా చేయడమే. ఇది ఒక కళ. యాంత్రికంగా చెప్పలంటే మానవ నైపుణ్యం, అలోచనలకు ఒక అందమైన భావమిళితమైన మనోశక్తిని అందించడమే. ఇది వైద్య విధానంలో అమలవుతున్న వాస్తవం. ఒక నిజమైన వైద్యుడు ఒక కళాకారుడిలా తన మేధస్సుతో రోగనివారణకు కావాల్సిన వ్యక్తిగత లక్షణాలను గమనించి, దానికనుగుణంగా మందులివ్వడంద్వారా త్వరితంగా రోగం నయం చేయగలుగుతాడు.

**వ్యక్తి ఆధార ఔషధం**

ప్రతి వ్యక్తి తనదైన ప్రత్యేకత కలిగి ఉంటాడు. భౌతికంగా, మానసికంగా, జన్యుపరంగా వేరువేరుగా ఉంటారు. మనుషుల ప్రవర్తన కూడా వేరుగా ఉంటుంది. ఈ లక్షణాల ఆధారంగా వారికి ఆరోగ్యంలో కూడా వైరుధ్యం ఉంటుంది. దీన్ని బట్టి వ్యక్తులకు ఇచ్చే ఔషధాల్లో కూడా వైరుధ్యం ఉండాలి.

జన్మతహా వచ్చే రుగ్మతలు, ప్రమాదం ద్వారా కలిగే అనారోగ్యం మినహా మిగతా రోగాలన్ని మన చెడు అలవాట్లు, అసవ్య ఆహారపు అలవాట్లు, వాతావరణ వల్లే మనకు సంక్రమిస్తాయి. ఈ దిగ్విషయాలు మన ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావాన్ని చూపిస్తాయి. వీటిని కాదని చేపట్టే రోగనివారణ తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తుంది.

**హోమియోపతి - నిజమైన నివారణ కళ**

ప్రపంచంలో రోగ నివారణకు ఉన్న ప్రత్యామ్నాయ వైద్య విధానాల్లో ప్రముఖమైంది హోమియోపతి వైద్యవిధానం. దీన్ని 1796లో జర్మనికి చెందిన వైద్యుడు శామ్యుల్ హానిమన్ కనిపెట్టారు. మానవదేహంలో ఉన్న స్వయం రోగనిరోధక వ్యవస్థను చైతన్య పర్చడం ద్వారా కణాల్లో కొత్త జీవం తీసుకువచ్చి రోగాలను నయం చేయడం దీని ప్రత్యేకత. ఈ వైద్య విధానం ద్వారా రోగాలను త్వరగా, శాశ్వతంగా నయం చేయగలము.

**హోమియో విధానం యొక్క సిద్ధాతం**

ప్రతి విజ్ఞానం ఒక నిర్థిష్టమైన సిద్ధాంతాలపై ఆధారపడి పని చేస్తుంది. ఈ సిద్ధాంతాల ఆధారంగా పూర్తి వ్యవస్థ ఒక గోలుసులా పని చేస్తుంది. హోమియోపతి ఈ క్రింది సిద్ధాంతాల ఆధారంగా పని చేస్తుంది.

- ఏకరూపం/ ఏక నివారణ విధానం
- తేలికైన / ఏక నివారణ విధానం
- తక్కువ ఔషధ విధానం

**ఏక రూప విధానం- సజాతిని సజాతితో నయం చేద్దాం**

ఏక రూప విధానం హోమియోపతిలో మొదటి సిద్ధాంతం. ప్రకృతిలో ఉన్న సిద్ధాంతంవలే 'సజాతిని సజాతే నయం చేస్తుంది' అనే వైద్య విధానం వైద్య పితామహుడు హిప్పోక్రట్స్ సూత్రీకరించిన విధంగా ఈ సిద్ధాంతం పని చేస్తుంది. దీనికి డాక్టర్ హానిమన్ కొంత నూతనత్వ జోడించి ఒక రోగనివారణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. 'సజాతిని సజాతియే నయం చేయనిద్దాం' అని జోడించాడు. దీని ప్రకారం రోగ కారకమైన పదార్థాలనే రోగ నివారణకు ఔషధంగా వినియోగించడం ద్వారా అదే లక్షణాలతో బాధపడే రోగులకు స్వస్థత చేకూర్చవచ్చు.

**డా. చిత్రవాసు,** హోమియో వైద్యురాలు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం, హైదరాబాద్

**తేలికైన / ఏక నివారణ విధానం** : ఈ హోమియో వైద్య విధానంలో మరో అద్భుతమైన విషయం ఒకే నివారణ. ఈ పద్ధతిలో ఒకేసారి రెండు రకాల ఔషధాలు ఇవ్వడం నిషేధం. ఈ భావన మహోత్తర జ్ఞానాన్ని, అలాగే అనుభవాన్ని తెలియజేస్తుంది. ఒకవేళ, ఒక ఔషధం పనిచేయకపోతే మరోకటి ఇస్తారు. ఇలా ఇవ్వడం వల్ల ఏ మందు రోగికి ఉపయోగకారిగా ఉందో తెలుసుకోవడం ఏలా? ఒక మాత్రలో ఉన్న ఐదు నుంచి పది ఔషధాల్లో ఏది తన గుణం చూపించింది? అనేది బహుళ ఔషధ విధానంలో కష్టం. అదే ఒకే ఔషధ విధానంలో వైద్యుడు రోగి లక్షణాలను క్షుణంగా పరిశీలించి సరైన ఔషధాన్ని అందజేయగలడు. బహుళ ఔషధ విధానంలో శాశ్వతనివారణ సాధ్యంకాదు. ఇది తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తుంది.

**తక్కువ ఔషధ వినియోగం :** హోమియో వైద్య విధానంలో ఏటువంటి మందుల అవశేషాలు మిగలకుండా బాగా పలుచనగా కలియబెట్టిన మందులను వినియోగిస్తారు. ఈ మందులను ముఖ్యంగా మొక్కలు, రసాయనాలు, జంతువులు, ఇతర పదార్ధాల నుంచి తయారు చేస్తారు. ఈ మందులను ప్రొటెన్టిజేషన్ మరియు డైనమైజేషన్ ప్రక్రియల ద్వారా తయారు చేస్తారు. చివరిగా మిగిలే ఔషధం అతి చిన్న పరిణామంలో కరిగిన ఔషధం ( అల్ట్రా–మెలెక్యూలర్ డైల్యూషన్). ఇది దాని మాతృ ఔషధం నుంచి బాగా కలియబెట్టి, కరగదీసి తీస్తారు (దీన్ని ట్రిటూరేషన్ లేదా సక్సెషన్ అంటారు.) పూర్తి ఔషధ తయారి ప్రక్రియలో వాస్తవ ఔషధ శక్తి స్థిరంగా ఉంటుంది. ప్రతి ప్రొటెన్టిజేషన్ ఔషధం ఏటువంటి హాని లేకుండా మరింత గతి శక్తి విడుదల చేసేవిధంగా ప్రేరేపిస్తుంది. ఈ ప్రక్రియలో తయారైన గుణవత్తమైన సూక్ష్మ పదార్ధాలు ఔషధ శక్తిగలిగి ఉండి, మానవ శరీరంలో ముఖ్య పాత్రపోషించే కణాలను మెరుగుపరుస్తాయి. ఈ సూక్ష్మ రూపంలో ఉన్న ఔషధాలు ఏటువంటి చెడు రసాయానాలు లేకుండా రోగికి భద్రమైన సేవలు అందిస్తాయి. హోమియో మందులు తక్షణమే రోగిలోని రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజం చేసి, తమకుతామే రోగాలు దూరంచేయగలిగే శక్తిని అందజేస్తాయి.

**హోమియోపతిలో రోగులకు మందులు ఇచ్చే విధానం :** రోగి యొక్క శారీరక, మానసిక లక్షణాలను బట్టి హోమియోపతిలో మందులు ఇస్తారు. రోగి లక్షణాలకు అనుగుణంగా హోమియో మందులు ఇవ్వడం జరుగుతుంది. హోమియో పూర్తి వ్యక్తిని నయం చేస్తుందే కాని, ఒక రోగానికే పరిమితం అవ్వదు.

**పరిశోధనల్లో హోమియోపతి ముందంజ :** పలు రోగాల నివారణలో హోమియోపతి యొక్క విజయంతో దీనిలో పరిశోధనలు ఊపందుకున్నాయి. భారతదేశంలోని వివిధ వైద్య సంస్థలు, పరిశోధన సంస్థల్లో హోమియోపతిపై పరిశోధనలు జరుగుతున్నాయి.ఇటీవలే బెంగళూరులోని ఐఐఎస్‌సిలోని నానో టెక్నాలజీ ల్యాబ్ హోమియోపతిలో వినియోగిస్తున్న అతిసూక్ష్మ(నానో) ఔషధాలు కూడా విజయవంతంగా పని చేస్తున్నట్టు నిరూపించారు. అతి సూక్ష్మాతి సూక్ష్మమైన ఔషధం కూడా తన గుణాలను చూపించడంతో పాటు రోగాలను నయం చేయడం విశేషం. దినదినం ప్రజాదరణ పొందుతున్న హోమియోపతి వైద్య విధానం మరింతగా అభివృద్ధి చెందుతుంది. ఇది ప్రత్యామ్నాయ వైద్య విధానంలో ఒక భవిష్యత్ వైద్య విధానంగా రూపాంతరం చెందుతోంది. ■

*31వ పేజీ తరువాయి...*

## వాణిజ్య సడలింపులతో ఉపాధికి ఊపు

2015 మార్చి 31 న, ఉద్యోగుల భవిష్య నిధి (ఈ పీఎ ఎఫ్ ) చట్ట సవరణల పై రెండవ త్రైపాక్షిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి సవరణ ప్రతిపాదనలలో పొందు పరిచిన ప్రధాన సవరణల గురించి భాగస్వాములకు వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల భవిష్య నిధి –ఈపీఎఫ్– లేదా జాతీయ పెన్షన్ పథకం (ఎన్పీఎస్) దేనిలో చేరాలనే నిర్ణయాన్ని కార్మికులకే వదిలివేయాలని ప్రతిపాదించారు.అయితే ఈ సమావేశంలో కార్మిక సంఘాలు ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న 10 అంశాల కోరికల పత్రం అంశాన్ని లేవనెత్తారు. ఈ అంశంపై ప్రభుత్వంతో మరింత లోతైన చర్చ జరపాలని కోరారు. ఢిల్లీ కార్మిక సంఘాల జాతీయ సదస్సు జరిగిన తర్వాత ఇందుకు సంబంధించి తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియ చేయాలని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి.

ఈపీఎఫ్ చట్టానికి అనేక కార్మిక అనుకూల సవరణలను ప్రతిపాదించారు. ఇందులో, చట్టం అమలు చేసేందుకు అవసరమైన కార్మికుల సంఖ్యను ప్రస్తుతమున్న 20 నుంచి 10 కి తగ్గించడం, చట్టం అమలుచేసేందుకు షెడ్యూల్ హెడ్‌ను తొలిగించి దాని స్థానంలో ప్రతికూల జాబితా ప్రవేశ పెట్టడం, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిబంధనలను రూపొందించడం, చట్ట పరిధిలో బహుళ పునర్ విచారణ అధికారుల ఏర్పాటు, చట్టం అమలులో ఉన్న సందిగ్ధతలను తొలగించడం వంటి అనేక అంశాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదిత సవరణలు, చట్టం పరిధిలోని అనేక నిర్వచనాలకు మరీ ముఖ్యంగా చట్టం పరిధిలో కార్మికుల జీతం కోతలను నిర్ధారించే వేతనాలకు సంబంధించిన నిర్వచనం విషయంలో మరింత స్పష్టతను ఇచ్చింది. అలాగే, నిర్దిష్ట తనిఖీ పథకంతో చట్టం అమలులో మరింత పారదర్శకత, జవాబుదారితనంకు ప్రాధన్యత పెరిగింది. త్రైపాక్షిక సమావేశాలలో ప్రతిపాదిత సవరణలకు సాధారణ ఆమోదం ఉన్నట్లు కనిపించింది. ఎన్పెస్పీ/ఈపీఫ్ ఎంపికను కార్మికులకే వదిలి వేయడం ద్వారా కార్మికులకు గొప్ప ఐచ్ఛిక అవకాశం ఏర్పడిందని వారు భావిస్తున్నారు. అయితే అదే సమయంలో ఈపీఎఫ్ అందించే ప్రయోజనాలకు ఎన్పీఎస్ అందించే ప్రయోజనాలు సరితూగవని, వాటి మధ్య పొంతన, పోలిక కుదరదనే వాదనలు కూడా వినవచ్చాయి. ప్రతిపాదిత సవరణలు మన పారిశ్రామిక రంగంలో పోటీ తత్వాన్ని పెంచుతుందని తద్వారా మన దేశం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు దోహద పడుతుందన్న అభిప్రాయాలు కూడా త్రైపాక్షిక సమావేశంలో వ్యక్త మయ్యాయి. చిన్న తరహ పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను మరింతగా ప్రోత్సహించవలసిన అవసరం ఉందని సమావేశం పేర్కొంది. చర్చల ప్రక్రియను సజీవంగా కొనసాగిస్తూ, ప్రతిపాదిత సవరణలకు తుది రూపం ఇచ్చే సమయంలోభాగస్వాములు వ్యక్త పరిచిన అభిప్రాయాలను, వారు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని ప్రభుత్వం తన ప్రతి స్పందనగా తెలిపింది. ■

# "ఈ-బుక్" రూపంలో ఇండియా/భారత్ 2015

మనదేశం గురించి స్పష్టమైన, ఖచ్చితమైన సమాచారం కోరే వారికి శుభవార్త! కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరమూ ప్రచురించే ఇండియా/భారత్ 2015 వార్షిక ప్రచురణ ఇప్పుడు డిజిటల్ రూపంలో లభ్యమవుతున్నది. గత 59 సంవత్సరాల నుండి అవిచ్ఛిన్నంగా ఖచ్చితమైన సమాచారంతో ప్రచురించబడుతున్న ఈ పుస్తకం భారత దేశ ప్రజలు సాధిస్తున్న బహుముఖ ప్రగతికి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నది. ఒక రిఫరెన్స్ పుస్తకంగా, విజ్ఞాన సర్వస్వంగా ప్రజల మన్ననలందుకుంటున్నది. ఇప్పుడు ఇవి ఈ-పుస్తకంగా కూడా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మే, 07, 2015 న ఈ డిజిటల్ పుస్తకాన్ని




ప్రారంభిస్తూ కేంద్ర సమాచార ప్రసార శాఖా మంత్రి అరుణ్ జైట్లీ, ఇకపై డిజిటల్ మీడియాలో భారత దేశ విజ్ఞానాన్ని పొందవచ్చనీ, ఈ పుస్తకాన్ని డిజిటలైజ్ చేయడం ద్వారా కేంద్ర ప్రచురణల విభాగం ప్రచురణల రంగంలో నమకాలీన మార్పులను అందిపుచ్చు కున్నట్లయిందనీ అన్నారు.




సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా ఉన్న ఈ-పుస్తకాలు చదువరులకు ఉపయుక్తమైన ఎంతో సమాచారాన్ని హైపర్ లింక్‌ల ద్వారానూ, హై లైట్లు, బుక్ మార్కింగ్‌ల ద్వారానూ అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, అభ్యర్థులూ ఇటువంటి సమాచారాన్ని వేరేగా సేవ్ చేసుకునే వెసులుబాటు ఉన్నదని కూడా మంత్రి అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ-పుస్తకం చదువరులకు ఒక గొప్ప వరమని అన్నారు.




ప్రసిద్ధ ఈ-కామర్స్ వేదికలపైనా, గూగుల్ ప్లే బుక్స్, ఫ్లిప్ కార్ట్ వంటి మార్గాలలో ఈ పుస్తకం కేవలం రూ. 265/- లకే లభ్యమవుతున్నదని, ఆయా కంపెనీలు ఇంకా డిస్కౌంట్ ఇవ్వవచ్చనీ తెలిపారు.

అచ్చు పుస్తకాలయితే వాటిని జాగ్రత్తగా భద్రపరచుకోవడం, వాడుకోవడం కొంచం శ్రమతో కూడిన పని. అదే ఈ-పుస్తకమైతే, ఎప్పుడు అవసరమైతే అప్పుడు కంప్యూటర్‌లో చూసుకోవచ్చు.

*యోజన సంపాదకవర్గం*

Publishing date 6th June 2015, posted on 7- 8 June 2015
Yojana (Telugu) June 2015 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2015-17


# విజ్ఞాన ప్రదాయిని యోజన మాస పత్రికకు చందాదారునిగా చేరండి.




వివరాలకు
**ఎడిటర్,**
**యోజన** (తెలుగు)
10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్
మహవీర్ హాస్పిటల్ ఎదురుగా
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 23310162, 23315288
e-mail : yojana_telugu@yahoo.co.in

**ప్రచురణల విభాగం విక్రయ కేంద్రం చిరునామా**
**పబ్లికేషన్ డివిజన్ సేల్స్ ఎంపోరియం**
ఫస్ట్ ఫ్లోర్, బ్లాక్ - 4, గృహకల్ప కాంప్లెక్స్
ఎం.జె. రోడ్, నాంపల్లి, హైదరాబాద్ -1
ఫోన్ నెం. : 040 - 24605383

**చందా వివరాలు**
1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250


Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288